

శ్రీ దామయుడు



ఈ గ్రంథ ప్రచురణమునకు
తిరుమల - తిరుపతి దేవస్థానమువారు
3,612 రూపాయలు ద్రవ్యసహాయము చేసిరి.
వారికి మా కృతజ్ఞతలు.

శ్రీ ఆంమయుడు

[illegible]

రచన

కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య



వరల్డ్ టీచర్ ట్రస్ట్ ప్రచురణ
విశాఖపట్టణము – 530 002.

ప్రథమ ముద్రణ : 1985 గురుపూజలు

ప్రతులు : రెండు వేలు

ప్రాప్తిస్థానము :

డైరెక్టర్ ఆఫ్ పబ్లికేషన్స్

ది వరల్డ్ టీచర్ ట్రస్ట్

11-38-2, ముప్పిడి కాలనీ

విశాఖపట్టణము-530 002.

వెల : రూ|| **20-00**

ఎక్సేవియస్ ప్రింటింగ్ స్కూల్

విశాఖపట్టణము-530 016.

యుగముల తరబడి మానవులకు ప్రసాదింపబడిన శాశ్వత జ్ఞానమును వెదజల్లుటకై స్థాపింపబడిన దీ గ్రంథ ప్రచురణ సంస్థ. ఈ గ్రంథముల వలన కలుగు ఆదాయము ఇట్టి గ్రంథములు పునః ప్రచురణ చేసి సత్యమును వెదజల్లుటకై మాత్రమే వినియోగింప బడును.

ఉపోద్ఘాతము

ప్రణాళికలలో మానవుడు వేసికొన్నవి, దిగివచ్చినవి అని రెండు విధము లుండును. మానవుని ప్రణాళిక వాని సంకల్పము నుండి పుట్టును. ఆ సంకల్పము వాని స్వభావము ననుసరించి యుండును గనుక, ప్రణాళిక కూడ వాని స్వభావము ననుసరించియే యుండును. అందలి లోటుపాటు లన్నియు ప్రణాళికయందు కూడ బీజములవలె గర్భితములై యుండును. ఆ ప్రణాళిక కార్యరూపము ధరించు లోపుల ఆ బీజము లన్నియు పెరిగి పెద్దవై విఘ్నములుగా అడ్డము తిరుగును. కార్యరూపము ధరించిన వెనుక కూడ ఆ కార్యక్రమములో అనుకొనని పరిణామములు సంభవించి చీకాకు పరచును. ప్రణాళిక తనది కనుక తనలో లోపమేమియు లేదని నమ్ముట, విఘ్నములకు, విపరిణామములకు కారణములను ఇతరులలో వెదకుట సదుపాయముగా తోచును. ఇట్లు మరియొక స్వంత ప్రణాళికకు బీజావాపనము జరుగును. మరల ఈ ప్రక్రియయే ఆవృత్తమగును. దీని సంసార వృక్షమని పెద్దలందురు. ఆ వ్యక్తి ఎంత గొప్పవాడైనచో అంత పెద్ద ప్రణాళిక వేయుటయు, విఘ్నములు, విపరిణామములు కూడ ఆ యెత్తుననే ఎదురు దెబ్బలు తీయుటయు జరుగును. ఇది సొంత లాభమునకై వేయు ప్రణాళికలకే గాక ఒక ఆశయ సాధన, కీర్తి కండూతి మున్నగు కారణములనుండి పుట్టిన ప్రణాళికలకు కూడ వర్తించును. ఎంత గొప్పదియైనను ఆశయ మనునది తన వ్యక్తిత్వము నుండి పుట్టుకొని వచ్చినది గనుక స్వంత ప్రణాళికయే యగును. చివరికి మోక్షమునకైన ప్రయత్నము కూడ స్వంత ప్రణాళికయే యగును.

ఇది కాక, కాల ప్రవాహమున జగత్తులో అసంఖ్యాకమైన మార్పులు జరుగుచుండును. అవి యన్నియు ఒక నిర్దిష్టమైన, నిర్దుష్టమైన ప్రణాళిక ప్రకారము జరుగునవే. మన భూగోళమునకు సంబంధించి నంతవరకు అనేక

జాతుల, ఉపజాతుల, దేశముల, రాష్ట్రముల, సమాజముల, కుటుంబముల క్షేమము నుద్దేశించి వేర్వేరు పరిణామములు సంభవించు చుండును. ఒకే విశ్వప్రాణికోటిలోని అంతర్యామియైనా నిది వర్తించు చుండును. తానున్న దేశ, కాల, పరిస్థితులను గమనించుకొని, అప్పుడు నడచుచున్న ప్రణాళికకు తనను తాను సమర్పణ చేసికొనవలెను. అట్లు చేసికొన గల్గిన వానికి రాబోవు ప్రణాళిక తన కర్తవ్యమునకు సంబంధించినంతవరకు తనద్వారా దిగివచ్చును. అట్లు దిగి రానిచ్చుటకు వ్యక్తిలోని భేదాత్మక, భావమయ, అహంకారాది కోశములు పరిశుద్ధములై యుండవలెను. ఇది సాధించుకొనుటయే యోగ సాధకుని మొదటి లక్ష్యము. ఇట్లు దిగివచ్చిన ప్రణాళికలో పొరబాటులు, వైపరీత్యములు నుండవు. పని యెప్పు డెంతవరకు యెట్లు జరుగవలెనో, యెప్పు డాగవలెనో, మరల యెప్పు డెట్లు కొనసాగవలెనో ఆ ప్రణాళికయే తనకు తాను నిర్ణయించుకొనును. వికారములు లేని హృదయముతో గమనించి, దానంతట దాను సహకరించుటయే సాధకుని కర్తవ్యము. ప్రణాళిక యంతయు తానే నిర్వహింపవలెనని భావించుట వలన ప్రణాళిక యందు ఇముడలేక పోవుట సంభవించును. ఇట్టి వికారములు లేని యోగీశ్వరులైన సిద్ధ జీవులే శ్రీకృష్ణుని అవతారము నాటి ఋషి పుంగవులు.

సృష్టి లోపల, వెలుపల అంతర్యామిగా నున్న విష్ణువు విశ్వ ప్రణాళికలో నొక భాగముగా అవతారమూర్తియై భూమికి దిగివచ్చెను. అతడే శ్రీకృష్ణుడు. అతనితోపాటు ఒక దివ్య ప్రణాళిక కూడ భూమికి దిగి వచ్చినది. యోగమునందు శ్రేష్ఠులైన ఆనాటి మహర్షు లందరును నారదుని నేతృత్వమున శ్రీకృష్ణుని ప్రణాళికకు అనుచర బృందముగా సన్నద్ధులైరి. అవతార మూర్తియగు పురాణ పురుషుని జన్మమును, కంసుని మృత్యువును అశరీర వాణిగా సూచించిన వారు నారద మహర్షులే. దానివలననే దేవకీ వసుదేవుల్లు కడగండ్ల పాలగుట. రక్షకుడైన అవతార పురుషుని రక్షించుకొనుటకు ఆనాడు పెద్దలందరు ప్రయత్నించుట జరిగినది. అనగా కృష్ణుడు జన్మించుట లోపుననే అతడు సకల జనుల హృదయములలో తిష్ఠ వేసినాడు. సనాతనులైన సిద్ధజీవులు గోకుల వాసులైన గోప గోపకులుగా, గోప బాలికా

గొల్లలుగా, గో గోవత్సములుగా, వృక్ష లతా నికుంజములుగా, సృష్టి శ్రీకృష్ణుని సాన్నిధ్యమును సంపూర్ణముగా ననుభవించిరి. తన అనుచరులతో వ్యాసు డొక వంక, తన శిష్య బృందముతో సూతమహర్షి యొకవంక, మరువు, దేవాపి మొదలైన సహచరులతో మైత్రేయు డొకవంక కృష్ణుని ప్రణాళికలో భాగములుగా నిర్మితులై వర్తించిరి. ఈ మొత్తము ప్రణాళి కకు సూత్రధారులై నారదుడు, సనత్కుమారుడు నిర్వహించిరి. లౌకికమైన ప్రణాళికలోని ఒక భాగమును ధర్మనందనుడు కేంద్రముగా పాండవులు నిర్వర్తించిరి. సొంత ప్రణాళికల ప్రకారము ప్రవర్తించిన జరాసంధ, దుర్యోధనాదులు తమ స్వార్థము రూపమున తమ మృత్యువును, కోట్లకొలది జీవుల మృత్యువును సాధించిరి. ఏ ప్రణాళికయు లేక, సమర్పణ బుద్ధి లేక, భక్తి విశ్వాసములు కూడ యుండీ యుండక యాదవులు అసమర్థులై అంతరించిరి. ఈ మొత్తము వ్యూహమునకు శ్రీకృష్ణుడు కేంద్రమై అందు తాను వర్తించియు వర్తింపని వాడయ్యెను.

ఈ కృష్ణ కథ యంతయు నొక ప్రణాళికగా మాస్టరు గారు కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యగారి ద్వారా దిగివచ్చినది. మొదట 'మంద్రజాలము' అను గ్రంథము మెరుపు మెరసినట్లు మాస్టరు గారి యందు భాసించినది. 27-1-73 నాటి ఉదయము రచన ప్రారంభమై అనుధారగా సాగి, 10-2-73 నాటి సాయంత్రమునకు పూర్తియైనది. మరెన్ని గ్రంథములు రావలసి యున్నవో అనాటికి మాస్టరుగారికే తెలియదు. "ఇది కృష్ణ కథా ఘట్టములలో చివర ఘట్టమువలె నున్నది" అని మాత్రమే అనాడు వారన్న మాట.

కాని 18-3-73 నాటి ఉదయము మరియొక గ్రంథ రచన సుప్ర యత్నముగనే మాస్టరుగారు ప్రారంభించిరి. అది మంద్రజాలము తరువాతి కృష్ణకథా ఘట్టములను వర్ణించును. శ్రీకృష్ణుడు తాను శరీరమును విడువ వలసిన సన్నివేశమును జగద్వ్యాప్తమైన ప్రణాళికగా రూపొందించి, మైత్రే యుల లోనికి తాను తేజోమూర్తిగా ప్రవేశించెను. ఇట్లు కలియుగాంతము వరకు కలి సంతరణ వ్యూహమును మైత్రేయుల ద్వారా నిర్వహించుటకు

సంకల్పించెను. ఇది "పురుషమేధము" అను నవల. ఈ గ్రంథ రచనా సమయము నాటికి కృష్ణ కథా ప్రణాళిక మొత్తము అయిదు గ్రంథముల సంపుటముగా నుండవచ్చునని మాస్టరుగారు భావించిరి. సంపుటములోని చివరి రెండు గ్రంథములు ముందుగా వెలువడుట ఎట్లు సంభావ్యమైనదో మాస్టరు గారికే తెలియదు.

తరువాత 1980 వ సంవత్సరములో కృష్ణ కథా ప్రణాళికలోని మొదటి గ్రంథమును 'పురాణపురుషుడు' అను నవలగా మాస్టరుగారు వెలువరించిరి. అప్పటికి ఈ ప్రణాళిక ఏడు గ్రంథముల సంపుటముగా నుండునని మాస్టరు గారు సూచించిరి. వారు సూచించిన గ్రంథముల వరుస యిది.

1) పురాణపురుషుడు; 2) క్రీడామయుడు; 3) ధర్మకాయుడు;
4) గరుడకేతనము; 5) పాంచజన్యము; 6) మంత్రజాలము;
7) పురుషమేధము.

ఇందు 'మంత్రజాలము' గ్రంథములో కృష్ణ కథా ప్రణాళిక మొత్తమునకు ప్రత్యక్షముగను, పరోక్షముగను బీజములు నిక్షిప్తమై యుండుట ఈ ప్రణాళిక యందలి విశిష్టత. ఆ బీజములు కృష్ణావతారమునకు నేపథ్యమున నున్న మొత్తము జగద్వ్యూహమును గర్భితము చేసికొన్నవి. వాని విజృంభణమగు కృష్ణుని విశ్వప్రణాళిక యొక్క దివ్య వైభవమును వర్ణించునది 'పురుషమేధము'. దాని వెనుక నున్న దైవీ ప్రకృతి శైలపుత్రిగా 'పురాణ పురుషుడు' గ్రంథమున దర్శన మిచ్చును. బ్రహ్మచర్యాస్వరూపమైన కుమారస్వామికిని స్త్రీ లోలుని వలె కనుపించు శ్రీకృష్ణుని బ్రహ్మచర్యమునకును నడుమ నొక చిత్రమైన సమన్వయ మున్నది. ఈ దర్శనముననే శైలపుత్రి "గుహలో నుండి గొని వచ్చిన" ఆరేండ్ల బాలుని రూపమున మాస్టరుగారు సూచించిరి. ఈ సత్యమే తాము రచించిన 'గోదా వైభవము' కావ్యమున కూడ మాస్టరు గారు సూచించిరి. దాని సమ్యగ్దర్శనమును 'పురుషమేధము' గ్రంథమున ప్రసాదించిరి. ఎంత చెప్పినను ఈ దర్శనము ధ్యానైక గమ్యమే గాని వాచా వర్ణించుటకు సాధ్యము కానిది.

1-1-81 నాటి రాత్రి ఈ వ్యూహము నందలి రెండవ గ్రంథమును "శ్రీనాదమయుడు" అను గ్రంథముగా మాస్టరుగారు వ్రాయ నారంభించిరి. 'పురాణ పురుషుడు' గ్రంథములోని కథా బీజము పైననే తరువాతి ఈ గ్రంథము కూడ నడచినది. సనాతన సిద్ధ జీవులైన గోపబాలురకు నాదమయ లోకమున అమృత స్థితిని ప్రసాదించుటకై శ్రీకృష్ణుడు వేణుగానము చేసెనని భాగవతము వర్ణించును. సప్తనాడీ మండలములతో కూడిన మానవుని వెన్నెముకయే వేణువుగా, అంతర్యామి పురుషుడు సప్తవ్యాహృతులలో మంద్రగానము చేయుచుండుట సృష్టి మొదటి నుండియు నున్నది. ఈ గానము నందు మానవుడు మేల్కాంచి అందు సమర్పణను చెందుటకు వలయు సాధనమును ఓంకారముగా వేదర్షులు దర్శించిరి. ఈ దర్శనమునే గోపబాలుర ఓంకార సాధనగా మాస్టరుగారు ఈ గ్రంథమున ప్రసాదించిరి.

ఇందు 1 నుండి 24, 26, 27 అధ్యాయములు మాత్రమే మాస్టరుగారు రచించిరి. ఇంతలో పరమ గురువుల ఏ ప్రణాళిక ననుసరించియో 17-3-84 వ తేదీ నాడు మాస్టరుగారు భౌతిక శరీరమును విడచిరి. జగద్గురు పీఠము సోదరుల ఆదేశము ననుసరించి మిగిలిన అధ్యాయములను నేను రచించితిని. మాస్టరుగారి పాదపద్మములకు నమస్కరించుకొని, వారి యనుగ్రహమువలన నాకు తోచిన, చేతనైన విధమున రచన చేసితిని. 18-12-84 వ తేదీ మధ్యాహ్నము రచన పూర్తి చేసితిని. ఇది నా స్వంత రచన యని గాని, మాస్టరుగారే నా ద్వారా పలికిరని గాని చెప్పునంతటి అహంకారము లేదు. 25, 28, 29, 30, 31, 32, 33 అధ్యాయములు నేను రచించినవి. మాస్టరుగారి రచనలోని రసవత్తతలో ఏ కొంచెమైనను యీ అధ్యాయములలో నున్నచో అదిమాత్రము పూర్తిగా మాస్టరుగారి అనుగ్రహమే. ఇది ఆ మాస్టరు గారికే సమర్పితము.

వైశాఖపేరీ,
1-1-1985

—చివుకుల రవిశర్మ.

1

సాయం సంధ్యాసమయమున భాద్రపద మాసాంతపు మబ్బుతునకలు దూది పింజలవలె నైఋతికి తొలగిపోవు చున్నవి. వాయవ్య దిశనుండి ఎర్రని ఎండపొడ చెరువున ప్రతి బింబించుచున్నది. గాలి యలలు తటాకమున చిరుతరంగము లను మెదిపి, తీరమందలి మెట్లపై గంధము తీయుచున్నవి. నీరము స్వచ్ఛమైనను ఎండపొడలో ఎఱ్ఱబురదవలె భ్రమ గొలుపుచున్నది. చెరువులో స్నానము చేసి మునిగి లేచుచున్న ముగ్గురు గోపాంగనలు తడి తుడుచుకొని, మెట్లపై నిలబడి వస్త్రములు మార్చుకొనుచు, "దిగరాదు! నీవు ఆ మెట్టుపైననే బుద్ధిగా కూర్చుండవలెను!" అని రెండు సంవత్సరముల బాలుని మందలించుచున్నారు. బాలుడు మెట్టుపై పొందికగా, దిస మొలతో, మావిపిందెల మొలత్రాడుతో మౌనముగా మోకాళ్ళపై చేతులుంచి కూర్చుండెను. కొన్ని క్షణము లాగి పక పక నవ్వుచుండెను. క్రిందిమెట్టుపై నున్న చెరువు నీటిలో మునుగుచున్న యాతని పాదములు చేప పిల్లలవలె కదలు చున్నవి. "దిగనా, దిగనా!" అని బాలుడు కవ్వించుచుండగా, "దిగరాదు, దిగరాదు!" అని యొక గోపిక మందలించుచు కన్నులతో భయపెట్టుచుండెను.

పదునేడేండ్ల ఒక బాలిక మెట్లుదిగి, బాలుని సమీపించు చున్నది. ఒత్తుగా జఘన భాగము మీదకు వ్రేలాడుచున్న వాలుజడ పడగవిప్పిన నల్లత్రాచువలె ఒదుగులు పోవుచుం డెను. ఒక చేతిలో చిన్న కడిమిపూల గుత్తి, నెమలికన్ను. మరి యొక చేతిలో నొక సన్నని వేణువు. మెట్లుదిగుచునే యామె, "వరిజకుంజమునుండి నీకోసమై కొని తెచ్చితిని. ఇంటికి పోయి తిని. నీవచ్చుట లేవు." అని బాలుని దక్షిణ హ స్తమునకు తన చూపుడు వ్రేలందించి, మెట్లెక్కించు చుండెను. స్నానము చేసిన గోపికలలో నొకతె, "ఇంకేమి? మాతో మాట్లాడడు! రాధత్త వచ్చినదిగా! ఇంటినుండి బయలుదేరునపుడు మాత్రము మేము సాయము రావలెను. రాధ కనుపించినచో ఎవ్వరు నక్కరలేదు. ఎంత సులభముగా మన వెంటపడునో, అంత త్వరగా మనలను వదలించుకొనును. అన్ని చేష్టలు స్వతంత్ర ములు!" అనెను.

రెండవ గోపిక, "ఏమమ్మా! రాధమ్మా! మేముగదా, తల్లితో చెప్పి పిల్లవానిని వెంట బెట్టుకొని వచ్చినది! ఇతగాడిని మేనుప్ప జెప్పవద్దా?" అని నవ్వెను.

"చేతనైనచో పిలుచుకొనిపొండు. మాకు పనియున్నది. మే మిద్దరము ఇచ్చటనే కూర్చుందుము." అని రాధ బదులు చెప్పెను.

"ఇదే గదా, నీ గర్వము! పీ డెత్తువారిచేతి బిడ్డ. ఎప్పు

డెవ్వరు కావలెనో ఎవ్వరును చెప్పలేరు." అని మూడవ గోపిక మూతి త్రిప్పెను.

మొదటి గోపిక : "ఐనను మేము నీతో మాటాడలేదు గదా! బాలునితో మాటాడుచుంటిమి. నీవు కల్పించుకొన నేల?" అని మూతి బిగించెను.

రాధ: ఎవరితో నెవరు మాటాడినను నాపద్ధతియొక్కటే. ఇతడు కూర్చుండినచోట నేనును కూర్చుందును. నడచినచో వెంట నడతును. ఇంటికి పోవలె నన్నప్పుడు కొనిపోవుదును.

"ఏమి గొప్ప!... రేపు ప్రొద్దున్న చల్ల చేయువేళకు వెన్న కోసమని వీడు నా ప్రక్కన చేరునుగా! అప్పుడు చెప్పెదను. ఇప్పుడెందుకులే! రావే పోదము!... తల్లీ, రాధమ్మా! పిల్లవాని నింటికి చేర్చు భారము నీదే! మాకు పనులున్నవి." అని ముగ్గురు గోపికలును బిందెలతో నీళ్ళు ముంచుకొని, పిడిచిన తడి చీరలు పట్టుకొని, మెట్లెక్కి యిండ్లకు పోయిరి.

బాలకృష్ణుని చెరువు పై మెట్టున కూర్చుండబెట్టి, రాధ జుట్టు దువ్వి, ముందువైపున కొండె చుట్టెను. కడిమిపూల గుత్తిని, నెమలి యీకను గ్రుచ్చెను. వేణువు చేతికిచ్చెను. బాలకృష్ణుడు పట్టుకొని దాని నటు నిటు త్రిప్పి చూచుచుండెను. బాలుని తన యొడిలో కూర్చుండ బెట్టుకొని, రాధ తానే వేణువు నూదెను. సన్నని గానము బయలుదేరి, గాలిలో

కలసి చిరు తరంగములను తాకి, నీటి తుంపురులతో లేన నుగు చుండెను. చెట్లపై గూళ్ళకు చేరు పక్షుల కిలకిలా రావములు సన్నగా శ్రుతి గలుపుచుండెను. బాలకృష్ణు డూదుటకు ప్రయత్నించెను.

చెరువు గట్టున మలుపు తిరిగిన బాటలో కిర్రు చెప్పుల శబ్దము వినవచ్చెను. నందుడు, శతగోపుడు బాణా కర్రలతో, తలపాగలతో బాటలో మలుపు తిరుగుసరికి సూటిగా నెదుట కాత్యాయనీ దేవి గర్భాలయ దీపము కనుపించెను. రాధయు బాలుడును లేచి వారి వెనుక నడువసాగిరి.

శతగోపుడు : రాధా! నీవెప్పుడు వచ్చితివి? మా యమ్మ కూడ వచ్చినదా?

రాధ : నేనే బయలుదేరి వచ్చితిని.

నందుడు : బాలుడు వచ్చిన వెనుక వ్రజ గ్రామముల వారి రాకపోకలు గ్రామాంతరములని ఎవ్వరికిని గుర్తుండుట లేదు. అందరును ఒకే గ్రామమున తిరుగుచుంటిమి ననుకొను చున్నారు.

శతగోపుడు : అది సరి కాని, మన వ్రజ గ్రామములలో జరుగుచున్న తిరుగుబాటు వార్తలు దేశాంతరములకు ప్రాకుట ఆశ్చర్యము! మొన్నటి దినమున నీవు అందుకొనిన లేఖవంటి

లేఖలు మన మిగిలిన గ్రామముల వారికి కూడ అందినవి. మన తిరుగు బాటులకు సంతోషము వెలిబుచ్చుచు యవనులు అన్ని గ్రామములకును లేఖ లందించిరి. వారికి కూడ కంసునిపై, కేశిపై వైర కారణము లేదో యున్నట్లు చిత్రించుచున్నారు.

సంచుకు: ఇది వివేకింప దగిన విషయము. మధురలో నగరమునకు చేరువుగా మధువన సమీపమున నొక యవన గురువు చిన్న విద్యాకేంద్రము నొకదానిని నెలకొల్పుటకు కంసుని యనుజ్ఞ పొందెనట. కొందరు యవన భటులుకూడ ఆయుధములతో దిగి పల్లెలలో నివాసము లేర్పరచుకొను చున్నారు. ధృతరాష్ట్రుని సమ్ముఖమునుండి వారు కంసునికి ఆజ్ఞా పత్రము గొని వచ్చిరట!

[illegible]: శకుని స్వయముగా ముగ్గురు యవనా-చార్యులను హస్తినకు గొనివచ్చి, సుబలుని కోరికగా [illegible]నము నియమించెను. ఆ ముగ్గురిలో నొకడు విద్యాలయము పెట్టెను. రెండవవాడు నేపాలమున గండకీ తీరమున [illegible] విద్యాలయము స్థాపింప బోవుచున్నాడు. మూడవవాడు మధురలో పీఠము పెట్టెను. ఇంతకును వీరు మనవారికి నేర్పు విద్య యెట్టిది?

సంచుకు: విద్యాలయములకు ఆయుధభటులు యెందులకు? అంతయును గందరగోళముగా నున్నది.

శతగోపుడు : పరిపాలకుల సమ్మతితో విద్యాలయములు పెట్టినవారు ప్రజలను చేసిన తిరుగుబాటుదారులను మెచ్చుకొనుట యెట్లు ?

నందుడు : సుబలుడు స్థాపించిన వాయవ్యదిశ యందలి కనుమలలోని మహా విద్యాపీఠమే ఇన్నిటికిని కేంద్రము. అచ్చట యవన వీరులు కోయజాతులకు దొమ్మి యుద్ధములు నేర్పుచున్నారు. దాని ప్రసక్తి యెట్టిదో ?

శతగోపుడు : దొమ్మి యుద్ధములకు బ్రహ్మావర్తమున గల యావశ్యకత యెట్టిదో? సుబలుని సమ్మతితో కాలయవనుడు యవన సైన్యములను దింపుచున్నాడు.

నందుడు : ఆ మహావిద్యాలయమున సామంతపుత్రులకు క్షాత్త్రయుద్ధములు చెప్పుచున్నారు. యవన, పాంచాల, సింధు, నేపాల, ఖాస స్థానములనుండి యువకులు శిష్యులుగా చేరుచున్నారు.

శతగోపుడు : క్రిందటి పూర్ణిమనాడు నేను చేసిన శత శృంగ యాత్రలో పాండురాజు కొన్ని హెచ్చరికలు చేసెను. సుబల-యవన సంబంధములు దేశమునకు విపత్తు కలిగించునని చెప్పెను. యమునా తీరములలో వైదేశికులైన బెస్తలు మరల గ్రామములను కట్టుకొనుచున్నారు. ఆ నడుమ జరాసంధుని దెబ్బకు దేశమును విడిచి పారిపోయినవారు, ఈ నడుమ మరల

ధృతరాష్ట్రుని అండ దండలలో కూడదీసికొనుచున్నారు. మన మత్స్య విక్రేతల దగ్గర మత్స్యములను కొని, అమూల్యమైన సువర్ణములను వెదజల్లుచున్నారు. మనవారు వారి క్రీతులుగా చేయుచున్నారు. యవనులు కాశ్మీరమునుండి శాలువలు, కుంకుమపువ్వు పెద్ద మొత్తములుగా కొని సువర్ణము దింపు చున్నారు. హస్తిన మున్నగు నగరములలోని సాలెవాండ్రతో సహవసించి, అమూల్యములైన పట్టు వస్త్రములను, సన్నని నూలు వస్త్రములను బహుమూల్యమునకు స్వాధీన పరచు కొనుచున్నారు. బహువస్త్ర విక్రేతలను గణములుగా నేర్ప రచి, తాము నాయకులుగా వాణిజ్యము నడుపుచున్నారు. దేశములోని ప్రజలకు వస్తువులు లభ్యము కాకున్నవి. కొన లేని స్థితి యేర్పడు చున్నది. ఈ పోకడలలో భయంకర పరిణా మము లుండునని పాండురాజు అభిప్రాయపడుచున్నాడు.

సంజయుడు : మొదట పోకడలే అంతు పట్టుటలేదు. కతి పయ దినములలో మరల మథురకు పోయి మన నాయకుడు వసుదేవుని కలిసికొని, కర్తవ్యము నిర్ణయించు కొనవలెను. ఆలయమున అంజనను సమావిష్టులై ప్రాతిపాకములు చేయు చున్నారు. పూజారంభమైనది. అచ్చటికి పోయినచో మనస్సు కుదుట పడును. పూజాంతమున గర్గులు కొన్ని సందేహములు తీర్పగలరు.

2

ఒక ప్రక్కనుండి తెల్లగా, నొకప్రక్కనుండి నీలనీలముగా రెండు మహాజల ప్రవాహములు ఒకదాని నొకటి ఎదుర్కొనగా, పాతాళగర్భము కనుపించు నంత లోతైన సుడిగుండము తిరుగుచున్నది. రెండు ప్రవాహములును సంగమించిన మహానది కన్నులకందని వేగమున కాలప్రవాహమువలె సాగుచున్నది. అహోరాత్రముల పొందికతో సూర్యునికూతురగు యమున, హిమవంతుని కూతురగు గంగ చేతులు కలిపి, చిరుతరంగములను వేల సంఖ్యలో సృష్టించుచు తిరింపజేయుచున్నవి. ఒక్కొక్క తరంగమున ప్రతిబింబించు ఫాల్గుణ మాస పూర్ణిమా చంద్రబింబము మంచు తునుకలవలె, క్షీర బిందువులవలె, వెండి తరకలవలె, పెరుగు ముద్దలవలె వివిధ రూపములతో కదలాడుచున్నది. అది త్రివేణీ సంగమము.

గంగా యమునా స్రవంతులు కలసిన యీ చోటనే అంతర్వాహినిగా సరస్వతి ప్రవహించుచు వచ్చి సంగమించును. నదులు కలసిన సుడి గుండమున కెదురుగా మేటవేసిన ఇసుక దిబ్బ దాదాపు డెబ్బది యోజనముల వైశాల్యము కలిగి, అండాకారముగా నేర్పడినది. ఆ దిబ్బ రఘురాముని కాలము

నాటికే పేరుకొని పోయినది. వరద యెన్ని వచ్చినను అది మునుగదు. రెల్లుపొదలు, తుంగ పొదలు ఉత్తుంగముగా పెరిగి ఎప్పటికప్పుడు రెండు నిలువుల యెత్తున కిక్కిరియును. ఎప్పటి కప్పుడు వానిని ఖండించి, ప్రతి సంవత్సరము నూతనముగా నిర్మింపబడుచున్న కుటీరములకు పై కప్పుగా నుపయోగింతురు. అట్లు కప్పబడుచున్న కుటీరములు తూర్పునుండి పశ్చిమముగా బారులు తీర్చియున్నవి. దిబ్బలో పేరుకొనిన నల్లబంకమట్టితో నిటుకలు చేసి కట్టిన కుటీరములపై, చినవ్ళ్ళ కత్తిరింపబడిన రెల్లు, తుంగ వేసవిలో చల్లదనమును, హేమంతమున వెచ్చదనమును కలిగించును. ముంగిళ్ళల ముంగాగులకు మామిడి మండల తోరణములు ప్రేలాడుచున్నవి. సున్నముకొట్టి ఎఱ్ఱ మట్టితో పట్టెనామములు దిద్దిన గోడలు. అన్యోన్యాభిముఖముగా రెండు వరుసల కుటీరములు, నడుమ సన్నని బాట. రెండు బాటల కిరువైపుల తులసి, దవనము, మరువము. ముంగిళ్ళలో కూరల పాదులు, పుష్పవృక్షముల బారులు. సూర్యోదయ, చంద్రోదయ ప్రథమ కిరణములు బాటకు సూటిగా సీమంతము తీర్చును. సంగమము చెందిన మహానదిలో అహోరాత్రములు బంగారము వెండి కరగించి పోసినట్లుండును. బాటకు పశ్చిమ దిశగా ఎత్తై, సువిశాలమైన మంటపము, నడుమ హోమ వేదిక. వేదికపై నిరంతర హోమ హవ్యా. కొందరు ముని బాలకులు కేశము లూర్ధ్వముగా బంధించుకొని, మిసమిసలాడు మొగములతో, బ్రహ్మవర్చస్సు తొంగిచూచు కన్నులతో, సన్నెలలో వేదిక

పై సంభాషించు కొనుచున్నారు. పూర్వదిక్కున బాటకు కుడివైపున, ఎడమవైపున మొదటి కుటీరములు పెద్దవి, ఎత్తైనవి. కుడివైపున కుటీరమునందు జైమినిమహర్షి వసించును. ఎడమవైపున సుమంతుడు. ఆ వెనుక కుటీరములు చిన్నవి. బాటకు చివర పశ్చిమ దిశలో మంటపము ముందువైపున కుడివైపును, ఎడమవైపును గల రెండు కుటీరములును పెద్దవి. అందు వైశంపాయనుడు, పైలుడు నివాస మున్నారు.

మంటపమునకు వెనుక పశ్చిమదిశగా నొక పెద్ద రావిచెట్టు. దానికి పశ్చిమముగా, పూర్వాభిముఖముగా నొకే యొక పెద్ద కుటీరము. అందు సూతుడు చిన్న దీపస్తంభముపై నేతి దివ్వె వెలిగించి, జ్యోతి వంక చూచుచు పద్మాసనమున నుండెను. కుటీరము మూడు పెద్దగదుల లోపల, ముంగిలిలోను గల గోడలకు సందులేకుండ కొయ్యవేదికలు సమకూర్ప చేయబడినవి. వేదికల నిండ [illegible] తాళపత్ర గ్రంథములు.

దీపకాంతులలోనుండి యొక కిరణము పంచారమైన తారకవలె తళుకు మనెను. సూతుడు లేచి, మంటపమునకు ఉత్తరము వైపు ప్రదక్షిణముగా తిరిగి, బాటపై పూర్వాభిముఖుడుగా నడచెను. సుడిగుండము ముందున్న కూలమున నిలిచి అంజలి ఘటించెను. ఎదుట జటావల్కలధారి యైన వ్యాసుడు నిలచి మందస్మితము చేసెను. నావ వచ్చిన జాడ లేదు. పాదములకు తడిగాని, ఇసుక రేణువులుగాని యంట లేదు.

ఫాల్గుణ మాసపు మంచు తెరలు సోకిన ముఖము శీతలమై నీల వర్ణములతో నిగనిగలాడెను. వేదికపై సల్లాపములు చేయు ముని బాలకులు దిగివచ్చి పాదాభివందనము చేసిరి. మునుల పత్నులు, బాలికలు చిత్రవర్ణ వల్కలములతో బిలబిల కుటీర ద్వారములు వెలువడి కర్పూర హారతు లిచ్చిరి. ఆశీర్మందస్మిత ములలో వ్యాసుని పలువరుస మీసములలో నుండి తళుక్కు మను చుండెను. వ్యాసుడు ఏనుగుపిల్ల వంటి గమనముతో మంటపవేదిక మెట్లెక్కి, హోమ కుండము నెదుట కుశాస్తరణ ముపై పర్యంక బంధమున కూర్చుండెను. పురుష లోకవైపు, స్త్రీలోకవైపు సోపానపంక్తిపై నాసీనులైరి. అందరును చేతులు జోడించిరి.

వ్యాసుడు: వేదాధ్యయనము సేయుటకు ప్రమాణమేమి?

మునిబాలకుడు : గురువుల కంఠస్థత

వ్యాసుడు : కంఠస్థులలో వేదము ప్రతిష్ఠానించుటకు ప్రమాణము?

బాలకుడు : వేదమంత్ర సంహితలు.

వ్యాసుడు : సంహితలకు ప్రమాణము?

బాలకుడు : తాళపత్ర గ్రంథము

వ్యాసుడు : గ్రంథమునకు ప్రమాణము?

బాలకుడు : దానిని లిఖించిన వారు.

వ్యాసుడు : లిఖించిన వారికి ప్రమాణము?

బాలకుడు : వారికి నేర్పినవారు.

వ్యాసుడు : వారికినిగల ప్రమాణ మెట్టిది?

ముని బాలకుడు మౌనము వహించెను.

జైమిని : వానికగల ప్రమాణము ఈ భూమి, ఆకాశము, మహానదీ ప్రవాహములు, సూర్యోదయ సూర్యాస్తమయములు, వన, దుర్గ, పర్వతాదులు, వాయువు, అగ్ని, జలము, ఆకాశము, వానినుండి యవతరించిన తమసు!

వ్యాసుడు : మీరందరును అందుండియే అవతరించిరి. వేద దర్శన మెచ్చట జరుగును?

సుమంతుడు : ఈ మహాస్సృష్టికి మూలములైన ధర్మములందు.

వ్యాసుడు : ధర్మము లెచ్చట నున్నవి?

వైశంపాయనుడు : ఈ ధర్మము లిమిడియున్నను సత్యమునందు.

వ్యాసుడు : 'సర్వం సత్యే ప్రతిష్ఠితమ్' సత్యము దేనియందున్నది?

పైలుడు : సత్యము ధర్మమునందు బీజముగా ప్రతిష్ఠితము. ధర్మము సత్యమునందు పిప్పల వృక్షముగా ప్రతిష్ఠితము. ఈ సృష్టి సత్యధర్మము లందు ప్రతిష్ఠితము. వేదములు సృష్టియందు ప్రతిష్ఠితములు. సృష్టి వేదములందు ప్రతిష్ఠితము. అది అక్షరరూపమున ప్రతిష్ఠితము.

శౌనకుడు : అక్షరమనగా క్షరము కానిది.

వ్యాసుడు : అది యీ తూగుచున్న మహానదిలో సుడి గుండము వంటిది. నదీజలములు దానిలోనికి చొరబడుచు క్షర మగుచుండును. కాని చొరబడుచునే యుండును. దానినుండి వెలువడుచు క్షరమగుచుండును కాని వెలువడుచునే యుం డును. అది యాగదు. సృష్టి యాగదు. అక్షరమనగా ఆగనిది. ఈ నదీ ప్రవాహము వంటిది కాలము. మన మభ్యసించు నక్షర పంక్తియు, అందలి భాషావాక్యములైన సంహితలును ఈ కాలపు ముడుతల పుటలలోనివి. వేదవాక్యములకు అర్థము సృష్టియే గాని మానవ కల్పిత జగత్తు కాదు. దానికి తన యర్థ ములు క్రొత్తగా కల్పించి చెప్పువాడు మ్లేచ్ఛుడు.

జైమిని : వేదమునకు విరాట్పురుషుడు మంత్ర ద్రష్ట. అట్లే యవన విద్యకు మంత్రద్రష్ట సుబలుడు. అతడు కలిపురు షుని క్రీడ. అప్పటికి బ్రహ్మావర్తపు యువకులు ఆకర్షింప బడుచున్నారు.

వ్యాసుడు : సంద్రవజమున అవతరించినవాడు వేదా త్మకుడైన శిశువు. అప్పటికి వజ్రమైన్యాలాకర్షింపబడుచున్నారు.

పైలుడు : ఋషులలో కొందరు యవన విద్యాపీఠము నకు సారస్వత యాత్ర చేసి, ఖండన మండనములతో శాసిం చుట మంచిది.

వ్యాసుడు : సంద్రవజమునకు యాత్రచేసి శిశువును

దర్శించి వచ్చుచుండుట ఎక్కువ శ్రేయోదాయకము. పతన మైనచోట పెనగులాడుచున్న పవిత్రస్థలముల యోగస్థితి చెందుట మంచిది. భాస్కరుడు పశ్చిమమున నస్తమయముతో పోరాడుట మాని, పూర్వున నుదయించుచున్నాడు.

సుమంతుడు : వేద సంహిత వాక్యములలో నరసృష్టి చరిత్రము ముద్రితమైన దనియు, అజ్ఞాన స్థితినుండి మెల్లగా జ్ఞానమునకై నరుడు తడవులాడుకొన్న కథ దీని సారాంశ మనియు యవనులు బోధించి ప్రచారము చేయుచున్నారు.

వ్యాసుడు : జగచ్చైతన్యము నుండి సృష్టి పుట్టుచున్నది గాని, అజ్ఞానము నుండి పుట్టదు. జగత్ సంకల్ప ప్రతిబింబమైన సూర్యుని త్రియామయు కాంతినుండి జగత్తులు పుట్టుచున్నవి గాని, దానికి పాదమైన మట్టినుండి కాదు. మొదట దేవతలు చైతన్య స్వరూపులై యుద్భవింతురు. తరువాత శక్తులావిర్భవింతురు. వారి వారి సంగమమున పంచభూతములు, గ్రహగోళములు, దేహములును దిగివచ్చును. ఇది జ్ఞాన మార్గము. మట్టినుండి నాగరికులు పుట్టిరనుట మ్లేచ్ఛ మార్గము.

సగాతుడు : సంకల్పమునుండి కర్మ పుట్టును గాని, చేతులు కాళ్ళనుండి పుట్టను.

ముని బాలకుడు : ఇంత నిర్మలమైన దర్శనముండగా వారు వీనినేల నమ్మరు? అట్టి విద్యలకై బ్రహ్మావర్తపు యువకు లాకర్షణ చెందుట ఏమిటలగ?

వ్యాసుడు : వారే లేనిచో మీకిట్టి వివేకము కలుగుట యెట్లు? అజ్ఞానము కారణముగా జ్ఞానము వెలువడును. మ్లేచ్ఛ ధర్మము విజృంభణము చూపునపుడే మీ వంటి మునిబాలకుల యందు వేదము విశేషముగా భాసించును. సూర్యుడు లేనప్పుడే పూర్ణిమ యన నెట్టిదో తెలియును. చీకటిలో నీదుట చంద్ర కిరణములకే కాదు, సూర్య కిరణములకుకూడ తప్పదు. కాని చీకటి అంటకుండుటయే కిరణముల విశిష్టత. కలిధర్మమున పరికాశించు వేద ధర్మమే కృతయుగమునకు ధర్మబీజము.

మునిబాలకుడు : భగవాన్! బ్రహ్మావర్తమందలి ప్రభువులు, ప్రభుత్వములు మ్లేచ్ఛాక్రాంత మగుటకు కారణమేమి?

సూతుడు : మాఘ ఫాల్గుణములలో చెట్ల యాకులు రాలుటకు కారణమేమి?

ముని బాలకుడు : మరల పరిపాలకులలో వేదధర్మము చిగురించు వసంతము వచ్చునందురా ?

వ్యాసుడు : ఫాల్గుణము తర్వాత చైత్రము వచ్చును. మానవ మాసగతికి అతీతమైన కాలగతి చాల పెద్దది. ఆ చైత్రమునకు చాలకాలము వ్యవధాన మున్నది. మనమీ శిశిరమును భరించి, వేదమును ధరింపక తప్పదు. వేదశిశువు పెరిగి పెద్దవాడు కావలెను. ఆత్మ సంకల్పముతో మనము వానిని పుట్టించుచుంటిమి. పోషించి పెద్దవానిని చేయుట మన ధర్మము. పెద్దవాడై త్రివిక్రమత్వము చూపుట వాని ధర్మము. సర్వము ధర్మమునందే ప్రతిష్ఠితము. ఈలోపున పురుషార్థముల క్రమములు మారును. వేద సంప్రదాయము వారికి ధర్మము

నందే జీవితగతులు నడచును. మ్లేచ్ఛ సంప్రదాయమున జీవితము కొరకే ధర్మము వినియోగపడవలసి యుండును. వారి సృష్టిలో జీవితమున కగ్రస్థానము, ధర్మమునకు దాసస్థానము. తత్ఫలితముగా జీవనోపాధులను వేరుగా సాధించు కొనవలసి యుండును. వాని ననుసరించునవి అర్థకామములు. వానికి దాస్యము చేయు 'వినత'గా ధర్మము అణగి మణగి యుండును. ఆ మార్గ మవలంబించువారు ఒకరికొకరు దాసు లగుదురు. పొట్టకోసము వృత్తు లవలంబింతురు. మన మార్గమున వృత్తుల వినియోగము స్వధర్మానుష్ఠాన సాధన. పొట్టలు నింపుటకు ప్రయత్న మక్కర లేదు. మన మార్గ మవలంబించుటలో మాత్రము పూర్వముకన్న కొంచె మెక్కువ ప్రయత్న మావశ్యకము. తక్కిన మార్గములు నిలబడవు గనుక, వచ్చినను పోవుచుండును. అవి మారును; ఇది మారదు. కనుక భయము లేదు.

వ్యాసుడు లేచి నిలబడెను. అందరు నుత్థానులై నమస్కరించిరి. వేదికా సోపాన పంక్తి దిగి, వ్యాసుడు మెల్లగా బాటలో పూర్వాభిముఖుడై నడచెను. అందరును వాని వెనుక నడచిరి. సుశిగుంపను ముందరి కొలను వరకు నడచి, అచట వ్యాసుడు నిలబడిన తావున ఆకాశమునకు నమస్కరించి తిరిగివచ్చిరి.

మునిబాలకుడు: భగవాను లనుదినము నెక్కటికి పోవుదురు?

వైశంపాయనుడు: కృష్ణద్వీపమునకు.

మునిబాలకుడు: మనమున్నది కృష్ణద్వీపము కాదా?

సూతుడు: అవును. కాని వారి కృష్ణద్వీపము వేరు!

3

కొండలపై కొండలు భుజములెక్కినట్లు పెరిగిన తావున, చిట్ట చివరి కొండశిఖరపు రాతిగుండు సందులలో వ్రేళ్లు నాటుకొని, పెరిగిన మహావృక్షములు గాలికి రివ్వున తలలూపుచు, ఆ కొండ శిఖరములనుండి మీదకు లంఘించుచున్న ఆంజనేయులవలె భయాశ్చర్యజనకములై యున్నవి. తరు శాఖాగ్రముల చిటారు కొమ్మల చిగుళ్ళలో నుండి కాలూది మింటికెగసిన పక్షులు లోయలో ప్రభాతమున నెండపొడలకు రెక్కలల్లార్చుచున్నవి. అర్ధరాత్రిమునుండి చెట్లను తడుపుచు, లోయలలో గాలులతో జలక్రీడలాడిన మేఘమాల జల్లులకు తడిసిన రెక్క యీకలను పొడుపు యెండలో తడియార బెట్టుకొనుచు, అవి మింట విహరించుచున్నవి. ఇంతలో వాయవ్యదిశనుండి ఝంఝామారుత మొకటి బయలుదేరి పాతాళ గహ్వరము మొదలు ఆకాశ శిఖాబంధమువరకు గల లోయను కల్లోలపరచెను. తరు పర్ణముల శబ్దములు రివ్వురివ్వు మనుచుండగా గుహాలనుండి వినిపించుచున్న భాంకారములు లోయను కవ్వాలి దిక్కున నురల వినిపించుచున్నవి. ప్రభాత సూర్యుని కద్దు సిలచిన నల్లని దిబ్బవంటి మబ్బొకటి హిరణ్యకాంతులను మూటు

పరచెను. ప్రభాతకాలము సాయంసంధ్యవలె ప్రభాసించెను, ఎఱ్ఱని ధూళి లేచి పశ్చిమ జంఝాతపమువలె దశదిశలను ధూసరిత మొనర్చెను. ముందున కెగురుచున్న పక్షులు తమకు తెలియకుండగనే ఐమూలలగా వెనుకకు ప్రయాణము చేయుచుండెను. ఆ వాయవ్య పర్వత సీమలలో దిగువ లోయలోని మహావిద్యాలయ భవనమున చేయబడిన అలంకరణములు కొన్ని వాయుఘాతమున భగ్నమయ్యెను.

నిన్నటి దినమున జరిగిన మూడవ స్నాతకోత్సవమున సమావిష్టులైన శిష్యులలో కొందరు భవనములోనికి ఆహ్వానింప బడిరి. దారుమయ భవనమున మేడమీది విశాల శాలలో నాసీనులైరి. ఎదురుగా పెద్దతిన్నెపై పర్యంకములలో సుబలుడు, రక్తశర్మ, శకుని, హిరణ్యధనుస్సు, కొందరు యవన రోమకాచార్యులును కూర్చుండిరి.

హిరణ్యధనుస్సు : సుబల మహారాజు, కాలయవనుల నాసు గంగాయమునలుగా సంగమించిన మన మహా విద్యా కేంద్రానికి మీవంటి బ్రహ్మచారులను సంప్రాప్తించినది. [illegible] కరించు చున్నది. జ్ఞానభాస్కరుడు యవన విద్యా కిరణములను వెదజల్లు చున్నాడు. ఈ వెలుగు చల్లారదు. బ్రహ్మావర్తము మొత్తము రగుల్కొనును. ఈ మండుచున్న దివ్వెయే మన మహా సంకల్పమునకు సంకేతము. మన భౌతిక బలము, యవనుల మానసిక బలము కలసి బ్రహ్మావర్తమును దక్కింప


హాస్తమై కండలు తిరుగును. వెనుకబడిన జాతు లుద్ధరింప బడును. పార్శ్వదేశములు పరిపాలకులతో సమానస్థాన మలంకరింప వలెను. ఇంతవరకీ భూమిపై బ్రాహ్మణ క్షత్రియశక్తులు పెనవైచు కొని, యొకదాని నొకటి కాపాడుచున్నవి. అట్లు కాపాడుటకు పునాది వేదవిద్య. అది యవనులదని నిరూపింపబడుటతో నిచ్చటి పురాతన ధర్మములు పటాపంచలగును. మిట్టపల్లము లేకము కావలెను. మన కర్తవ్యమెంత యున్నదో తెలుపుటకే ఎత్తైన పర్వతముల నడుమ, అగాధమైన లోయలో ఈ మహా విద్యా పీఠము స్థాపింపబడినది. మా ఏకలవ్యున కిపుడు నాల్గవ సంవత్స రము. వాని సమవయస్కులు విద్యాపరిసమాప్తి చేయునరికి ఏకలవ్యుడు ప్రభువు కావలెను. అతడు నవయుగ ధర్మమును రక్షింపవలెను.

రక్తశర్మ : వేదవిద్యా పారంగతులైన విప్రులను మన మాకర్షింపవలెను. సుస్వరముగా వేద మధ్యయనము చేయ బడుచు, యవన సంప్రదాయ పరముగా వేదార్థము వ్యాప్తము కావలెను. పూర్వయుగములలో లవణాసురుడు మొదలుగా యవను లీ భూమికి వచ్చినపుడు, వారినుండి వేదవిద్య యిచ్చు టకు దిగవచ్చిన దని యెల్లరకును తెలియవలెను. స్నాతక బ్రహ్మచారులైన మీరు విద్యాలయములను నెలకొల్పవలెను. ప్రభువుల నాశ్రయింపవలెను. సుబలుని ఆమోదముద్రయు, తద్ద్వారమున హస్తినాపురాధీశ్వరుని యంగీకారమును మన కున్నవి. మథురలో కంసుని అర్ధాంగీకారమును మనకు లభించి

నది. ఇక మగధపతి జరాసంధుడున్నాడు. అతడు మన సంప్రదాయమునకు శత్రువు. వాని నిప్పుడెవ్వరును కదలింపలేరు. వాని తరువాతి తరమున మగధలోను, దిగువ ప్రాంతముల యందును మన సంప్రదాయము వర్ధిల్లును. వేదవిదులైన విప్రులకన్న, తాంత్రికులైన అధర్వణ ఋషులు సమర్థులు, సర్వశక్తి సంపన్నులు. వారిని మనము చేరదీయవలెను. అట్టివారిలో గట్టివాడు బ్రహ్మావర్తమున నొక్కడే యున్నాడు. అతడు చండకౌశికుడు. జరాసంధుని వంశమునకు రాజగురువు. అతడు మనకు లొంగడు. దాదాపు వానియంతవాడు—వాని శిష్యుడు ముండకౌశికుడు, లోకాయతుడను పేరుతో నేపాళమున పార్వతేయులకు గురువై స్మశాన వాసియై యున్నాడు. వాని నాకర్షించి, గండకీ తీరమున నొక కేంద్రమును స్థాపించి, వాని నాచార్యునిగా స్వీకరింపవలెను. అతడు తన మహాశక్తులతో మన కార్యకలాపమునకు పెట్టని కోటగా నిలబడును.

సుబలుడు : మన రాజ పురోహితులు రక్తశర్మ సవినయముగా పలికిరిగాని తంత్రవిద్యలో వారే అసమానులు. మన కీశాన్యమున సహ్యాపర్వత బిలములలో సంవత్సరమున కారు మాసములు మహా తపస్సు చేయుచున్నారు. నరరక్తసిక్తమైన ఆ బిలద్వారమున వారు సాధించిన మహా సిద్ధులను గూర్చి పెదవి కదల్పరాదు. అచ్చటి పర్వత గర్భగృహాలలోని బిలములు ప్రాణవంతములై మనుష్యులతో సంభాషించును. వీరికి తోడు మన యవనేశ్వరులు కూడ తంత్రవిద్యా సంప

న్నులు, జ్యోతిర్విద్యా పారంగతులు. అల్పములైన విషచికిత్స లను, తేలు, పాము, మారీ మంత్రములను, జ్వరరోగాది నివా రణములను నాడు మన బ్రహ్మచారుల కుపదేశింతురు. దానితో కోయలలోని పల్లెలలో ప్రజల నాకర్షింపవలెను. బ్రహ్మ వర్తపు విప్రులెరుగని ఉపాసన సంప్రదాయములను నేర్ప వలెను. వారికి ధ్యాన చిహ్నముగా కంకపక్షి ప్రతీక నిర్దేశింప బడినది. కంకపక్షి పీఠము ముందు స్తోత్రములు జరుపువారు శిఖా యజ్ఞోపవీతములను తొలగించుకొనవలెను. వేద సంప్ర దాయమున బహు దేవతా రాధనము, పశు మేధములు తావు చేసికొన్నవని నిషేధింపవలెను. మరియొక సూక్ష్మాంశమున్నది. ఈ బ్రహ్మవర్తపు ప్రభువులకు రాజధానీ నగర ముఖ్యుల పైననే గాని గ్రామవాసులపై శ్రద్ధ లేదు. అరణ్య పర్వత గ్రామములు క్రైస్తవ [illegible] ప్రభుత్వ మున్నట్లే తెలియదు. [illegible] కాదు; ప్రభుత్వములు వారందరు ఈ సృష్టిలో [illegible]. గ్రుడ్డి ప్రభుత్వము క్రింద దిక్కులేక వ్యాధులు పడుచున్న పర్వతారణ్య వాసులకు రోగ చికిత్స, యోగక్షేమము లరయుట, అన్నవస్త్రముల నిచ్చుటతో మనమీ భూమి నాక్రమింప వలెను. మరొక ముఖ్య విషయము, కడుపు కక్కుఱితి, సువర్ణములకై వెలితి పడుట బ్రహ్మవర్తము వారికి పుట్టుకతో [illegible] చుట, లంచముపట్టుట యీ భూమి రక్త[illegible] నున్నది. [illegible] నెరిగి అదనున వినియోగించు కొన్న[illegible]



వెన్నలో కత్తివలె చొచ్చుకొని పోవును. ఈ లోయ
సుఖహీనులకు సుఖబుద్ధి చేప్పుట, వారియందే ప్రసన్నత్వ
విరక్తి పుట్టించుట ముఖ్యము.

యమునాచార్యులు: గంగా యమునలు కలసినచోట
ద్వీప మున్నదట. అందు కృష్ణ ద్వైపాయను డనువాని
పము ఈ యుగమున వేదధర్మమునకు మూలపీఠమట!
మున్నదో తెలియదు. ఇంతవరకును మనవారు పరివేశి
సాధ్యము కాలేదు. దాని ప్రభావము మాత్రము బ్రహ్మ
మంతయు వ్యాపించి యున్నది. మరియొక కేంద్రము
గ్రామము. అది గుహాంతర్గృహాలలో దుర్భేద్యమని
న్నాము. ఈ రెండు పీఠములవారును నీలగిరులలో అగ
పీఠముతో సంబంధము గలవారని తెలియుచున్నది.
[illegible]ములలో నున్న ఈ వేదవిద్యాపీఠముల సమూహము [illegible]
[illegible] నీలగిరులను
[illegible] యమునలు [illegible]నుండియో [illegible]
గమనించి వచ్చిరి. అగస్త్యపీఠము వారందరును బృహ[illegible]
[illegible]లహాలును, కలహప్రియులు అని చెప్పుకొనుచున్నా
పీఠముల వారందరు విశ్వసించుచున్న మరియొక విచిత్ర
వ్రజగోపలము. అందు వారి దేవుడు పెరుగుచున్నాడను
కము సత్యము కాకున్నను, ఇన్ని విద్యాపీఠములకు ఆక
ర్షించుచుంది[illegible]. వ్యాసుడు వైదేశికుల మనుమ డని
వేదము యవనుల సొత్తు గనుక అత డభిమానించు చున్నా

యును ప్రచారము చేయవలెను. వారి దేవుడు అర్ధరాత్రియం దెచ్చటినుండియో కొని రాబడెనని చెప్పుకొందురు. యవనుల శిశువును తెచ్చి పెంచుచు కథలు కల్పించిరని మనము వ్యాప్తి చేయవలెను. సుబల మహారాజు బ్రహ్మావర్తమునకు చక్రవర్తి కావలెను.

శకుని : కేవలము విద్యా ప్రసంగముల వలన నిది సాధ్యపడదు. హిరణ్యధనుస్సు సమీకరణమున గిరిజనుల యుద్ధ శిక్షణము పరిపూర్తి కావలెను. వారు సైనికులుగా, దళములుగా, వ్యూహములుగా నేర్పడవలెను. గ్రామసీమల యందలి పాడిపంటలు, వస్తుసంపద వశపరచుకొనుసంతటి సువర్ణ మును మనము గుప్పింపవలెను. వాణిజ్య కేంద్రములలో గణ ముల నేర్పరచి, గ్రామ, పర్వత, నదీ తీరవాసులలో వస్తు విక్రయ [illegible] వ్యాపారములను పెంచవలెను. పాండురాజు రాజ్య మును ధృతరాష్ట్రుడు పాలించుచున్నాడు. పాండురాజునకు సంతతి కలుగదు. అయినను వారి భార్యలు బిడ్డలను కనిరి. వారు ఏ యవనుల సంతతియో కావచ్చును. లేదా కోయల సంతతి కావచ్చును. ధృతరాష్ట్రుని పుత్రునకు యువరాజ్య పట్టాభిషేకము జరుగు వేళకు అంతః కలహములు పుట్టక మానవు. అది మనకు మంచిది. కాని, హస్తిన మొదట భీష్ముని పట్టు. [illegible] కల్పించు కొనసంత ఉదాసీనుని చేయగలుగుట ధృతరాష్ట్రుని చేతిలో నున్నది. ఇన్ని యంశములను మదిపెట్టి

ఈ వ్యూహమును నిర్వహింపవలెను. అప్పుడు సుబల మహ
రాజు చక్రవర్తిత్వమునకు మరి విఘ్నముండదు.

సుబలుడు : జరాసంధు డున్నాడు గదా!

రక్తశర్మ : దానికి పరిహారము ప్రస్తుతము లేదు. వేచి
చూచుటయే పరిష్కారము.

4

నందుని యింటిముందర పెరటినుండి వీధిలోనికి గల ప్రవేశద్వారము తడక మూసి పెండెము బిగించి, "పోండు, పోండు! నేటినుండి మా పిల్లలు మీతో నాడుకొనుటకు వీధిలోనికి రారు. పశువులను తోలుకొని, బీళ్ళలో మేపుటకు వీరిని పంపము" అని కోకిలమ్మ గద్దించుచుండెను. తడిక కవ్వలివైపున వీధిలో గుమిగూడిన బాలకులు నవ్వుచు కేరింతలు కొట్టుచు, కోకిలమ్మను కవ్వించుచుండిరి. "ఓసి, పోవే, ముసలి నక్కా! దాసిమ్మట, దాసియకుంటట నీ యిష్టమేనా? మేము వచ్చిటి సుని రామకృష్ణులతో చెప్పెదము, వారే తెగలను తోలుకొని వచ్చెదరు. ఇక్కడ నీ పెత్తనమేమి?"

రోషముతో కోకిలమ్మ పెండెము తీసి, తడక తెరచి; కర్రపట్టుకొని కుర్రల వెంటపడెను. బాలురు నలుదిక్కులకు చెదరి పరుగు లెత్తుచు, కోతులు కొండముచ్చులవలె మొగములు పెట్టి వెక్కిరించుచుండిరి. ఇంతలో బలరామ కృష్ణులు లోపలినుండి తొంగిచూచి, పెరటిలోనికి వచ్చి, లేగదూడల పలుపులు విప్పిరి. లేగదూడలు తడకదారినుండి బాటలోనికి పరుగెత్తెను. కోకిలమ్మ కర్రత్రిప్పులకు బాలకు లెవ్వరు నంద

లేదు. "దొంగ పిల్లలు! ఈ పూట నా పిల్లలకు కనిపించినచో కాళ్లు విరుగగొట్టెదను." అని సణుగుచు ముసలిది పెరటిలోనికి ప్రవేశించి చూచెను. అచ్చట లేగలు లేవు. రామకృష్ణులు కనుపించలేదు. నాలుగు ప్రక్కలగా దడి వెంట మోకాళ్లు మోచేతులతో ప్రాకుచు నాయనమ్మ వెనుకగా వచ్చి, పులివలె, సింహము వలె అరచిరి. వెనుదిరిగి చూచునంతలో తడక దాటి వీధిలోనికి పరుగెత్తిరి. అప్పుడే దూరముగా ఆలమందల వెంట గంటలు పెట్టుచు గోపబాలురతో కలిసి కేరింతలు కొట్టుచు పరుగెత్తుతున్న రామకృష్ణులను చూచి, కోకిలమ్మ నివ్వెరపడి నడుముపై ఎడమచేయి వేసికొని నిలుచుండి పోయెను. రోహిణియును, యశోదయు– ఇంటిలో నుండి ఒకరు, దొడ్డివైపు నుండి ఒకరు పెరటిలోనికి వచ్చిరి. కోకిలమ్మను చూచి, "ఏమేవ్? వారి వెంట పరుగెత్తితివా? గ్రామములోని పిల్లలను ఏడిపించుచున్నారని గొల్లలు భయపడుచున్నారు. వీరిని పోనిచ్చుచున్నావని కోపించుచున్నదా!" అని ప్రశ్నించిరి.

"ఎవరు తరము? వీరు పట్టుటకు బ్రహ్మాదులకే తరము కాదు. వీరు పిల్లలా, పిడుగులా? ఇటు కనిపించి అటు మాయమై పోయిరి. పట్టుకొనుట కందువారు కారు." అని గొణుగుకొనుచు కోకిలమ్మ వెనుదిరిగి వచ్చెను.

పిల్లలతో, లేగలతో రామకృష్ణులు వెనుక ముందుగా మలుపుతిరిగిన బాటవెంట బీళ్లలోనికి మాయమైరి. లేగలను

బిళ్ళలోనికి వదలి, బాలకులు చెట్ల గుబురులలో పరుగులెత్తి దాగుకొనుచుండిరి. కోతికొమ్మచ్చులని చెట్టెక్కి దూకిరి. మధ్యాహ్నము దాటువరకు పరుగులు పెట్టి, ఉగ చెమటలు పట్టిన దేహములతో నొకరివెంట నొకరు చెరువులో దిగి స్నానములు చేసిరి. మట్టితో రొమ్ములు తోముకొని, స్నానములు పూర్తి చేసి, వస్త్రములు ధరించి, చెట్లక్రింద చేరిరి. మిగులపండిన జంబుపండొకటి చెట్టునుండి రాలెను. దానికొరకై కలియబడి, పదిమంది పెనగులాడిరి. ఆ దృశ్యమును చూచి కృష్ణుడు చెట్టెక్కి కొమ్మలను పట్టి ఊపెను. రాలుచున్న జంబుసంఘము కలబడి ఏరుకొని, ఎవరికివారు వేరుగా కూర్చుండి తినుచుండిరి. ఒక బాలుడు మాత్రము వారితో కలసి పెనగులాడక చెట్టుక్రింద కూర్చుండి, "నాకు కూడ నొక జంబుఫలము [illegible]." అని [illegible]. మిగిలిన బాలురు నవ్వుచు, "[illegible] [illegible] [illegible], [illegible]? నీ కర్మ [illegible]! [illegible], [illegible]." అని [illegible] [illegible] [illegible]. కృష్ణుడు [illegible], ఆ దృశ్యము చూచెను. ఆ బాలకుని [illegible] [illegible]గా గొనిపోయి మరికొంత జామచెట్టును సమీపించెను. దానిపై నొక కోతి తిరుగుచున్నది. అది వారిని చూచి, పండ్లికిలించి, నెత్తి గోకికొనెను. "నీకొక చిత్రము చూపింతును." అని చిరునవ్వుతో కృష్ణుడు, తన చేతనున్న జంబుపండుతో ఆ కోతిని కొట్టెను. పండు కోతికి తగిలి క్రిందపడెను. కోపముతో కోతి

గబగబా పండ్లు కోసి వారిమీదకు విసరెను. అన్ని పండ్లను తన కాసె కోకలో మూటకట్టి కృష్ణుడా బాలున కిచ్చెను. మిగిలిన బాలకులా దృశ్యమును చూచి తెల్లమొగములు పెట్టిరి.

కృష్ణుడు: చూచితిరా? ఆ చెట్టుమీద నున్నవాడు మీవంటివాడు కాక, చాల మంచివాడు. ఇంకొకరికి పెట్టిన వెనుక తాను తిన్నవాడే మనుష్యుడు. మీరందరును నిజమైన కోతులు. ఒకరికి పెట్టి తాను తిన్నచో దానిని ప్రసాద మందురు. పెట్టకుండ తిన్నచో కడుపు ఉబ్బి శూల పుట్టును. పూర్వమొక రాజకుమారుడును, వాని తమ్ములును సాటి బాలురకు పెట్టకుండ జామపండ్లు మెక్కిరట. తరువాత జన్మమున వారితండ్రి గుడ్డివాడై పుట్టెను. వారందరును మిగిలిన రాజకుమారులతో యుద్ధముచేసి చచ్చిపోయిరి. మా మునలిది మాకీ కథ చెప్పెను.”

కృష్ణుడీ కథ చెప్పుచుండగా బాలకు లందరికిని పొట్ట లుబ్బినవి. భరింపరాని కడుపునొప్పితో చెట్లక్రింద పొరలాడుచు నేడ్చుచుండిరి.

కృష్ణుడు: ఇంకెప్పుడును ఒకరికి పెట్టకుండ తినము అని కాత్యాయనీ దేవికి మ్రొక్కుకొనుడు. కడుపునొప్పి తగ్గిపోవును.

బాలకు లందరు బుద్ధిగా కాత్యాయనీదేవికి మ్రొక్కుకొనిరి. వెంటనే కడుపునొప్పి తగ్గినది. వారందరు మరల చెట్లక్రిందకు పోయిరి.

5

కార్తీక పూర్ణిమనాటి రాత్రి మొదటి జాము దాటిన తరువాత వ్రజ గ్రామములలోని పురుషులలో పెద్దలు, పిన్నలు కాత్యాయనీ దేవి ఆలయమున సమావేశము కావలెనను వార్త ఆ ముందునాడే అందరికందజేయబడెను. పూర్ణిమనాటి రాత్రి యొక్కొక్క గ్రామము నుండి గోపకు లందరు బారులు తీర్చి, చెరువుముందుగా బాటలో నడచి వచ్చుచుండిరి. అర్ధరాత్రి మగుసరికి గణములుగా ఆలయ ప్రాంగణమున జేరిరి. గర్గులు, ప్రవస్త్యలు సామవేద మంత్రములను పాడిరి. చందన కర్పూర ములతో, పలాశ పిప్పల సమిధలతో ఆజ్యహోమము జరిగెను. ఆలయ మంటపమున వ్రజబాలకులను హోమవేదిక చుట్టును బారులు తీర్చి కూర్చుండ బెట్టిరి. ఎల్లరును పద్మాసనాసీనులై నిమీలితలోచనులై యుండగా, కంఠ స్తోత్రి గర్గులు ప్రణవమును సుదీర్ఘ నాదముగా సాగించిరి. నాటినుండి గోపబాలురకు యోగ విద్యాభ్యాసము చేయించుటకై వారు సంకల్పించిరి. బాలురెల్లరు గురువు కంఠముతో కంఠములు కలిపిరి. క్రమ క్రమముగా నుచ్ఛారణ ఏక కంఠధ్వనియై వినవచ్చెను. బల రామకృష్ణులు కూడ ప్రణవ ప్రస్తారము చేసిరి.

కొన్ని క్షణములలో నెల్లరకు బాహ్యస్మృతితొలగిపోయెను. కడవలతో పాలు ప్రవహించుచున్నట్లు ప్రకాశించుచున్న పూర్ణిమా కౌముదులు హృదయాంతరాళముల నుండి ప్రకాశించుచు, ఆ నిమీలిత లోచనులకు అంతర్దృష్టిలో గోచరించెను. చూచుటకు వచ్చి కూర్చుండిన పురుషు లందరకును గూడ కన్నులు మూతబడి, బాహ్యస్మరణము తొలగినది. అంతర్లోకముల నుండి బహిర్గతమగుచున్న చంద్ర చంద్రికలు తరంగ ప్రవాహములవలె వెలువడి, తమనుండి అన్ని దిశలకు వ్యాపించెను. ఆ తరంగములలో వారి దేహములు పడవల వలె తేలి పోవుచున్నట్లనిపించెను.

ఆలయము నుండి వెలువడిన సమాహార చైతన్యము మంద మందముగా ప్రసరించుచు వ్రేపల్లె యందలి గృహముల లోనికి వ్యాపించెను. శయ్యలపై నిద్రించుచున్న గోపస్త్రీల కాక సంస్పర్శము కలిగెను. వారి చైతన్యము నిద్రాస్థితి నుండి వెలువడి, వివిధ స్వప్న ద్వారములలోనుండి దాటి, ఏదో లోకములలో ప్రవేశించెను. దేహములు శయ్యలపై నుండగా తాము లేచి, గోపికలు గాలిలో తేలుచు, గృహముల నుండి యీవలకు వచ్చిరి. పిల్ల తెమ్మెరలలో అలలు అలలుగా తేలుచున్న చేలాంచలములతో, సుందర వేణీబంధములతో, నందన పారిజాత కుసుమగుచ్ఛముల ఘుమఘుమలతో గోపకాంత లొకరి నొకరు చూచుకొని గుర్తించిరి. అందరును ఎవరికోసమో వెదకు చున్నారు. ఎవరికోసము వెదకుచుండిరో వారికి

వెలిగెను. వారి మనస్సులకు అతడి పేరు జ్ఞప్తికి వచ్చుట లేదు. రూప రేఖలు పొడకట్టుట లేదు. అతడెవరో తమముందు చిరునగవులతో చిందులు తొక్కుచు పరుగులెత్తు చున్నాడు. తాము మందగమనము మాని వేగముగా నీదుచున్నారు. హృదయములలో నుత్కంఠ యెక్కువైనది. గమనములలో వేగమెక్కువైనది. నదులు, పర్వతములు, మహారణ్యములు దాటి, అటునిటు తేలిపోవుచు ఆ బాలకుని సమీపించిరి. ఎవరికి వారుగా, వేరుగా ఆ పురుషుని దర్శించిరి. అతని ముఖకవళికల వైఖరి యొకమారు తమ భర్తలవలె నుండెను. తిరిగి చూడగా తమ బిడ్డలవలె నుండెను. మరల పరికింపగా అతని కన్నులు గోవుల కన్నులవలె నుండెను. ఇంకొకమారు తొంగి చూడగా అతని యాకృతి కాత్యాయనీ దేవి విగ్రహమువలె నుండెను. ఒక్కొక్కరు ఏకకాలమందు వేరువేరుగా వానిని సమీపించి చేతులు పట్టుకొని మండలాకృతిగా నర్తనము చేసిరి. అతడు వారిని బాహువులలోనికి గొని, గాఢ పరిష్వంగమున పొదివి, మాయమయ్యెను. హృదయములలో మారిపోని ఒక స్పర్శ వారికి కలిగెను. ఆ స్పర్శ చెదరలేదు. అది అనిర్వచనీయమైన సంతోషానుభవము కలిగించుచున్నది. హాయిని మెచ్చుటను కనుగొనక, స్మృతి సంస్కారముగా మిగిలిపోయెను. వెన్నెల యెక్కడో దాగున్నట్లు, అదే కిలకిలారవ ధ్వనులు తోచుచుండెను.

ఎట్లగను తిరిగి తమ గృహములు చేరుకొనిరి. గోవుల

లోపలనుండి కూడ నీలాకాశమను వెన్నెల కాయుచున్నది. అందు తమ నుండల నర్తనములు తెసుకన్న వేసగా రూపుకట్టి, దూరదూరముగా పోవుచున్నవి. అవి వెలుగులై అనంతకోటి సూర్యగోళములుగా గ్రహాములతో పరిభ్రమించు చున్నవి. తారక లనేక రూపములు కట్టుకొని, శిశువులై పరుగులెత్తు చున్నవి. శిశువులు పెరిగి బాలురై తమ యిండ్లలో ప్రవేశించు చున్నారు. శిఖి పింఛ లాంఛనముతో, కరకమలముల వేణు వుతో నొక బాలకుడు అంతర్గృహాములలోనికి జొరబడి, మిగిలిన వారిని రమ్మని పిలచుచుండెను. ఉట్లపై నున్న పాలు, పెరుగు, వెన్న బాలురకు పంచిపెట్టి, ముంతలను పగులగొట్టి పకపక నవ్వుచుండెను.

రెండవ జాము పూర్తి యగుసరికి ఆలయమున ప్రణవ గానము నిశ్శబ్దములో లీనమయ్యెను. అందరును కనులు తెరచి చూచిరి. అప్పటికే గాన మాపి కృష్ణ బలరాములు నిలబడి యుండిరి. ఇండ్లలో గోపాంగనలకు నిద్ర మెలకువ వచ్చినది. ఇంకను కొన్ని క్షణము లొడలు తెలిసినట్లు లేదు. లేచి తూలుచు మెల్లగా తడువుకొనుచు, దీపపు వెలుతురులలో అంతర్గృహాములలోనికి పోయి చూచిరి. చిక్కములపై నున్న పిడతలు, దుత్తలు, ముంతలు ముక్కలై క్రిందపడి యుండెను. ఎవరో త్రాగి బ్రద్దలుకొట్టి పోయినట్లు స్పష్టమగు చున్నది. నేలపై నొక పిల్లవాని పాదద్వంద్వము తడి ముద్రలుండెను. అందు శంఖ చక్ర చిహ్నములు! వాం రాశ్చర్యముతో, మాన

ముతో కరకమల నిహిత కపోలలై కూర్చుండి ఆలోచించు
చుండిరి. భర్తలు వచ్చి తలుపు తట్టిరి. దంపతు లొకరి నొకరు
ప్రశ్నించుకొనిరి. ఎవరికిని ఏమియు బోధపడలేదు. ఆలయమున
నేమైనదో భర్తలు చెప్పలేకపోయిరి. ఇండ్లలో నేమైనదో
భార్యలు వివరింపలేక పోయిరి. గోపాంగనల మూర్తులు వెన్న,
పెరుగు వాసన గొట్టుచున్నవి. కొన్ని లిప్తలలో భర్తలు
ఆశ్చర్య సందేహములతో, "ఈ వయస్సున నివి యేమి
వైఖరులు?" అని వితర్కము చేసిరి. భర్తల మీసములకు
వెన్న యంటియుండెను. "వయస్సు మీరుచున్న కొలదియు
చిన్నతన మెక్కువగుచున్నది!" అని భార్యలు మందలించిరి.

బ్రాహ్మీముహూర్త వేళకు మిగిలిన వ్రజగ్రామముల
వారు తమ గ్రామములు చేరుకొని, తలుపులు తట్టిరి. భార్యలు
తలుపులు తెరచి, భర్తలను లోని కాహ్వానించి చూడగా,
వారి చేతులకు వెన్న కుదపలంటి యున్నవి. నేరుగా భార్యలు
అంతర్గృహములకు పోయి పరికింపగా వెన్న లేదు! కుండలు
భిన్నములై యుండెను. భార్యలు ద్వారము తలుపులను తడవి
చూచిరి. భద్రముగా గడియలు బిగించి యుండుట గమనించి
నిర్ఘాంతపోయిరి. "తలుపులు బిగించి యుండగా దొంగపోకలు
చేయుట ఎప్పటినుండి నేర్చుకొంటిరి? భోజనవేళకు మీరడుగ
కయే నిత్యము వెన్న పెట్టుచున్నాను గదా! ఇదేమి వక్రబుద్ధి?"
అని మందలించిరి. భర్తలాశ్చర్యపడి, భార్యల మొగములు

తేరిచూడగా, వారి బుగ్గలపై పెరుగు కుదప లుండెను. "మీ యమ్మ మీగడ తినుటకు దొంగతన మేల? పేరు లేకుండ నిశీథ వేళల దొంగ తిండ్ల నభ్యాసము చేయుచుండుట యేమి వైపరీత్యము?" అని చిరునవ్వులతో నెత్తి పొడిచిరి. శతగోపుడును, మాధవియు నొకరి నొకరు మందలించి కొనుచు, సుఖ నిద్రలో నున్న రాధ మొగము చూచిరి. ఆమె పయ్యెద యంతయు చిక్కని పెరుగుతో తడిసియుండెను. పుత్రికను నిద్రలేపి మాధవి, "నీ కిదియేమి కోరిక? ఎన్న పెరుగ వే? ఎందుల కిట్లు చేసితివి?" అని ప్రశ్నించెను.

రాధ : మీ రెందులకో నేను సందులకే! నేను నిద్రలో వ్రేపల్లె పోయితిని? బాలకృష్ణుడు పిల్లలకు వెన్న పెరుగులు పంచిపెట్టు చుండెను. వారితో చేరి నేనును దోసిళ్ళతో గ్రోలితిని.

ఇట్లనుచు తడిసిన పయ్యెదపై పెరుగుండుట చూచుకొని ఆశ్చర్యపడెను. "బాగున్నది. ఇక రేపటినుండి మన యింట్లో పాలు, పెరుగు, వెన్నలు మనవి కావు. ఇదియొక చిత్రమైన లీల! ఇదివర కెప్పుడో చిన్నకాలమున ఈ లీలలో చాలాగొప్ప విహారములు చేసి నట్లువినుచున్నాము." అని ఏమేమో పలుకు చుండెను. మాధవి శతగోపులు శ్రద్ధాభక్తులతో వినుచుండిరి. కాని యేమియు బోధపడలేదు. ఇంతలో తూరుపు తెల్లవారినది.

6

నాటినుండి ప్రతి దినము రాత్రి మూడవ జామున గోప బాలురు కాత్యాయనీదేవి గుడిలో యోగాభ్యాసము మరగిరి. అది వారికి చాల రుచికరముగా నుండెను. భౌతికముగా పాలు, పెరుగు, వెన్న తిన్నచో మొగము మొత్తును. ఈ దొంగ తిండిలో మొగము మొత్తుట లేదు. ప్రతి రాత్రియునను గేహములలోని గోపికలకు, గోపకులకు మూతులపై వెన్నమీగడల గురుతులు మిగులుచుండెను. ఒకటి రెండు దినములలోపున భార్యాభర్తలు కలహించుకొనుట ఆరంభించిరి. "నేను నిద్రలో నుండగా నీవు తిని, నా నూతికి పూయుచున్నావు. లేకున్నచో తలుపులు గడియలు బిగించి యుండగా లోపలికి రాగలవా రెవ్వరు?" అని ఒకరి నొకరు ఆరోపించుకొనుట ప్రారంభించిరి. దొంగనిద్రలో కన్నులుమూసి యొకరి నొకరు కనిపెట్టి పట్టు కొనుటకు యత్నించిరి. ప్రతి దినము రెండవ జాము దాటు చుండగా తమకు తెలియకుండగనే గాఢనిద్ర ఆవేశించును. తామే నిద్రించితి మనియు, రెండవవారు మేల్కొని ఇట్టి పని చేయుచున్నారనియు, ఒకరి నొకరు సందేహించుకొనుచుండిరి.

యోగాభ్యాస మారంభించిన నాటినుండియు పగటి వేళల కృష్ణుని చూచిన వారికి విచిత్రమైన మానసిక పరిణామ

నులు కలుగుచుండెను. అది మోహమో, నిద్రయో, స్వప్నమో తెలియదు. బాటవెంట నడచుచున్న కృష్ణుని చూచుచునే యున్నారు గాని, చూడలేక నిశ్చేష్టు లగు చున్నారు. "ఆ క్షణములలో మధురమైన అనుభూతి యేదియో తమకు కలిగినట్లు తరువాత తెలియుచున్నది. ఒక్కొక్కప్పుడు గోపకాంతలు ఒడలు తెలియక గృహములు వెలువడి, బాట వెంట కృష్ణునితో కొన్ని యడుగులు నడచిపోవుదురు. మరల తెలివి గలిగి, సిగ్గుపడి, వెనుకకు తిరిగి వత్తురు. అతడు బాలుడు గదా! సిగ్గెందులకు కలుగుచున్నదో తమకే బోధపడుట లేదు. ఒక్కొక్కమారు బాటలోనే కృష్ణు నెత్తుకొని ఆలింగనము చేసికొని, మరల దింపి, యొక్కొక్క గోపిక లజ్జతో ముడుచు కొని పోవును. భర్త చూచి, "ఏమి? నేననుకొంటివి కాబోలు!" అని హేళన చేయును. గోపికలే యేల? గోపకులు కూడ బాట లలో పరుగులెత్తి కృష్ణు నెత్తుకొని, పరవశులై ముద్దిడుకొని, దింపి, లజ్జతో కులుకుచు, వెనుక వెనుకకు నడచుచున్నారు.

భార్యలు చూచి, "ఏమి? ఈ మారు నేననుకొంటిరా?" అని వెగటాళి చేయుచున్నారు. ఇట్టి పోకబాలుంములకు జరుగుచున్నదో ఎవరికిని బోధపడదు. ఒక వ్యక్తినచో పోర లాటు. వెండవమారు అలవాటునకు కారణమేమి? ఇదియొక చిత్రమా, వ్యామోహమా? లేక మనస్సు చలించుచున్నదా? ఒకరికి చలింప వచ్చును గాని, అందరికిని చలించుట యెట్లు?

గోవులు శ్రీకృష్ణుని చూచినచో నిశ్చల దృష్టులతో

శిరస్సులు ముందునకు వంచి నిలబడును. గోవత్సములు పలుమారు బాలకృష్ణునకు దగ్గరగా వచ్చి రాచుకొని పోవును. మేతకు మందలను తోలుకొని పోవుచున్నపుడు మింట నెగురుచున్న పిట్టలు గమనము తగ్గించి, వాలుగా బాలకృష్ణుని భుజముల మీద నుండి యెగిరి పోవుచుండును.

ఒకనాటి సాయం సమయమున గోపాంగనలు చెఱువునకేగి స్నానములు చేసి, బిందెలతో నీరమును ముంచుకొనుచుండిరి. ఒక గోపకాంత చెఱువున మునిగి లేచి, ఉలిక్కిపడి కేకలు పెట్టెను. మిగిలినవారు ఆమె చుట్టును చేరి ఏమని యడుగగా, మునిగినపు డెవరో తన్ను గట్టిగా పట్టుకొనిరని వేగ నిశ్వాసములతో దిక్కులు చూచెను. ఇంకొకతె, "ఏమే, మృణాళినీ! ఒడలు స్రుక్కినదా?" అనుచునే "అమ్మ దెయ్యా!" అని కేకపెట్టి వెనుదిరిగి చూచెను. ఇంకొకతె, "ఎవరే!" అని నవ్వెను. "ఎవరో! వెనుక నుండి నన్ను కౌగలించుకొన్నట్లయ్యెను." అని వెనుకకు చూచుచు గిరగిర తిరిగెను. "నాకు కాలివ్రేళ్ళకన నో నీరు దివ్యము పెట్టినది." అని మృణాళిని విసుగబడి నవ్వెను. అందఱును చెఱువు మెట్లపై కూర్చుండి నలు దిక్కులు పరికించి, పాంశిలల కపోలలై విస్తుపోయిరి.

"ఈ నడుము తరచుగా నిట్టి యలికిడి సోకుచున్నది. బాలకృష్ణుని స్పర్శ అనుభవించిన నా దేహమునందు పలు తావులకు సోకుచున్నట్లగును." అని మరియొకతె,

"నాకును అదే విధముగా జరుగుచున్నది." అని యొంక చెలితో నొక రంగీకరించిది.

"నిన్నరాత్రి నాకొక కల! బాలకృష్ణుడు నా వక్షమున చిందులు త్రొక్కుచున్నాడు. కొంత తడవునకు మొలకున వచ్చినది. నేను గనుగొన్నాఁడు కనిపించినది."

"ఈ బాలకృష్ణ చేసిన ఇంద్రజాలము నేర్చెనా? ఆహా, మన కేడను లేకుండ అందరికి నిట్టి యనుభవములు కలుగుచున్నవి. ఈ యమున నతిని మిగిలిన బాలురులతో కలిసి రాసానాథ్యాస మారంభించెను. దాని కడుపు చల్లగా నెల్లరకు మేనులు పెరుగుచుండెను."

"ఏమి యోగమో, ఏమి లోకమో! రాసానాథ్యాస మును అతనివారి స్మరణమాత్రమున సంపాదించుచు. ఇది యేదో నూతన యోగము వలె నున్నది." అని యన్యస పలికెను.

ప్రేమవతి: యోగమాయయో, మాయయోగమో! ఈ స్పర్శ సుఖముగానే యున్నదిగాని, ఈ సుఖము భరింపరానిదిగా నున్నది. నిని కొండెక్కి మునుగొని చెలగాటమా? తన యోగము సంగతి తాను చూచుకొన్నచో సరిపోవును గదా!

సుకుమారి: ఇది ఇట్లే నాగనిచ్చినచో కాపురములు నిలువనున్నట్లు లేవు. ఎవరి పెనిమిటి వారికుండగా ఈ స్పర్శ లేమి? చెప్పకొనుటకు కూడ వీలు లేదాయె!

పద్మిని : చెప్పకొన్నచో నవ్వుదురా? నాడేమో నాలు గేండ్ల బాలుడు! మనకే పిచ్చెత్తె నందురు. ఉన్మాద వైద్యము లారంభింతురు. లేదా మదనుని నాలుగు తగిలింతురు. ఈ వింత లను మన మనసునే మరచిపోవుట మంచిది. లేనిపోని సందేహ ములు కలిగినచో త్రిప్పలు తప్పవు.

మృణాళిని : నా తెలివి తెల్లవారినది! నే నప్పుడే మా వారికి స్వప్నము వచ్చినట్లు చెప్పితిని.

కుమారి : ఇందు దాచుట కేమున్నది? మగవారు కూడ ఈ స్వప్నముల ననుభవించుచునే యున్నారుగదా! కొందరు దాపరికము లేక తమ భార్యలతో కూడ చెప్పిరి.

మల్లిక : ఇంతకును ఏ లోకమునకే మగవాడు కాబో లును! ఊరంతయు అతని పైనే పోవునట్లు!

మాలతి : నిన్న, తల్లిగా యశోదతో చెప్పిన ట్లుండును?

మృణాళిని : సందేహించితిమి! ఆమె మనలనే పిచ్చి కెక్కించును. మనకన్న తన పిచ్చి యున్నదని కాదా? లేక లేక ఇన్నాళ్ళ కింతటి యోగ్యవానిని కన్నది! ఏమి గొప్ప!

పద్మిని : గొప్ప కాకేమి? వాడు పుట్టినది మొదలు వాని యింటికి సంపదలు రాశిపోకలు చేయుచున్నవి. వాడు పూర్వ జన్మలో ఏ భూత వైద్యుడో యేమో!

కుమారి: భూత వైద్యుఁడో, అభూత వైద్యుఁడో! ఇంతకును యశోద వానిని కనలేదని పిల్లడి కైపోయినది గదా!

హైమవతి: అది కనకపోయినంత మాత్రమున మన కీ బాధలు తప్పిపోయినట్లే మాట్లాడుచున్నావు. ఇక వాని సంగతి చాలును. వానిని స్మరింపనే వలదు!

కృపాలతి: ఇది మాత్రము వానిని స్మరించుట కాదా? ఔనన్నను, కాదన్నను వాని స్మరణమే యగును. ఇది మనకు తప్పునది కాదు. మన మనస్సులు మన దగ్గర లేవు గదా! నలుగురము కూడినప్పుడెల్ల వాని ప్రసంగము వచ్చును. ప్రసంగముతో దానితో వాని యలికిడియే వచ్చును. చీకటి పడినది. ఇండ్లకు పోవుదము— లెండు!

అందరును లేచి నీళ్ళ బిందెలను చంకల కెత్తుకొనుచుండగా, "అమ్మయొయ్యో! కృష్ణుడు!" అని పద్మిని పెద్ద కేక పెట్టెను. కృష్ణుడు గోప బాలురతో కలిసి గోవుల మందను తోలుకొని యింటివైపు వచ్చుచుండెను. పెద్ద చప్పుడు విని అతడు ఓరకనుల చిరునవ్వుపై పెదవుల తొంగి చూచెను. గోప కాంతలు బెదరి వెనుకకు తిరిగి నిలబడిరి. అందరకును వీపులపై బాహుమూలములపై నెవరో గిలిగింతలు పెట్టినట్లయ్యెను. భుజముల మీదనుండి కంఠములకు చేతులు బిగించి వెనుకకు లాగుచున్నట్లుండెను. ఒడలు తెలియని స్థితిలో బిందెలు చంకల కెత్తుకొని, కృష్ణుని చూచుకొనుచు వారు మెల్లగా మెట్లెక్కిరి.

7

మార్గశీర్ష బహుళ చతుర్దశి నాటి సాయం సంధ్యలో గండకీ నదీ జలములు పలుచని పాయలై ప్రవహించుచున్నవి. ఎడనెడ చిన్న అండాకారములైన ఇసుక తిన్నెలపై గాలిపిల్లల పాదములెత్తిన అడుగు జాడలు చిత్రికారుని కుంచె గీతలలో సున్మీలితములైన త్రాచుల బొమ్మల కుబుసముల వలె నల్లమట్టి రేకలలోని సంజపోడలలో కనుపించుచుండెను. సాలగ్రామ శిలా ఖండముల నడుమనుండి గిలుకరింతలు చేయుచు పారుచున్న నదీ జలములపై జరఠ సంధ్యా తపములు పడి రక్తము పుక్కిలించి లాగుచున్నట్లుండెను. తీరమున నిష్పర్ణ తరువులు జడలు విరబోసికొనిన పిశాచములవలె గాలికి తలలూపుచుండెను. నాను వికటాట్టహాసముల ప్రతిధ్వనులవలె హోరుగాలి సవ్వడి వినిపించుచుండెను. నదీతీరమున గండశిలలపై పాదన్యాసము చేయుచు నొకడు మెల్లగా నుత్తరాభిముఖుడై నడచు చుండెను. కొన్ని క్రోశములనుండి వచ్చుచున్న అతనివెంట నొక గాడిద యున్నది. దాని వీపుపై సంచులలో దారి బత్తెము మున్నగు సామగ్రి.

వారిరువురును ఒక గ్రామ సమీపమున గల స్మశానపు సరిహద్దులలో గట్టెక్కి నదికి సమాంతరముగా నడచిరి. కొందరు

కేశి : కావచ్చును, కాకపోవచ్చును. వారు వెడలి పోవుటతో మీా జరాసంధుడు కోరలు తీసిన తా[illegible] యుండ వచ్చును. వాని కొలువునకై ఆశలు పెట్టుకొనుట మంచిది కాదు. సుబలుని యభిమానమున యవనులు విజృంభించుచున్నారు. భవిష్యద్బ్రహ్మావర్తము వారిదే. యుద్ధ మావశ్యక మైనను జంకను. తాము కూడ కొంచెము ఆలోచించుట మంచిది.

లోకాయతుడు : నీ వాలోచించితివి గదా! చాలును. నా సంగతి నీ కేల? నీవు కోరితివి గనుక నీకు కొన్ని ఇంద్రజాల విద్యలుపదేశింతును. నీవు వానిని యవనుల కోసమై విని యోగింపగాదు. అధర్వణ విద్యలు పరమ పవిత్రమైన కృశాశ్వ మహర్షి నుండి కౌశిక విశ్వామిత్రులకు సంక్రమించినవి. వంశక్రమాగతముగా చండకౌశికుల వారికి లభించినవి. వారినుండి నే నుపదేశ మందితిని. నేను కౌశిక గోత్రోద్భవుడనైన నేపాళ బ్రాహ్మణుడను. నీకు మాత్రము నీవు కోరిన విద్యలలో కొన్ని యిత్తును.

ఇట్లు పలికి లోకాయతుడు తన భుజమునకు తగిలించుకొనియున్న మాత్ర సంచిలోని ఆముదపు గింజ నొకదానిని తీసి నోట పెట్టుకొనెను. వెంటనే పులియై గర్జించి, అటు నిటు తిరిగెను. నిజస్వరూపము ధరించి మరియొక ఆముదపు గింజను చూపి నోట పెట్టుకొని, సింహమై గర్జించెను. ఇంకొక గింజతో

పెనుగ్గై సీంకరించెను. నిజ స్వరూపము ధరించి యిట్లనెను: "ఇప్పుడే అమావాస్య గడియలు ప్రవేశించినవి. మొదటి రహస్యము నుపదేశించుచున్నాను. ఏ జంతువునైన చంపి, శిరస్సు నరికి, దాని నోట నెత్రమట్టిని నింపి, ఆముదపు గింజనుంచి, స్మశానమున పాతిపెట్టవలెను. ఆముదపు చెట్టు మొలచును. దాని గింజలను నామహస్తమున ధరించి, అమావాస్యనాడు నగ్న దేహుడై స్త్రీ శవముపై నాసీనుడై, సూర్యోదయము వరకు మంత్రము జపింపవలెను. అట్టి యాముదపు గింజ నొకదానిని నోట ధరించి ఆ జంతువునకు మనస్సున మొక్కుకొన్నచో పితరులకు తానా జంతువువలె కనుపించును."

కేశి : అట్టి యాముదపు గింజలను తమరు నాకు ప్రసాదించినచో సిద్ధి సులభము గదా! గురువులకు శిష్య వాత్సల్యమున్నచో చాలును.

లోకాయతుడు : నే నన్నము తిని నీ మొగమున త్రేన్చినచో నీ యాకలి తీరునా?...నీవుపోయి, నగ్నుడవై గండకీ నదిలో స్నానము చేసి రమ్ము. మంత్రము నుపదేశింతును.

కేశి స్నానము చేసి వచ్చెను. వానిని పశ్చిమాభిముఖునిగా కూర్చుండబెట్టి, లోకాయతుడు వాని యెడమ చెవిలో మంత్రము నుపదేశించెను. గాడిద పెద్దగా ఓండ్రపెట్టెను. కేశికి మంత్రము తిన్నగా వినబడలేదు. అతడు మరల మంత్రము చెప్పుమని ప్రార్థించెను.

లోకాయతుడు : మూర్ఖుడా! గాడిద సూతలకే మనస్సు చెదరినచో మంత్రమునందు నిశ్చలత కలుగునా? ఒకమారు విని జపించిన వానికి మాత్రమే పిశాచ మంత్రములు పరిపూర్ణముగ సిద్ధించును. రెండవ మారు విని నేర్చిన వారు నిశ్చయముగా విపత్తు చెంది మరణింతురు. నీకీ విద్య ఫలించునుగాని, ఎప్పుడో యొకప్పుడు నీవు కోరిన జంతువు రూపమున నుండగా బలవన్మరణము సంభవించును.

లోకాయతుడు కేశికి మంత్రమును రెండవ మారు ఉపదేశించెను. సూర్యోదయము వరకును జపించి లేచిన కేశితో నిట్లనెను: "నీ సోదరుడు కంసుడు పూర్వము నన్నాశ్రయించెను. మహాభూతములను సృష్టించి శత్రుసంహారార్థమై యిచ్చితిని. ఏమి లాభము? వాడును నీవలెనే నిర్భాగ్యుడు. గురుదేవులు నిర్ణయించిన ముహూర్తమునకు గాలేక పోయెను. భూతముల నెంతవరకు వినియోగించుకొనెనో చెప్పలేము. ప్రకృతిలో నొక రహస్యమున్నది. నీతిలేనివానికి ఎన్ని విద్యలున్నను ఫలింపవు. శీలము మా తంత్రశాస్త్రమున బ్రహ్మాస్త్ర మనబడును. దాని యనుగ్రహము లేనిచో మిగిలిన వన్నియు లేనట్లే. నా నేర్పు విద్యలను నీవు వినియోగించుకొనుటకూడ దానిపైననే ఆధారపడి యున్నది".

8

ఆషాఢమాసపు అమావాస్య నాటి రాత్రి రెండవ జాముని స్మశానమునకు సమీపముగా లోకాయతు డొక మర్రి చెట్టుకింద నేకాంతముగా కూర్చుండి యాలోచించు చుండెను. లోతు లేని గండకీ నదీ ప్రవాహము గలగల మను శబ్దము చేయుచుండగా, ఏటి గాలులు చీకటులలో దేహమునకు వుండు వలె తాకుచుండెను. అతడొక కాషాయమును మాత్రి మథో వస్త్రముగా ధరించి కూర్చుండెను. ఊర్ధ్వకాయమును కప్పు కొనలేదు. చలిగాలికి మేను వడకుట లేదు. పులకలు దేరుట కూడ లేదు. కరగించిన బంగారుచాయ మేని కాంతులపై మంచు బిందువులు వర్షించి జారుచుండగా, పాదరసము చిందిం చుచున్న బంగారు విగ్రహము వలె నుండెను. నదీ ప్రవాహపు నడకలచే ప్రతిక్షిప్త బడుచు, కాలచక్రపు కదలికకు చుట్ట బడిన సంవత్సరముల పోగులతో కంటెగా నేర్పడిన శతాబ్దముల యజ్ఞోపవీతములు వీనుకొనుచున్న వేద సంహితా మంత్ర ముల సూత్రాలు పోగులు అతని మనస్సులో ఆవర్తిమునై బ్రహ్మ ముహూర్తముగా తలిలెను. తన జీవితమందలి మధ్యాహ్నమును కనుర ఎదుటకు ప్రతి బింబింప, బ్రహ్మాదులు ఘోషింపు చున్నట్లని పించెను. పూర్వము తనకు వేదవిద్య నేర్పిన నేపాళ గురువులు

సిద్ధిపొంది చాలకాలమైనది. బ్రహ్మచారిగా వేదాధ్యయనము
చేసి, ఆ గురువుల సమ్మతితోనే తంత్ర విద్యా తృష్ణతో చండ
కౌశికు నాశ్రయించెను. అధర్వణ మంత్రములకు ప్రయోగ
విధానములను మర్మము విప్పి చెప్పవలసి నపుడెల్ల, చండ
కౌశికుడు అడుగడుగున తన ప్రవర్తనమును గూర్చి శంకించెను.
వేదధర్మ రక్షణమును గూర్చి మరల నొకమారు నూరిపోసి
యొక్కొక్క మర్మము నుపదేశించెడివాడు. అతడు కూడ
సిద్ధి పొందెను. తన వజ్రకాయ సిద్ధికి, దీర్ఘాయువునకు గల
ప్రయోజన మెట్టిది? జరాసంధు నాశ్రయించు ధైర్యము నిశ్చ
యముగా తనకు లేదు. సామర్థ్యము కూడ లేదు. కంసుడు
క్షుద్రుడు. వాని సోదరుడు కేశి ఆశ్రయించు పెరిగినవాడే గాని,
ఆశ్రయింప దగినవాడు కాడు. వానికే గతిలేక యవనుల నాశ్ర
యించెను. ధృతరాష్ట్రుని కొలువు దీపములేని దివాణము.
సనాతన ధర్మ దృష్టి [illegible] చిక్కక, సుబలుని యభిమానమున
యవన ధర్మము హస్తినలో తిల తండుల న్యాయముగా
వర్తించుచున్నది. భీష్ముడు, విదురుడు మహనీయులేగాని,
ప్రశస్తులు కారు. పాండురాజు [illegible]ంచెను, సద్గుణ సంపన్ను
[illegible], [illegible]గాను చేసి శతశృంగమున కాల
[illegible] చేయు చున్నారు. వసుదేవుడు కారాబద్ధుడు. ఇక
[illegible] నెక్కడ? విజృంభ[illegible]
[illegible] సించు చున్నారు. నాడు భారత
[illegible] నా[illegible] సుసన్నిహితము.

తాంత్రిక శక్తులు గురుద్రోహముచే కాలక్రమమున ఆత్మనాశ
మునకు దారితీయును. అంతయు గాఢాంధకారముగా నున్నది.
బహ్మావర్తము భవిష్యత్తు కూడ ఈ గండకీ నదీ ప్రవాహము
వలె ఎగుడు దిగుడులుగా కనుపించు చున్నది. ఒక తెన్నున
పోవుట లేదు. అంగీకార మున్నను లేకున్నను, యవనుల
కొలువు నంగీకరించి, అందే గుప్తముగా వేద ధర్మమును బోధిం
చిన నెట్లుండును? కాని రక్తశర్మ మహా తాంత్రికుడు. అతని
అధికారమున తాను కొలువులో నున్నచో తన సంకల్పము
ఎట్లు సాగును? రక్తశర్మ యితరుల మనోగతులను గమనించు
శక్తులు కొంచెము గలవాడు. ఆ శక్తుల కొరకై యవన గురు
వులే అనుక్షణము అతనిని భజించుచున్నారు. రక్తశర్మ
మాత్రము ఆ శక్తులు వారి కందకుండ తనయందే భద్రపరచు
కొని, పదవి నలంకరించి మురిపించుచున్నాడు. తాను పోయి
కొలువున చేరినచో తన మనోగతులను గమనించి బంధింప
గలడు. ఇక వేదధర్మ పరిరక్షణ మెక్కడ? పోనీ స్వతంత్రముగా
దేశపర్యటనము చేసి శిష్య గణములను కల్పించుకొని ధర్మ
రక్షణను చేయవచ్చును గదా! కాని రాజాశ్రయము లేనిచో
అది సాధ్యము కాదేమో! కాదని చండ కౌశికులు కూడ
చెప్పియుండిరి. అంతేకాక, తాను వేదవిద్యా పారంగతుడై
నను, భూత తాంత్రికుడు గనుక, బాహాటముగా శిష్య లేర్ప
డరు. రహస్య శిష్యులు కూడ స్వార్థపరులై సబ్బము గడుపు
కొందురే గాని, గురువుల ఆదర్శములను అవలంబింపరు.

తాంత్రిక శక్తులపై ఆధారపడిన వారిలో పదివేలమంది కొకడు మాత్రమే ధర్మబద్ధుడై నిలబడగలడు. మిగిలినవారు వ్యక్తి ప్రాధాన్యమను క్షుద్ర బుద్ధికి బానిస లగుదురు. దానికిని, ధర్మమునకును, చుక్కెదురు. వేదమాత యగు గాయత్రిని నమ్ముకొన్నచో ఇహపరములు సిద్ధించునని, ఆయుర్విద్యలతో బాటు, యశోబలములు, సంఘప్రాధాన్యము సిద్ధించునని పూర్వగురువులు చెప్పిన మాటపై తనకు విశ్వాసము కుదుర లేదు. యవనుల కొలువు అయాచితముగా లభించినది. దాని నెంత హృదయ పూర్వకముగా నంగీకరించినను ఆత్మవంచన తప్పదు. సంకల్ప స్వాతంత్ర్యము లేని కొలువును ఆత్మవంచన లేకుండుట యెట్లు?


ఇట్లు పరి పరి విధముల నూహ లల్లుకొనుచుండగా, చీకటి నిశ్శబ్దపు పొరలను చీల్చుకొనుచు దూరమునుండి యొక గుర్రపు సకిలింపు వినవచ్చెను. స్మశానపు నిప్పు కణికల గ్రుడ్డి వెలుగులలో దూరమునుండి యొక పెద్ద గుర్రము పరుగెత్తు కొని వచ్చి, కాలు విదల్చుచు తల యాడించి, చెవులు నిక్కించి, తనయెదుట నిలబడెను. నిల్చున్నవాడు [illegible] మందస్మితము చేసి, లోకాయతుడు, "శభాష్! ఎంత సర్వాంగ సుందరముగా సాధించితివి!" అని ఆ గుర్రము మూపును నిమురుచు పై జీనుపట్టి లాగెను. దాని క్రిందనున్న ఆముదపు గింజ జారిపడెను. గుర్రము కేశిస్వామి ననుసరించి నిలిచెను.

లోకాయతుడు: ఎంత చక్కని గుర్రము రూపమును

ధరించినను, గాఢిదకూత పాణివినత్తుగా వేచి యున్నదని
మనవతను. గిరూరుకత్త్పై లుసుము.

కేశి : గురూత్తమా! నాకు కౌశిక మంత్రసిద్ధి కూడ
లభించినది. పరీక్షించు కొంటిని. బహుళ అష్టమినాటి రాత్రి
గ్రుడ్ల గూబను పట్టితిని. దాని కన్నుల రక్తముతో అంజనము
పట్టి పెట్టుకొంటిని. చీకటిలో తాళపత్రి గ్రంథములను చదువ
గలిగితిని. అక్షరపంక్తి బాగుగా కనిపించుచున్నది. శిలల
లోపలి పొరలు, వృక్షముల స్కంధముల లోపలి భాగములు,
దేహముల లోపలి సప్త ధాతువులు పొరలతో రంగులతో
కంటికి కనుపించుచున్నవి. నడచుచున్న భూమిలోపల నున్న
అస్థికలు, కల్యములు, గాలిలోవలె కనిపించుచున్నవి. ఇక నాకు
విషహార మంత్రములు, విషప్రయోగ మంత్రములు, విష
కీటక చికిత్స, శత్రువులపై పాములను, తేళ్ళను ప్రయోగించుట
నేర్పినచో చాలును. ఇంతమాత్రము విద్యలున్నచో నేనీ బ్రహ్మా
వర్తమున జయింపలేనిది లేదు.

దూరమునుండి నిశీథాకాశమున నొక చుక్కవంటి
ఎర్రని వెలుగు కనిపించెను. కన్నులు మిరుమిట్లు గొనెను. రాత్రి
పగలై వెలింగెను. సంభాషణ మాని యిద్దరును దానివంక
జూచుచుండిరి. అది పెద్దదియై, మహాజ్వాలా రూపమై తమ
శిరస్సుల మీదుగా గగనము నారోహించుచుండెను. కేశి గజ
గజ వణకి పోయెను.



లోకాయతుడు : నీవు జయింపలేనిది లేదంటివి? ఎన్ని మహా విద్యలు నేర్చినను పిరికివాడు జయింపడు. చూచితివా ఆ మహాజ్వాలలు! జ్వాలమాలాకులమైన యీ భూత వ మెల్లగా మనవైపున కాకర్షింప బడుచున్నది. దానికి కారణమ నీ భయమే! భయము ఆపదల నాకర్షించును. తాంత్రి విద్యలో సరప్రయుక్తములైన శక్తులు భయకారణముతో ఆకర్షింపబడి చంపును. నీచుడా! భయపడకుము! నేను నిశ్చిం డను గనుక ఇది మనమీదుగా దాటిపోవును.

మహా జ్వాలలతో దిక్కులు నిండి కందినట్లు ఎ బడెను. గండకీ నది, రాళ్ళ గుట్టలు, వృక్షములు, మంగలవ లోని లాజలు, కట్టెల మంటల వెలుగులో కనిపించినట్లు రూ ములు కట్టుకొన్నవి. ఆకాశ మార్గమున ఆ మంటల నడుమ నొక పెద్ద స్ఫులింగము గదవంటి యాకారముతో వారిపై నుం తాళప్రమాణ మెత్తున దాటిపోయెను. మంచుపొరలతో జిల్ల మని తాకుచున్న చలి యంతయు కొన్ని క్షణములు వేస మెండలోని సుడిగాలిగా మారి తేలిపోయెను. మరల చీకటుల క్రమ్మెను. లోకాయతుడు కొన్ని క్షణములు ధ్యానము కన్నులు మూసి, తెరచి యిట్లనెను. "ఇది 'గదాధరి' యను కృత్య. జరాసంధుడు దహోరాత్ర దీక్షలో మూడు సంవత్స ములు దీనిని సాధించెను. మొదటి ప్రయోగముగా సుబ విద్యాపీఠము నుద్దేశించి వాయవ్యమునకు ప్రయోగించెను వాని సంకల్పము ఫలవంత మయ్యెనా, ఇక యవన విద్యాపీ

ముండదు. అది యున్నచోట అర్ధ యోజనములోతున గుంట యేర్పడి, పరిసరములు దగ్ధమై, గుంటలోని నీటిలో కరగి పోవును. ఈ యవనుల భవితవ్య మెట్లున్నదో? యవనులు మిగి లిరా, జరాసంధుడు జంకినట్లే! యవనులు పోయిరా, చండ కౌశికులు జయించినట్లే! దీని పరిణామమునుబట్టి కాలపురుషుడు నా కర్తవ్యమును నిర్ణయించుగాక!

9

భాద్రపద పూర్ణిమనాటి సూర్యోదయ వేళకు గోప
కాంతలందరు చెరువులో స్నానముచేసి, పాలుబసల్పై తిమ్మ
ముగ్గులు ధరించి, చిత్రాంబర ధారిణులై నందుని యింటి
ముంగిలిలో సమకూడిరి. పెద్దగొంతులతో వాగ్వాదములు
జరుగుచుండెను. ఒక ప్రక్కను యశోదయు, రోహిణియు
నిలబడి యుండగా, కోకిలమ్మ అరచుచున్నది. ఇంకొక ప్రక్కను
గోపిక లందరును చేతులు త్రిప్పుచు గుప్పిళ్ళను [illegible] బొబ్బలు
పెట్టుచుండిరి. ఒక [illegible] నిరీక్షించుచున్నట్లు [illegible].
నందుడు [illegible] నిలబడి, [illegible] యిట్లనెను:
"[illegible]? [illegible] దేనికోసం [illegible] చుండిరో
ఒక్కరిద్దరు [illegible] కాదా? [illegible] తెలియకుండ [illegible]
[illegible] స్త్రీ[illegible] చెల్లును!"

అందరును కేకలు మానిరి. కోకిలమ్మ మాత్రము "ఓ
యప్పా! [illegible] వాడు మగవాడు! ఏమైనను గొంతు
నొక్కుకొనక నున్నది!" అని పలికెను.

నందుడు: సంతోషము. ఇప్పటికైన స్త్రీలందరు కల
హము మాని, ఏకాభిప్రాయమునకు వచ్చినట్లున్నది. ఈ మాస

లిడి చేరిన గ్రామములో శిశు జననములు, దెబ్బలాటలు ధారాళముగా సాగును.

కోకిలమ్మ: ఆమాటే అనవద్దంటిని. నీవు పుట్టినప్పుడు కూడ బొడ్డు కోసినది నేనే! నీకేమి తెలియును? అప్పుడు వ్రేలెడంత వాడవున్నావు. నీకు తెలిసిన లోకమెంత? ఇప్పుడింతవాడవై అరచుచున్నావు. కారణము లేకుండ ఆడువారుగాని, మగవారుగాని, మరెవ్వరుగాని అరచుకొనరు. తెల్లవారినది. ఇంటిమీదకు వచ్చి వారేమో అభాండములు వేయుచున్నారు. మనవాడసలే నోరు లేని పసివాడు. ఇల్లు విడిచిపోవుట ఏనాడైన చూచితిమా?

మ్మానాంగిని: అవునవును! ప్రతిదినము గోవులను తోలుకొని మా పిల్లలతో గలసి వీధివెంట పోవుట కూడ చూడలేదు. ఇన్ని యేండ్లువచ్చి, ఎందుల కబద్ధము లాడెదవు?

హైమావతి: ఔరా కృష్ణునితో కలసి తిరుగుచు, మా బిడ్డలుకూడ దొంగముచ్చులైనారు. పూర్వము వారు కూర్చుండుమనిన కూర్చుండెడివారు. పెరుగన్నము తినుమనిన తినువారు. ఇప్పుడొక్కడును మాట వినడు. తెల్లవారుసరికి ఒక్కొక్కడింట్లో వెన్న, పెరుగులు మెక్కి వినాయకులవలె బొజ్జలతో ప్రత్యక్షమగుచున్నారు. ఇక పెరుగన్నమునకు సందులేక, తినుమన్నచో నేడ్చెదరు, వెధవలు!

సుందరి: ఎవరి యిండ్లలో వారి పాలు పెరుగు రుచిం చుట [illegible]. తేరగా దొంగిలించిన పొరుగిండ్ల సొమ్ము [illegible]. ఇవి నారు మీ బిడ్డతో జేరి నేర్చుకొన్న విద్యలు కానా?

నందుడు: సరిపోయినది. వారి లోకము వారిది; మన లోకము మనది. చెవులకు కన్నములున్నను మాట చొరబడదు గదా!" అని నవ్వుకొనుచు గ్రామములోనికి సాగిపోయెను.

యశోద: చెప్పిన మాట వినిపించుకొనవేమి? మా బిడ్డలు [illegible] జేసి యాలయమునకు, గోవులతో బీళ్ళకు పోయినప్పుడు తప్ప [illegible] మొసగను. మా కన్నులతో నేను [illegible] చెప్పినను నమ్మరేమి?

[illegible]: ఆ మాటనే నేను మిమ్మడుగుచున్నాను. [illegible] చెప్పినచో మీరు నమ్మరేమి? [illegible] కొంటెపట్టుకొని మీ [illegible] ఇండ్లలో [illegible].

కోకలమ్మ: మీ యిండ్లకు తలుపులు లేవా? మీ కెవ్వరును కాపురము చేయుట లేదా?

పద్మిని: ఆ! లేదు! తలుపులు తెరచుకొని పండుకొను చున్నాను. ఇన్ని యేండ్లు వచ్చినను ఈ ముసలిదానికి పులుసు చావ లేదు.

సుకుమారి : పగిలించిన గడియలు పగిలించినట్లే యుండును. అంతర్గృహములలో పెరుగు, పాలు, వెన్న నిండుకొనును. ముంతలను, కుండలను పగులగొట్టి కూడ పోవుచున్నాడు. ఇదేమి బుద్ధియో! మమ్మడిగినచో నేము పెట్టమా!

కోకిలమ్మ : ఒకరిని అడుగుకొనవలసిన గతి మా బిడ్డ కేల? మావాడు మహారాజు! పాల సముద్రమున పవ్వళించిన శ్రీమన్నారాయణుడు. క్షీరము దొంగిలించువాడు కాడు. శాస్త్రము చెప్పినట్లున్నది!

హైమవతి : పోనీ ముసలమ్మా! నీవు నిలుచున్నట్లే సూటిగా మా యింటికి రమ్ము. పగిలిన కుండలు చూచి సంతోషింపవచ్చును.

కోకిలమ్మ : ఇదిగో, నీకు లక్షసార్లు చెప్పితిని. నన్ను ముసలమ్మ యని పిలువకుము. నాకున్న సత్తువ నీకా కుర్రసంకల కెక్కడిది? పచ్చుచేటలో యమ్మా, పసుపుచేటలో యబ్బా!- యన్నట్లు చేయిజార్చి దుత్తలను పగులగొట్టుకొని, పెనిమిటి బొబ్బలు పెట్టకుండ ఈ వేషములు వేయుచున్నావు. ఎవరికి తెలియదు, నీ సంగతి?

పద్మిని : దీని గోల దీనిది! వినిపించుకొనదు. ఇదిగో మరల రెట్టించుచున్నాను. వినబడినచో వినిపించుకో! మా కృష్ణుడు మా యిండ్లలో దూరి అర్ధరాత్రులందు కోతిమూక

లను చేర్చి, పాలు, పెరుగు, వెన్న దోపిడి చేయుచున్నాడు. నిద్రించుచున్నవారి మూతులకు పూసిపోవుచున్నాడు. ప్రతి దినము మావారు నన్నను మానించుచున్నారు.

కోకిలమ్మ : ఇన్నేండ్లు కాపురము చేసిన వెనుక మీ యాయన నిన్ను నుమానించుచున్నాడా ? ఏమి సంబడము ? మొదటినుండియే అతగాడికి నీ వాలకము తెలిసియుండును. లేని బుద్ధులు క్రొత్తగా రావు.

కుమారి : అబ్బబ్బా! పుట్టెత్తుమన్న, ఇది పూర్వోత్తర మెత్తుచున్నది.

కోకిలమ్మ : అవును మరి ! గంప కదిలించినచో సరి పోవునా ? పోయిన సారికోసము వాడికి పోగా క్రొత్త భాగ వతము బయటపడినదట ! తగుదునమ్మా యని క్రొత్తగనే ఇల్లు తోలిచ్చుకొని పచ్చిసందులకు తీసి శాస్తి జరిగినది. ఇంకను ఇండ్లలో అలుకుగల నడుము గుట్టుమట్లు పెట్టి పడక ముందే దయచేయుడు. ఎవరి పనులు వారు చూచుకొనుడు. మీతో నాదుర్వాసులకు మాకు తీరుబడి లేదు.

వారిట్లు కలహించుకొనుచుండగా, నందరిని ఒక్క మారెవ్వరో సింహనాదముతో గద్దించినట్లయినది. ఇంటిముందు బాటలో శంఖములు మ్రోగించుచున్న ధ్వని వినిపించెను. బల రామకృష్ణులు బాటలో సూత్రి కుప్పలు చేసి వానిపై కూర్చుండి,

పద్మాసనములో ప్రాణాయామము ప్రారంభించిరి. వారి పట్టును కూర్చుండి మిగిలిన బాలురు కూడ ప్రారంభించిరి. ఓంకార ధ్వని ఏక కంఠముగా వినవచ్చెను.

పద్మిని : ఓసి! సిరి మాయ యోగము ఆలయము వెలువడి పోయిన బడినది. ఇక సన్యాసికని బడిలోపల చోటిని యుండదు.

కుమారి: ఈ యోగాభ్యాసమే నన కొంపలు తీసినది.

కొన్ని క్షణములలో అందరును కన్నులు తెరచి యుండియే బడలు మరచిరి. నిలిచినవారు నిలిచినట్లు, నేలపై కూర్చున్నవారు కూర్చుండినట్లు బొమ్మలైరి. మగలుడను శిల్పి శిల్పము చేసిన ఆశ్చర్యమూర్తులవలె వివిధ భంగిమలలో నుండి పోయిరి. ఒక రాశ్చర్యముతో నిన్ను చూచుచుండిరి. ఇంకొక రేఖో స్మరింప ప్రయత్నమున్నట్లు కనుగనుమెత్తి ఎగిరెను. ఇంకొక తల తేచి బడలు పెట్టుక బింబము ప్రాస్యచుండెను. యశోద కన్నులలో నీ మెత్తని ద్రవ్యము కరగి గిరగిర తిరిగెను. భూమ్యాకాశముల నడిమి భాగమొక సన్మ్రాటమువలె పరిభ్రమించు మండల నర్తనము చేయుచుండెను. మహానదులు, పర్వతములు, అరణ్యములు, సముద్రములు, ప్రవాహములు కనిపించి మాయమగు చుండెను.

ఇంతలో నొక బాలుడు వచ్చి, "బాలకృష్ణుడు మన్ను తినుచున్నాడు. పలదన్న మాటక కన్పించు చున్నాడు." అని చెప్పి పారిపోయెను.

యశోద కన్నుల కేమియు వేసుగా కనిపించుట లేదు. ఇంటి ముంగిలి, అందున్నవారు, గోచరించు చున్నారుగాని, వేర్వేరుగా లేదు. రూపములు మాత్రము రేఖలుగా నున్నవి. వాని వెనుక, గాజుపలకలలోనుండివలె, నేకో బ్రహ్మాండ దృశ్యములు కనిపించి మాయమగుచుండెను... యశోద లేచి వీధిలోనికి నడచి వచ్చెనే గాని, తనకు దేహమున్నదో లేదో తెలియుట లేదు. నడచి వచ్చుచున్నట్లు భావన యొకటే స్ఫురించుచున్నది. కృష్ణు డిసుక దిబ్బపై కూర్చుండి, ముని వ్రేళ్ళతో నిసుక రేణువులను గ్రహించి నాలుకపై నుంచుకొని చప్పరించుచుండెను. అతని వెనుక గల ఇసుక రేణువులు కోటాను కోట్లు స్ఫటికమునుండి వలె వాని దేహమునుండి కనుపించు చున్నవి. ఆమె, "నోరు తెరువుము" అని గద్దించెను. గద్దించుట తనకే వినబడ లేదు. ఓంకారధ్వని అఖండమై వినిపించు చుండెను. మనస్సునకు మాత్రము తాను గద్దించినట్లు తెలిసెను. బాలకృష్ణుడు మందహాసముతో నోరు తెరచెను. నోటినిండ ఇసుక రేణువులు, దేహమునిండ ఇసుక రేణువులు, దేహము వెనుకనుండి కనిపించుచున్న రేణువులు! ఒక్కొక్కటి పెరిగి పెద్దదై బ్రహ్మాండ గోళములుగా పరిభ్రమించుచున్నవి. అందుండి అణువులు, పరమాణువు లుద్భవించి, సూర్యగోళములై కిరణ ములను వెదజల్లు చుండెను. ఒక్కొక్క సూర్యుని చుట్టును గ్రహములు తిరుగుచున్నవి. ఒక్కొక్క గ్రహముపై పరమాణు కోట్లు; ఒక్కొక్క పరమాణువే ఆకాశముగా వ్యాపించు

చుండెను. అందు వాయువు ఝంఝాప్రభంజనమై వీచుచున్నది. దాని నడుమ నొక మహాగోళము పరిభ్రమించెను. గోళమునకు దిగువ రెండు తెల్లని కోరలు. దానిక్రింద నల్లని ముట్టెతో వరాహరూపము. దానికి దిగువగా తారకలు గుత్తులై ప్రకాశించుచు శంఖచక్రములు రూపములు కట్టుకొనుచున్నవి. మహాగ్నిజ్వాలలు సమస్తము నావరించి ఎర్రనయ్యెను. నడుమ నొక స్తంభము రూపమైన అగ్నిబ్రద్దలయ్యెను. జ్వాలా సహస్రములు జూలుగా విదలించుచు నొక సింహము గర్జించెను. సింహ శిరస్సునకు దిగువగా చక్కని భుజములపై శంఖచక్ర ముద్రలుగా తారకలు మెరయుచున్నవి. ఒక మహాసముద్రము జ్వాలలను చల్లబరచెను. సముద్రముపై కెరటములు తారకల గుత్తులుగా తేలుచు కదలిపోవు చుండెను. కెరటములను నెట్టుకొని యొక మహామత్స్యము దుమికి యీదుచుండెను. దాని శిరమున నొక పెద్ద శృంగము. దానికి తగిలించిన త్రాడొకటి సుదూరముగా వెంటవచ్చుచున్న నావకు కట్టబడి యున్నది. నావలో ఏడుగురు గడ్డాలవారు! ఎనిమిదవ వాడు వారికేదో వివరించి చెప్పుచుండెను. ఏడుగురిలో నొకడు స్నానార్థమై నావ పట్టుకొని తేలాడుచు సముద్రమున మునిగెను. "లోపలకురా!" అనునొక పిలుపయ్యెను.

కోకిలమ్మ యశోదను చెట్టపట్టుకొని, "లోపలికిరా! ఏమమ్మా తెలివి తప్పినట్లు నిలబడితివి? నీవుకూడా లోపలికి రారా, నాయనమ్మా! నిన్ను చూచి అందరు పేరు పెట్టుమన్నారు. బిడ్డకు

నరదృష్టి యెక్కువైనది. నరుల దృష్టికి నల్లరాళ్ళు పగులున
దృష్టి తీసెదను, లోపలికి పద!" అని గద్దించుచు, ఒక చేతిత
కృష్ణుని, ఒక చేతితో యశోదను పట్టుకొని యింటిలోని
పోయెను. అందరకును క్రమముగా తెలువులు వచ్చినవి. పిల్ల
ప్రణవనాద మహాపి చెరువువైపుగా పరుగెత్తుచున్నారు. గోపిక
ఎవరికి వారు చీటుక్కుమనకుండ నిశ్శబ్దముగా నిండ్లకు బోయి

10

"మనకు యుగములు, ఈ భూగోళమునకు సంవత్సరములు. మన మహాయుగము భూదేవికి పది సంవత్సరముల కాలము. కలియుగ మొక సంవత్సరము. ద్వాపరము రెండు సంవత్సరములు. త్రేతాయుగము మూడు సంవత్సరములు. కృత యుగము నాలుగు సంవత్సరములు. ఈ పది సంవత్సరముల కాలము మొత్తమొక దశ. దశ యనగా పది. అందు నాలుగు యుగములు నంతర్దశలు. భూదేవికి డెబ్బదియొక్క సంవత్సరముల వయస్సొక మన్వంతరము. అనగా మనువున కాయుర్దాయము. అట్టి మన్వంతరములు పదునాలుగు. వాని విశేషములను పరాశర మహర్షి, వారి పుత్రుడు వేదవ్యాసుడు లోకమునకు వివరించి చెప్పిరి. వాని జాతక ఫలములను పురాణ సంహితలుగా ప్రసాదించిరి. అందు నరుల కథలు కూడ నిమిడి యుండును. కాని, పురాణము లనగా నరుల కథలు కావు."

"ఈ భూదేవి వయస్సునుబట్టి ఆమె దేహ నిర్మాణ సౌష్ఠవము, ధాతువుల పటుత్వము మారుచుండును. దాని ననుసరించి, కొంతకాలము నవ ఖండములుగా, కొంతకాలము సప్త ద్వీపములుగా, నామె శరీర భాగములు వర్ధిల్లినవి. ఆమె స్థూల శరీరమే మనము నిలబడిన భూగోళము. మిగిలిన సూక్ష్మ కార

గాది శరీరముచే కిన్నరము, కింపురుషము, భద్రాశ్వము మొదలగు వర్షములు. ఇవి ఈ పేర్లతో పురాణములలో వర్ణింపబడినవి. దీని పొందిక నుపదేశము పొందని వారికి పురాణములు కట్టుకథలు. కనుకనే నేడు కొందరు నైదేశికులు ఇతిహాస పురాణములను నరజాతి కథలుగా, గ్రంథకర్తల యూహా కల్పితములుగా వివరించుచున్నారు. అజ్ఞానముతో కొంత, దుర్బుద్ధితో కొంత, ఎవరికి తోచినట్లు వారు వ్యాఖ్యానించు చున్నారు. ఈ భూదేవి భరించుచున్న నరుల దేహములకును, భూదేవి దేహమునకును నిర్మాణ సామ్యము గల సంబంధ మున్నది. అది తల్లి, బిడ్డల సంబంధము వంటిది. సూర్యోదయ సూర్యాస్తమయములకు, అర్ధరాత్రి మధ్యాహ్నములకు గల నిర్మాణముతో నరుల దేహ నిర్మాణమునకు సంబంధ మున్నది. అది తండ్రి, బిడ్డల సంబంధము వంటిది."

మేఘ గంభీర కంఠధ్వనితో నిష్యంద్యమాణ మగుచున్న బ్రహ్మవిద్యా ప్రవచనమును వినుచు స్త్రీ పురుషులు కిట కిటలాడి నిలుచుండిరి. అందు పురుషు లాజానుబాహులు, ఉన్నతమైన దేహములు గలవారు, విల్లమ్ములు ధరించినవారు. నడుములకు బిగించిన కాసెకోకలలో చురకత్తులు. మోకాళ్ళపైకి తోలులు బిగించి కట్టిన నారచీరలు ధరించెలు. కొందరి శిరస్సులపై పువ్వులు, వాని కిరువ్రక్క తురాయిలు నలంకరించుకొనియున్నవి. ఇంద్ర ధనుస్సును పోల్చుకొని వచ్చుచున్న జలధారలవలె నెమలి కన్నుల గుత్తులు తురాయిలపై బిగించి కట్టబడియున్నవి.

స్త్రీలు వయస్సును మించిన దృఢ దేహములు గలిగి యుండిరి. రవికలు లేక చీరెలను భుజముల నిండుగా కప్పుకొని, నిలబడి వినుచున్నారు. నుదుట విశాలములైన సిందూర వర్తుల బింబములు, నిలువు సీమంతములు. భుజములపై వ్రేలాడుచు, అరటినార పోగులు ముడిపెట్టిన కేశబంధములు. కొందరు చెవులకు కొండగోగు పూలు ధరించి యున్నారు. కొందరి కొప్పులలో ఎఱ్ఱలొద్దుగ పూవులు, కొందరి కంఠములకు శంఖ పుష్పమాలికలు. మణి బంధములకు బిళ్ళ గన్నేరు దండలు. వారిలో ముసలివారు కూడ నల్లని దృఢమైన దేహములతో యువతులవలె నుండిరి. మొగముల మిసమిసలు వయస్సును మోసగించుచున్నవి. తమముందు నిలుచున్న బిడ్డల శిరస్సులపై దక్షిణ హస్తము లుంచి, వారు నిలబడి వినుచున్నారు.

ఇంతలో వారి చుట్టునున్న శతశృంగ పర్వతముల లోయలలోనుండి రుద్రసూక్తములు, విష్ణుసూక్తములు గాలి వాలున వ్యక్తావ్యక్తములుగా వినవచ్చెను. ప్రవచనము చేయుచున్న పాండురాజు నిశ్శబ్దముగా నిలబడెను. జబ్బలపై కండలు హ్రస్వములై ఉల్బణములు కాగా, పూర్వాభిముఖుడై నమస్కరించెను. వేదఘోషలు వినిపించుచున్నంత తడవును స్త్రీ పురుషులు, బాలబాలికలు నమస్కార ముద్రలతో నిలబడిరి. బాలకులతో కూడి, నిలబడి, ఆరేండ్ల యుధిష్ఠిరుడు, అయిదేండ్ల భీముడు, నాలుగేండ్ల అర్జునుడు, మూడేండ్ల నకులుడు కూడ

నమస్కరించిరి. మాద్రి మూడేండ్ల సహదేవుని ఒడిలో కూర్చుండ బెట్టుకొని, కోయల, చెంచుల, స్త్రీల గుంపులో మాద్రి యున్నది. పాండురాజునకు వెనుక, పూర్వాభిముఖమైన పర్ణ కుటీరము ముంగిలిలో కుంతి నిలబడియున్నది. వేదఘోషలు పరిసమాప్తమగు నంతలో తూరుపు కొండల వెనుకగా దిగువ నుండి భాస్కరు డాకాశము నారోహించి, మంచు కొండల శిఖరములపై తన కిరణములతో పూలగుత్తులు పూయించెను.

పాండురాజు : సూర్యుని కెదురుగా నిలబడి నమస్క రించినచో నెదుట నున్నది తూర్పు దిక్కు. దాని కధిపతి ఇంద్రుడు. దానికి కుడివైపున నున్నది ఆగ్నేయము. దాని కధిపతి యగ్ని. కుడిచేతివైపున దక్షిణము. దాని కధిపతి యముడు. దక్షిణ హస్తముతో గురువు శిష్యులను యమిం చును. పాలకుడు పాలితులను నియమించును. దక్షిణమునకు ప్రక్క నున్నది నైఋతి. దానికి అధిపతి నిరృతి. అతడు రాక్షసు డనబడును. నరదేహములలో మూత్రపురీష ద్వార ముల నతడు రక్షించుకొనును. వేదములో నిరృతి యనగా నిర్వర్తించుట యని అర్థము. ఆ దిక్కునకు ప్రక్క, మన వీపున కెదురుగా నుండునది పశ్చిమము. దాని కధిపతి వరుణుడు. దాని ప్రక్కనున్న దిక్కు వాయువ్యము. దాని కధిపతి వాయువు. ఎడమ భుజమున కెదురుగా ఉత్తర దిక్కు. దాని కధిపతి కుబేరుడు. దాని ప్రక్కనున్నది ఈశాన్యము. దాని కధిపతి ఈశానుడు. ఏ దేశమందైనను ఏ ద్వీపమందైనను ఈ ఎనిమిది

మంది దేవతలు నరుల మంచి చెడ్డలను కాల స్వరూపులై గమ
నించుచుందురు. బ్రహ్మావర్తము వారికి నిర్ ఋతి, ఈశానుడు
అనువారు చిత్రగుప్తులు. దుష్కర్మ ఫలితములను అనుభవింప
జేయుదురు. వేదధర్మమునుండి ఈ ప్రజలు వేరైనపుడెల్ల
వాయవ్య దిశనుండి దుష్టశక్తులు యవన, బర్బర, రోమకాదుల
రూపమున ప్రవేశముచేసి, విపత్తు కలిగింతురు. పశ్చాత్తాపము
కలిగి ధర్మోన్ముఖులైనపుడెల్ల ఈశాన్య దిశనుండి బోద్ధలైన
ద్రష్టలు వచ్చి ప్రబోధము కలిగింతురు. అధర్మము హద్దులు
మీరినప్పుడు ఈశాన్యముకూడ మ్లేచ్ఛాక్రాంతమగును. అట్టి
శతాబ్దములలో బ్రహ్మావర్తము వారిని మహాపదలెదుర్కొనును.

భూదేవి వయస్సు ననుసరించి, నరజాతి జవసత్వములు,
ఆరోగ్యము, తెలివితేటలు మారుచుండును. ఇప్పటికి మన
భూదేవికి యవ్వనదశలు దాటిపోయిన వని, వార్ధకచ్ఛాయలు
పైకబోవుచున్న వని పరాశరులు నిర్దేశించిరి. దానికి సూచనలు
కనబడుచున్నవి. సుబలుని యల్లుడు బ్రహ్మావర్తమునకు ప్రభు
వగుట వలన ధర్మవ్యతిరేకచ్ఛాయ రాహువువలె గట్టి
పట్టు పట్టినది. యవన విద్యాపీఠమును దగ్ధము చేయుటకై
జరాసంధుడు తపస్సు చేసి, అభిచార క్రియాకలాపములను
సాంగోపాంగముగా నిర్వర్తించి, గదాధరి యను కృత్యను
ప్రయోగించెను. అది అతని సంస్కారవశమున గురితప్పి యొక
పర్వతమును బ్రద్దలు కొట్టినది. ఆరు దిక్కులలో మండలాకార
ముగా పర్వతములున్న విశాలమైన లోయలో యవనుల విద్యా

పీఠ మున్నది. మిగిలిన రెండు దిక్కులను కలిపి పెట్టని గోడవలె రక్షించుచున్న పర్వత పంక్తిని గదాధరి బ్రజ్జలు కొట్టుటచే విద్యాపీఠమున కెనిమిది దిక్కులయం దెనిమిది పర్వతములతో అష్టదళ పద్మాకారమైన యంత్రి మేర్పడినది. యవనుల శిక్షణ మున పెడదారులు పట్టుచున్న కోయలకు, చెంచులకు తమ పూర్వయుగముల వృత్తాంతము తెలియదు. ఆదిలో తపస్సు చేసి సనాతన ధర్మమును నిలిపిన ఋషులు వైవస్వత మనువు నకు ప్రథమ శిష్యులుగా నుపనీతులైరి. వారి సంతతి వారే మీరందరును! మీ పూర్వులు జితేంద్రియులై నిష్కాములై జీవితములు గడపిరి. నేటికిని ఆ ధర్మములు మీ రక్తములో నున్నవి. మీ గూడెములలో గల రక్తపరిశుద్ధి ఇంకెచ్చటను లేదు. స్త్రీపురుషులు తప్పు చేసినచో మీ వారేమి చేయుదురు?

"కొండ కొమ్మెక్కించి నెట్టుదురు. ఇది వంశాచారము" అని యొక కొండదొర పలికెను.

పాండురాజు: అట్టి మీ జాతికి యవనులు పెదలు పట్టించు చున్నారు. మీరు అనాగరికులని, ఆటవికులని, వారే మొదట ప్రచారము చేసిరి. కొంతకాలమునకు వెనుకబడిన జాతులని మీకు పేరు పెట్టిరి. మీ కన్యాయము జరుగుచున్నదని నమ్మించిరి. మీ రాజు హిరణ్యధన్వుడు నమ్మెను.

"వానిని మా రాజు అన్నచో మేము సహింపము." అని యొక దొర పిడికిలి బిగించి పెద్దగా రంకె పెట్టెను.

పాండురాజు : మీ కులదైవ మెవరు ?

ద్వార : ఆంజనేయులవారు.

పాండురాజు: రఘురాము డవతారము చాలించిన వెనుక ఆంజనేయుడు హిమాలయములలో నుండెను. రామ నామ ముచ్చరించుచు నాద స్వరూపుడై మారుత దేహముతో వ్యాపించెను. అతడు మీ జాతికి సేవాధర్మము నేర్పెను. నర రూప నారాయణుని సేవించుకొను పవిత్ర జీవిత ముపదేశించెను. తన బలమును, సామర్థ్యమును మీ దేహముల యందు ప్రతిష్ఠించెను. ఇప్పటి విపత్తు తొలగుటకు మీరు చేతులు కలుపవలెను. ఒక్కొక్క గూడెమునకు నడిబొడ్డులో ఆంజనేయ పతాకమును ప్రతిష్ఠింపుడు. దానికి దిగువ రామ కుటీరములను స్థాపించుకొనుడు. అనుదినము సీతారాములను సేవింపుడు. మీ నాయకుని దైవము రఘురాముడు నేడు మరల నవతరించెను. వ్రజగ్రామమున కృష్ణుడను పేరుతో పెరుగుచున్నాడు. అతడు మన ధర్మమును రక్షింప గలడు. వాని దర్శనమునకై వేచి యుండుడు. రాముని నెంత నిరంతరముగా భజింతురో అంత సత్వరముగా కృష్ణుడు హిమాలయములకు వచ్చును.

ద్వార : నీవే మాకిపుడు రాజువు. నీ యడుగు జాడలలో మమ్ము నడిపింపుము. మాకు సైన్య శిక్షణము నిప్పించినచో వాయువ్యదిశలోని కొండరాజుల సేనలను చీల్చి రక్తము త్రాగెదము.

పాండురాజు : మన వారిని మనము చంపి రక్తము త్రాగరాదు. వైదేశికుల క్షతలను గ్రహించిన చాలును. మీ మీ సామ్రాజ్యములలో ఆచరణ చూపుటతో ధర్మము నిలబడును గాని, యుద్ధములతో నిలబడదు. ఆవశ్యకమైనచో కృష్ణుడు పెద్దవాడై దాని విషయము నిర్ణయించును.

11

వంటశాలకు నుత్తరముగా నున్న పర్ణకుటీరమున చుట్టు
కుదుళ్ళపై వరుసగా ఏడు కుండలు కుడ్యమునకు ప్రక్కగా
సమర్చి యున్నవి. కుండలలో గట్టిగా తోడుకొని, కదలకున్న
గడ్డ పెరుగుమీది మీగడపొర చైత్రపూర్ణిమా చంద్ర
బింబము వలె ముచ్చట గొలుపుచున్నది. అందొక కడవలో
కవ్వము దింపి, కొయ్యగుంజకు కట్టిన త్రాళ్ళలో దూర్చి,
యశోద చల్ల చేయుచుండెను. సమీపమున దొడ్డి గుమ్మముపై
కృష్ణుడు, వెలుపలి యరుగుపై బలరాముడు కూర్చుండిరి.
కృష్ణుడు తన మెడలోని సన్నని బంగారు గొలుసున నగిషీ చేయ
బడిన పతకము నడుమ తాపిన పెద్ద వజ్రము వంక చూచుచు,
వ్రేళ్ళతో నటు నిటు త్రిప్పుచుండెను. సూర్యరశ్మి పడి పొర
లుగా విచ్చుకొనుచున్న ఇంద్ర ధనుస్సుల శోభలు వజ్రము
నందు మండలాకృతిగా నర్తనము చేయుచు, కనిపించి మాయ
మగుచున్నవి. ఆ వజ్రపు టంచులలో ప్రతిబింబించిన యశోద
ముఖము వేల వేల యశోదలుగా కనుపించుచుండెను. సూక్ష్మ
రూపులైన యశోదలు చల్ల చేయుట చూచి, కృష్ణుడు పక
పక నవ్వెను.

యశోద: ఏమిరా, నవ్వుచుంటివి?

కృష్ణుడు : నిన్ను జూచి నవ్వుచుంటిని.

యశోద : హారములో నేను కనబడుచున్నానా? ధైర్య వంతుడవు. ప్రతి దినము మాయింటికి దెబ్బలాడ వచ్చిన గోపాంగనలను జూచినపుడు నవ్వరాదా? వారు వచ్చినపుడు నా వెనుక నక్కెదవు. నన్ను జూచినచో నవ్వరాదా మరి?

సల్లాపము లాడుచు యశోద చల్ల చేయుట నిలిపి, నడవ లోనికి పోయెను. కృష్ణుడు హారమణి లోనికి చూచుచు, తన రెండవ చేతి వ్రేళ్ళు కదలించుచుండెను. కొన్నివేల కరాంగుళులు కనుపించినవి. హారములోనికి చూచుచునే గుమ్మముపై కూర్చుండి కాలు పైకెత్తెను. కొన్ని వేల పాదములు కనిపించినవి. ఒక కొన్నివేల పాదములు కదలినవి. విసుసుగా కదలినవి. వేల పాదములు వేనవేలు క్షీరభాండముల నొక్కమారుగా తన్నినవి. భాండము లన్నియు బ్రద్దలై మజ్జిగ వరదలై పాల సముద్రమువలె ముంచెత్తినది. దాని వెనుక వేనవేలు యశోదలు కోపములో కొట్ట వచ్చిరి. కృష్ణుడు చెంగున లేచి నిలబడెను. కోపమున నోట మాట రాక, యశోద కృష్ణుని పట్టుకొనుటకు రెండంగలలో వాని మీది కురికెను. కృష్ణుడు గొడ్డి యడుగు మీదకు తప్పుకొని, అరుగుపై నుండి క్రిందకు దూకెను. యశోద మెట్లు దిగి వచ్చుసరికి ఇంటి ప్రక్కగా పరుగెత్తి, ముంగిలి లోనికి వచ్చెను.

“నేను నీ సంగతి తేల్చెదను.” అని బుసలు కొట్టుచు యశోద ముంగిలి లోనికి వచ్చినది. కృష్ణుడు కనుపింప లేదు.

కోకిలమ్మ పెరటి పెండెము తీసి లోపల ప్రవేశించి మరల పెండెము బిగించి, ఆమెను చూచి, "ఏమిటే హడావిడి?" అని సాగదీసెను.

"నీ కనవసరము. నీవు లోపలికి పో!" అని కోకిలమ్మ చేతిలో నున్న కవ్వపు త్రాడు లాగికొని యశోద ఆ పెరటిలో నున్న గోధుమ పురుల చుట్టును తిరిగెను. కృష్ణుడు నక్కి, మోకాళ్ళు మోచేతులతో సమమాత్రమైన వేగమున గోధుమ పురి చుట్టును ప్రాకెను. యశోద అప్రదక్షిణముగా తిరిగి వచ్చెను. కృష్ణుడామెను చూచి, గుప్పున లేచి నిలబడెను. పారి పోబోయెను. యశోద "నిలు!" అని గద్దించి జబ్బ పట్టుకొన బోయెను. కృష్ణుడు త్రోచుకొని వెనుకకు దూసికొనెను. ఆమెకు వాని చిటికెన వ్రేలు చిక్కిపోయెను. గట్టిగా పట్టుకొని, వాని దండ గుప్పిట చిక్కించుకొని ఇంటిలోనికి ఈడ్చుకొని పోయెను. బాలుడు వినయముతో దాసముగా నిలబడెను. "నీ నక్క వినయము నాకు తెలియునులే! ప్రేలడు లేవు! అల్లరి కంతు లేదు! కొట్టుటకు వీలు లేదు. ఏమైన అంటినో, ఈ ముసలిది నన్ను సరికె ముక్కలు చేయును. నన్నొక చోట కట్టిపడవైచినచో సరిపోవును." అని గద్దించుచు ఆమె బాలుని చేత నమస్కార ముద్ర పట్టించి, త్రాడు బిగించెను. ముడి పెట్టుటకు త్రాడు చాలలేదు. వానినొక చేతితో పట్టుకొని యీడ్చుకొని పోవుచు, రెండవ చేతితో దండెముపై గల నారిదొక త్రాటిని లాగెను. దానిని వాని నడుము చుట్టును కట్టి ముడి

పెట్టి పట్టుకొనెను. తోకగా వ్రేలాడుచున్న కాసెపు చెరగుముక్క త్రాడు ముడిపెట్టెను. ఆ తోక పట్టుకొని, దాని ఈడ్చుకొనుచు దొడ్డి యరుగు మీదకు కొనిపోయి, అరుగుపై నున్న రోటికి కట్టెను.

“నా పనులు పూర్తి యగు వరకు ఈ రోటితో నాడు కొనుము. పనియైన వెనుక రోటిమీద అన్నము పెట్టెదను.” అని పలికి మరల నింటిలోనికి పోయెను. కృష్ణుడు రోటిపై నెక్కి కూర్చుండి, కొంత తడవు మౌనముగా నాలోచించెను. రోటిపై నిలబడి అటునిటు కాళ్ళతో త్రొక్కెను. రోటి క్రింద యరుగు మట్టి పెళ్ళలూడి పడెను. కృష్ణుడు పట్టుదలతో నింకను గట్టిగ త్రొక్కెను. మరికొన్ని పెళ్ళలు విరిగి పడెను. రోటితో కృష్ణుడు దిగువకు దొర్లెను. తప్పించి దూకి నిలబడెను. రోలు ఎత్తు నుండి పల్లమునకు దొర్లుచు కృష్ణుని వెంట పడెను. కృష్ణుడు రోటి కందకుండ ముందు పరుగెత్తు చుండెను. ఏటవాలుగా గచ్చు చేసియున్న కాలిబాట వెంట రోలు దొరలు చుండగా కృష్ణుడు ముందు పరుగెత్తుచుండెను. ఏమిచేయుటకు తోచక దిక్కులు చూచుచు సూటిగా పరుగెత్తెను. కుడి పక్కగా పెర టిలో రెండు మద్ది చెట్లున్నవి. కృష్ణుడు తప్పించుకొనుటకై మద్దిచెట్ల నడుమ సన్నని సందులో నుండి దూరి యివలకు వచ్చెను. రోలు మద్దుల కవ్వల పోటుగా నిరికెను. కృష్ణుడు చూచి, చాల తడవు మౌనముగా దిక్కులు పరికించెను. బల రాముడు సమీపించి నిలబడి చూచుచుండెను. కృష్ణుడు

త్రాటిని విప్పవలెను. బలరాముడు చాల సేపు యత్నించెను గాని, ముడి విడలేదు. ఇట్లు కాదని, యిద్దరును మద్దిచెట్ల క్రింద పద్మాసీనులైరి. కన్నులు మూసి ప్రణవము పూరించిరి. ఆ నాదము విని వాడలోని పిల్లలందరు చేరి వారిచుట్టును కూర్చుండిరి. వారితో నాదము కలిపిరి.

యశోద, రోహిణి, కోకిలమ్మ వచ్చి చూచి, నవ్వుకొనుచు దూరముగా నిలబడిరి. కొన్ని నిమిషములలో గోపాంగనలందరు బాలకుల చుట్టును చేరి నిలుచుండిరి. కొన్ని క్షణములలో బాహ్యస్మృతులు తొలగినవి. ఎంతకాలమట్లు జరిగెనో ఎవ్వరికిని తెలియదు. పిడుగు పడినట్లు శబ్దమై అందరికిని బాహ్యస్మృతి కలిగెను. మద్దిచెట్లు విరిగిపడి, పెరటిగోడ నిండుగా వ్రాలియుండెను. అని మాయమై ఆ తావున నిద్దరు సుందర పురుషులు నమస్కరించుచు నిలబడిరి. కిరీటములతో, కుండలములతో హార కేయూరాది భూషణములతో మెరసిపోవుచుండిరి. సన్నని యుత్తరీయములు ధరించిన ఆ యిరువురి దేహములనుండి అవ్వలి వస్తువులు కనుపించుచున్నవి. వారికి ఆకారములే గాని స్థూలదేహములు లేవు. సూర్యకిరణముల వంటి కాంతులతో, పులకరించుచున్న పక్షి రెక్కల వంటి రెక్కలు వారికున్నవి. ఆ యిద్దరును నమస్కరించి యిట్లనిరి. "మేము కుబేరుని పుత్రులము. యవ్వన గర్వముతో తండ్రి సంపదలతో అహంకరించి, కైలాస సమీపమున నగ్నదేహులమై స్త్రీలతో విహరించుచుంటిమి. ఆదారిన పోవుచు నారద

మునీంద్రులు వచ్చుట జూచిరి. మద్యపాన మత్తులమై వివస్త్రుల
మని మరచి అటునిటు పరుగులెత్తితిమి. నారద మునీంద్రు
లేవగించుకొని, కోపించి యిట్లనిరి. "జంతువులకైనను కొంత
సిగ్గుండును. మీకు వయస్సు పెరిగినది గాని, బుద్ధి పెరుగలేదు.
చెట్లకెంత సిగ్గున్నదో మీకు నంతియే. ఇంకను చిరకాలము
చెట్లుగా నుండవలసిన స్థితిలో నున్నారు. భూలోకమున మద్ది
చెట్లై పడియుండి, పరిపాకమునకై వేచియుండుడు.

మేము దుఃఖించి, శాపావసానమునకై ప్రార్థించితిమి.
నారదు లిట్లనిరి. "అది మీ యిష్టము కాదు. అపరాధము చేసిన
వారు పడియుండవలెనుగాని, నిబంధనలు చెల్లవు. ఏదో యొక
నాడు నారాయణుని దయ కలుగును. అంతవరకు నెదురు
చూడక, మీరు పలుకక పడియుండుడు."

మేము చేయునది లేక, ఆ పవిత్ర స్థలమున బడి
యుంటిమి. నేటికి మాపై ననుగ్రహము కలిగినది. నీ వెవ్వర
వైనను — మాకు నారాయణుడవు. అని పలుకుచు బాలునకు
నమస్కరించి, రెక్కలల్లార్చి యదృశ్యులైరి.

తాము చూచినది కలయో, నిజమో ఎవ్వరికిని బోధ
పడలేదు. "ఇంతవర కెందరెందరు ఋషులో యోగాభ్యాస
ములు చేసిరి. భోజనములు మాని తపస్సులు చేసినవారున్నారు.
జలభక్షణము, వాయు భక్షణము చేయుచుండిరని కూడ విని
యుంటిమి. సాధువులు, సన్యాసులు ఎవరికి వారుగా యథా

శక్తి యోగాభ్యాసము చేయుదురు. ఆ మార్గములలో ఇన్ని మాయలు పుట్టుట పూర్వ మెచ్చటను విని యుండలేదు." అని గోపాంగనలు చెప్పుకొనిరి. "ప్రతిదినము మన యిండ్లలో ననుభవించుచున్న మాయలకన్న నిది యెక్కువైనది కాదు." అని యొకతె పలికెను.

కోకిలమ్మ వచ్చి, అంతట కలయజూచి, "పొండు, పొండు! మీ యిండ్లకు పొండు. మీకేమి పనులు లేవా? యోగము కాదు, రోగము కాదు! నగల నేవో రెండు పిశాచములు వచ్చినవి. ఇంతకాల మీ సెరటిలో పడి కొట్టుకొనుచున్నవి కాబోలు! మనకిది నిత్యపూజగా నున్నది." అని యందరిని తరిమి, బాలకులను లోనికి గొనిపోయి, దృష్టి తీసి, కాత్యాయనీదేవి కుంకుమ పెట్టెను.

12

శూరసేన మధురలో అక్రూరుని భవనమునకు గల పశ్చిమ ప్రాకారము వెనుకగా మిక్కిలి విశాలమైన పచ్చిక బీడున్నది. దానికి ఉత్తరముగా నున్న మామిడి తోపులలో నుండి చిగురుటాకుల వాసనలు గుబాళించుచున్నవి. మామిడి పూతను తాంబూలముగా నమలి, పుంస్కోకిలములు పంచమ స్వరములలో సంభాషించు కొనుచున్నవి. బాలబాలికలు కవ్వింపగా రెట్టించి కూయుచున్నవి. తోపుల నడుమ నున్న బాట కిరుదెసల జనసమూహము క్రిక్కిరిసి యున్నది. ఉత్తరపు సింహద్వారము ముందు నిలబడి మదపుటేనుగు ఘీంకరించినది. ఏనుగు వీపుపై చప్పరమునుండి కంసరాజేంద్రుడు దిగువకు చూచుచుండెను. శిష్యగణములతో వచ్చి ద్వార సమీపమున నిలబడి, కాషాయాంబరధారియైన యొక గురువు ఠీవిగా మందస్మితము చేసెను. మదపుటేనుగు తన తొండముతో పుష్పహారము నెత్తి యతని మెడలో నుంచెను. అది పట్టపుటేనుగు. దాని పేరు కువలయాపీడము. గురువు తన కటాక్ష వీక్షణముల ప్రసరింపజేయగా, జనసమూహము సమ్మోహితమై, ఆవేశముతో [illegible] జయజయ ధ్వానములు చేసినది. అతడేనుగు తొండమును స్పృశించెను. వినయముతో

కువలయాపీడము మునిగాళ్ళపై వంచుకొని, ఆ గురువును తొండముపై నెక్కించుకొనెను. అతడు తొండముమీదుగా, కుంభస్థలము మీదుగా చప్పరమెక్కి, కంసునకు వెనుకనున్న పరవుపై నాసీను డయ్యెను. ఏనుగు ద్వారప్రవేశము చేయు చుండగా హెచ్చరికలు, జయజయ ధ్వానములు మిన్నుముట్టెను. అటునిటు క్రిక్కిరిసి నిక్కి చూచుచున్న జనులు చల్లిన పుష్పముల బాటలో నడచివచ్చి, ఏనుగు కంసరాజేంద్రుని ఆవాస ప్రాంగ ణమున మోకరిల్లి పరుండెను. కంసుడు దిగివచ్చి, వెనుకకు చూచుసంతలో అంబారిపై నుండి యొక సింహము తటాలున దుమికెను. అందరు కలవరపాటు చెందిరి. మూకలు చెల్లా చెదరు కాకుండగనే సింహము మరల కాషాయాంబరధారి రూపమున నిలబడెను. ఎల్లరు భయములు మాని నిశ్చేష్టులైరి.

కంసుడు: మా సోదర్యులు కేశి మహావిద్యలను సాధించి జగద్గురువులై శిష్యగణముతో ఆసేతు శీతాచలము యాత్ర చేయుచున్నారు. నేడు మన నగరమున పాదము పెట్టుట మహా భాగ్యము. ఏడు దినములు మన మధురలో నుందురు. సాయం సమయములలో భక్తులు దర్శనముచేసి పాదపూజ స్వీకరింప వచ్చును. బాధలలో నున్నవారు ఆశీస్సులను పొందవచ్చును. సందేహము లున్నవారు అడిగి తెలిసికొనవచ్చును. వారు కామరూపధారియై ఎట్టివారికైన అభీష్టసిద్ధి కలిగింతురు.

జనసమ్మర్దమున గుసగుసలు బయలుదేరెను. "ఈ కేశి ఎంతటో నెంతవాడైనాడు? వెనుదిరిగి చూచుసంతలో స్వాముల

వాడైనాడు". "తెలియక కొందరు బ్రహ్మచారి యని చెప్పు
కొనుచున్నారు. మన మిదివర కెరుగమా? ఇతడు కొంతకాలము
వేశ్యోద్ధరణము చేసెను గదా!" "కొంతకాలము సుబల యువ
రాజు శకునిచే కారాబద్ధుడయ్యెను. ఏమో చెప్పలేము! కారా
గృహమున ఘోరతపస్సు చేసి యీ సిద్ధులు సాధించి యుండ
వచ్చును గదా!" "కావచ్చును. కాని ప్రభుత్వోద్యోగిగా పని
చేసినప్పుడు నీవు తిన్న లంచము లెక్కడికి పోవును? కర్షకులను
పెట్టిన హింసలు సామాన్యములా?" "గోవులను, గోధుమ
సంచులను కొల్లగొట్టి యున్నాను గదా!" "కొంతకాలము
పాలమ్ముకొని బ్రదికెను." "ఇతడు దిగంబరుడై హిమాలయము
లలో తపస్సు చేసెనట!" ఎన్ని చేసినను గురువు లేనిదే సిద్ధులు
రావు." "ఎవరో నేపాళ బ్రాహ్మణు నాశ్రయించి సిద్ధులు
పొందెనట!" "ఇతడు ప్రస్తుతము యవనుల ప్రతినిధి యని
కొందరు చెప్పుకొనుచున్నారు. కాషాయములు ధరించి, ప్రజ
లను మోసగించి, వేదవిరుద్ధమైన ధర్మమును బోధించుచున్నా
డట!" "గురువులపై నమ్మకము పోవుటకు, దేశము మ్లేచ్ఛా
క్రాంతమగుటకు నిట్టివారే కారణము."

ఇట్లు పరి పరి విధములుగా సంభాషించుకొనిరి. "ఇట్టి
వారిలో వామాచార ముండవచ్చును. వీరి యుపాసనలలో
చెప్పరాని పద్ధతు లుండవచ్చును. మన నగరములోని స్త్రీలు
వీని దర్శనమునకు పోకుండ ఇండ్లలో కట్టుదిట్టము చేయవలెను."
అని యొకడనెను.

"యవనుల యోగాభ్యాస మార్గములలో రాత్రులందు స్త్రీ పురుషులు నగ్నముగా విహరించుచు, పలువిధములైన ఆసనములలో సాధన చేయుదురట!"

"ఉండవచ్చును. అన్నిటిని కప్పిపుచ్చునది కాషాయము. ఎంతటి పవిత్రమైన కాషాయమున కెట్టిగతి పట్టించుచున్నారు?"

ఏడు దినములలో కేశి శూరసేన మధురలోని ప్రజలందరను కల్లోల పరచెను. తన విద్యా వినోదములు చూపించి, సమావేశముల కాకర్షించెను. వేదికపై సంభాషించుచు, పులియై యరచును. సింహమై గర్జించును. గుఱ్ఱమై ఆటాడును. మట్టిపట్టి బంగారు కణికలు చేసి చూపించును. దానితో జనులతని వెంట బడిరి. ప్రతిదినము సూర్యోదయ సమయమునకు సకల వస్తు సంపదతో దంపతులుగా వచ్చి, సుప్రసిద్ధులైన వణిగ్జనులు స్వాముల రహస్య దర్శనమునకై ద్వారమున వేచి యుండిరి.

"ఉదయమున మొట్ట మొదటగా నెవరి ముఖము చూచునో వారి యిల్లు బంగార మగునట" అని కొందరు.

"స్వామివారు అన్న పానీయములు ముట్టరట!" అని కొందరు.

"వారికి మల మూత్ర స్వేదాదులు లేవట!" అని కొందరు. "నీవు చూచితివా?" అని నమ్మని వారు!

ఈ విధముగా మథురలోని ప్రజలందరు కేశిని గూర్చియే ప్రసంగించుకొనిరి.

"చెరసాలలో దేవకి యష్టమ గర్భమున పురాణ పురుషుడు పుట్టినని పూర్వ మిక్లే విరుగబడినారు. వాడేమయ్యెనో తెలియదు. వేలమువెర్రి వేయి విధములు. మన దేశము వారి కంధ విశ్వాసము లెక్కువ!" అని కొందరు ఖండించుచున్నారు.

కేశి వచ్చినపని వేరు. కంసు డాధారముగా యవన విద్యాపీఠమును స్థాపించుట కతడు పంపబడెను. దేవకి యష్టమ గర్భము గూర్చి నానాటికి ప్రాణ భీతి యెక్కువగుచున్న కంసు డతని నాహ్వానించిన పని వేరు. అంతటి తాంత్రికుడు తనకున్నచో దేవకి కొడుకును కనిపెట్టి మట్టుపెట్ట వచ్చును. వ్రజగోకులమున తన కర్తృ కారకుడు పెరుగుచున్నాడని కంసుడు గ్రహించెను. గ్రహించి దేవకీ వసుదేవులను భయపెట్టెను. ప్రయోజన మేమియు సిద్ధింప లేదు. ప్రభుత్వ భటవర్గమును వ్రజగ్రామములపైకి దండు పంపవలె ననుకొనెను గాని, సమయము మించిపోయెను. వ్రజమందలి తిరుగుబాటు విజయవంతము కాగా, ప్రభుత్వోద్యోగులను చావగొట్టుచున్నారు. భటులును ప్రవేశించుటకు నిరాకరించిరి. కర్షకుల విజయము చూచి, మిగిలిన ప్రాంతములలోని ప్రజలును సుంకములను చెల్లించుట మానిరి. వాణిజ్యమున దాశ నాయకులతో తాను చేతులు కలిపెనని తనపై జరాసంధుడు కోపించెను. ఇక కేశి నాహ్వా

నించిన విషయము తెలిసినచో జరాసంధు డేమి తలపెట్టునో
తెలియదు. ఏడుదినముల పిదప యని వచ్చిన కేశి తంత్రశక్తులు
చూపి తిష్ఠ పెట్టెను. రాను రాను తన కతడు భయ కారణ
మయ్యెను. వానితో మంచిగా నుండుట తప్పనిసరి యయ్యెను.
తన్ను ప్రభుత్వ విద్యా పీఠమునకు అమాత్యునిగా స్వీకరింపు
మని కేశి బలాత్కరించు చున్నాడు. అంగీకరించినచో పరిణామ
ములు దురూహ్యములు. ఏమి చేయుటకును తోచక రహస్య
ముగా అక్రూరునితో సంప్రతించెను. అక్రూరుడు కేశిని కూడ
పిలిపించి సంభాషించెను.

అక్రూరుడు: వారు సర్వవిద్యా సంపన్నులు. అథర్వణ
కుశలురు. అట్టివారు పదవులలో నుండుట వారికి గౌరవము
కాదు. స్వతంత్రముగా వ్యవహరించుట శ్రేయోదాయకము.
కాషాయాంబర ధారులకు పదవులేల యని ప్రజలు సందేహిం
పను వచ్చును. అప్పుడు, అనుకున్న పనులు సానుకూల పడవు.
కనుక ఇచ్చటనే నగర బహిః ప్రదేశమున వీరొక యాశ్రమ
మును స్థాపించుకొని, శిష్యుల సంఖ్యను వృద్ధి చేయుట మంచిది.
రాజ్య పరిపాలనమును గూర్చి సర్వజ్ఞులైన వారెరుగని యంశ
మొకటి గలదు. ప్రభుత్వమున సమస్య లున్నప్పుడు దానిలో
తలదూర్చుట క్షేమము కాదు. ఇట్టివారు ప్రభువులను శాసించు
స్థానమున నుండుట మంచిది గాని, ప్రభుత్వోద్యోగులుగా తమ్ము
అవమాన పరచుకొనరాదు.

కేశి నిరుత్తరుడై చేయునది లేక సమ్మతించెను. తన

శస్త్రముల నుపయోగించి, సమయము చూచి, అక్రూరుని తుద ముట్టింపవలెనని నిశ్చయించుకొనెను. అక్రూరుడు నారాయ ణాంశ సంభవుడని చాలమందికి నమ్మకము. సాధు సజ్జనులు దైవబలము కలవారనియు, వారిపై నిష్కారణముగా తంత్రి శస్త్రములను ప్రయోగించినచో తాంత్రికులకు విపత్తు కలుగు నని యును తన గురువైన లోకాయతుడు ఒక నియమము పెట్టెను. దేసియందును నిశ్చలబుద్ధి లేక, కేశి సమయమునకై వేచి యుండెను.

కంసుడొకనాడు కేశితో నందవ్రజమును గూర్చియు, కృష్ణుని గూర్చియు రహస్యముగా ప్రసంగించెను. తంత్ర శక్తు లతో వ్రజబాలుని సంహరించుట క్షేమకరమని చెప్పెను.

కేశి: నీకు లోకాయతులు ప్రసాదించిన పిశాచము లున్నవిగదా! వానిని ప్రయోగింపక దాచితివేల?

కంసుడు : కొన్నిటిని ప్రయోగించితిని. ఏమైనదో తెలియను.

కేశి : మిగిలిన వానిని ప్రయోగింపుము. సాధ్యపడనిచో నేనే స్వయముగా పోవుదును. గోటితో పోవుదానికి గొడ్డలేల? వ్రజబాలుని అంతరించు లోపున మనము యవనుల అనుకూల్య మును స్థిరపరచుకొనవలెను. సుబలుడు యావద్భారత చక్ర వర్తి యగునని గ్రహగతుల వలన తెలియుచున్నది. అప్పటికి యవన ప్రతికూల శక్తులు అణగిపోవును.

కంసుడు : జరాసంధుని బలము కన్న యవనబల మెక్కు-
వైనదా? ఇద్దరిలో నెవరితో శత్రుత్వము కలిగినను మనకు క్షేమము కాదు. నిశ్చయముగా జరాసంధుడు మహాబల సంపన్నుడు. అంతేకాక మనకు కానివారి పొత్తుకన్న, అయిన వారి పొందు మంచిది. దయా దాక్షిణ్యములకైన తావుండును.

కేశి : నాకు మంచిదని తోచిన దానిని చెప్పితిని. అటు పైన నీ యిష్టము.

కంసుడు మౌనము వహించెను.

13

"నీ యింట కృష్ణ బలరాములు పెరుగుచున్నట్లు కంసునకు తెలిసినది."

"ఎట్లు తెలిసినది?"

"మేఘములు సూర్యుని దాచగలవా? మన వ్రజగ్రామములు తిరుగుబాటులకు ప్రథమ కేంద్రములు గదా! ఇందలి మంచి చెష్టలను ప్రభుత్వాధికారులు గమనించుచునే యున్నారు. వైదేశికులు కూడ గమనించుట మొదలైనది. మన బ్రహ్మావర్తమున విశేషములు, వింతలు ప్రభుత్వమువారి కన్న ముందుగా నితర దేశముల వారికే తెలియుచున్నవి. వారు దేశమునను వల పన్నిరి. ప్రజలతో కలసి వాస్తవ్యులుగా, యాత్రికులుగా, వివిధ వాణిజ్య గణములను రహస్య నిక్షేతలుగా నున్నారు. హస్తినాపుర రాజ్యమొక్కటే సుస్థిరప్రభుత్వ మనలేము. వైదేశికుల విషయమున ప్రాంతీయ పరిపాలకులు ఎల్లరును నేడు ధృతరాష్ట్రులే! అంతేకాదు ఈ పరిపాలకులు తమ తమ ప్రభుత్వములను బలిష్ఠము చేసికొనుటకై ఇతర దేశముల వారి తెలివిని, సువర్ణములను యాచించు యాచకులైనారు. దానితో తమ పరిపాలన కూడ క్రమముగా అస్వతంత్రమై,

యీ భూమిని మ్లేచ్ఛుల కమ్ముకొనుచు దాస్యముతో సజ్జను గడుపుకొన జూచుచున్నారు. స్వేచ్ఛలేక ఉక్కిరి బిక్కిరిగా నుండి ఈ పరిపాలకులు తమ మానసికాందోళనమును ప్రజలపై తీర్చుకొనుచున్నారు. అటు యవనులకు, ఇటు జరాసంధునకు నడుమ అడకత్తెరలో పడి నలుగుచున్న కంస రాజేంద్రునకు చేతనైన దొక్కటే. అది మన వ్రజగ్రామముల పోకడలను రేయింబవళ్ళు కనిపెట్టి యుండుట. నీ విప్పుడు శూరసేన మధురలో నీ వెరిగిన కన్న నెక్కువ ప్రసిద్ధిని గడించు కొంటివి. కనుక నే చెప్పితిని. నీవు క్షేమముగా మధురకు బోయి, కారాగృహమున నున్న వసుదేవుని దర్శించి తిరిగి వచ్చుట దాదాపు దుస్సాధ్యము." అని పలికిన గర్గుల పలుకులు విని నందుడు మెల్లగా నిట్టూర్చెను.

నందుడు : మనము వెంటనే స్థానము మార్చి మరియొక దేశమున గ్రామ నిర్మాణములు చేసికొనుట మంచిది. కనుక మన నాయకుడు వసుదేవుని దర్శించి సంభాషించుట తప్పనిసరి.

శతగోపుడు : కతిపయ దినములలో పోయి వచ్చినచో మిక్కిలి యనుకూలము. నేను మధురా నగరము తీర్థ నగా వచ్చు జన ప్రవాహములతో కిట కిట లాడుచున్నది. వచ్చి పోవు గాలిని పరిబలను ఎక్కువగా పట్టించుకొను నవకాశము లేదు. మహా తంత్రి సిద్ధాంతు ప్రదర్శించుచు జనులు నాకర్షించుచున్న స్వాములవారు ప్రస్తుత మచ్చట నున్నారు. దర్శించి

తరించుటకై వేలాది ప్రజలు అహోరాత్రములు గ్రామముల నుండి బండ్లు కట్టుకొని పోయివచ్చు చున్నారు.

గర్గుడు : నీవు చెప్పిన స్వాముల వారు మన పూర్వ మిత్రుడు కేశియే గదా! వాడింక మధుర విడచి పోడు. బాల కృష్ణుని జననమునకు ముందు కంసుడు ముండ కౌశికు నాశ్రయించెను. ప్రస్తుతము ఈ స్వాములవారి నాశ్రయించెను. కేశి కూడ యవనుల పనిమీద రాహువు వలె పట్టుబట్టి తిరుగు చున్నాడు. కంసునకు సంపూర్ణ చంద్రగ్రహణము! లౌకిక సజ్జన ధురంధరుడు, కార్య కౌశల సంపన్నుడు నగు అక్రూరుడు కూడ కేశి దెబ్బకు కంసుని పట్టు చిక్కక గిల గిల కొట్టుకొను చున్నాడు. ఇప్పటి జన సమ్మర్థము, కతిపయ దినములు మాత్రమే యుండును. తాంత్రికులపై ప్రజల మక్కువ ఎక్కువ కాలము నిలువదు. వారిదగ్గర భక్తి కన్న భయము మక్కువగదా! తాంత్రికులపై, భూతమాంత్రికులపై, అభిచార దక్షులపై కలిగిన సమాదరణము గాడిదపిల్ల కోమలత్వము వలె ప్రారంభ దశ యందు మాత్రముగా నుండును. రేపు వైశాఖ బహుళ తృతీయ. ప్రయాణమునకు బాగుగనున్నది. మన నందుడు నేటి రాత్రియే గూడు గల పెద్దబండి కట్టుకొని, మధురకు బయలుదేరినచో జయమగును. నేనుకూడ కాలినడకను వచ్చి చేరుకొందును. తంత్ర విద్యలకై త్రిప్పలు పడుచున్న బ్రాహ్మణుడుగా కేశితో పరిచయము చేసికొని, కొంత తత్త్వగోష్ఠి జరిపి మరల వ్రజమునకు తిరిగి వచ్చెదను. దూరమునుండి మధురలో నందుని క్షేమము కనిపెట్టి యుండెదను.

శతగోపుడు : నేను నందునితో గూడుబండిలోనే వచ్చెదను.

ఆ రాత్రియే ముగ్గురును దూరముననున్న పొలములోని సర్ణకుటీరమునకు పోయిరి. అర్ధరాత్రమున అచ్చటినుండి బయలుదేరి, నాలుగవ కంటికి తెలియకుండ మధురకు ప్రయాణమైరి. తెల్లవారబోవు చుండగా గూడుబండిలో నంద శతగోపులు, కాలినడకతో పొలముగట్ల అడ్డముపడి గర్గులును ఒకే మారు మధురలో తూర్పు నుండియు, పశ్చిమము నుండియు ప్రవేశించిరి. మధురలోని తమ గమనములను ముందుగనే నిర్దేశించుకొనిరి. గూడుబండి యమునగట్టున మర్రిచెట్టు క్రింద నాగినది. యమునాతీరము కొన్ని క్రోశముల పొడవున యాత్రికుల శకటములతో సంకీర్ణవ్యాకీర్ణముగా నున్నది. బండ్లను చెట్లక్రింద నిలిపి, ఎడ్లనువిప్పి, బండి చక్రములకు కట్టి, వానిముందు మేతనుంచి, యాత్రికులు దుప్పట్లు అడ్డము కట్టుకొని బండ్లక్రింద గడ్డిపరచి నిద్రించుచున్నారు. నిద్రలోనున్న యాత్రికుల తలక్రింద గడ్డిని గిత్తలు ముట్టెలతో లాగుచున్నవి.

నంద శతగోపులు బండి కెదురుగా యమున రేవులో నొకరి తరువాత నొకరు స్నానము చేసిరి. ఈటెలు ధరించిన ప్రభుత్వభటులు సంచారము చేయుచు, "దొంగతనము లెక్కువగా నున్నవి. బండ్లలో వస్తువులను విడచిపోరాదు. జాగరూకులై యుండుడు." అని హెచ్చరికలు చేయుచుండిరి. తల

పొగలు, నుదుట విభూతిరేఖలు, భుజములపై కప్పుకొనిన శాలువల క్రిందుగా కనుపించుచున్న యజ్ఞోపవీతములతో మెట్లపై నిలబడి కొందరు పండితులు స్నానసంకల్ప విధాన మంత్రములను చదువుచున్నారు. మరికొందరు అవే వేషములతో చరించుచు, "ఈ బ్రాహ్మణులకు దానదక్షిణల నీయవలదు. వీరు యాత్రికులను పీడించు చున్నారు. వీరికి ప్రభుత్వమువారు వేరుగా వేతనము లిచ్చుచున్నారు. యాత్రికులు మోసపోరాదు." అని యరచుచున్నారు. వారు గడచిన మూడు సంవత్సరములలో సుబలుని విద్యాపీఠమున శిక్షణ పొందిన పండితులు. స్నానము చేయుచున్న శతగోపుడు వారిని వెంటనే గుర్తించెను. "ఆహా! ఈ బ్రహ్మవర్త విద్యల కెట్టి గతి పట్టినది! సింహవాహన యగు శైలపుత్రి కూడ ఈ సమయమున హిమశైలములలో నిద్రించుచున్న దన గలమా? ఆమె సంకల్పించినచో నాడు త్రిపురాసుర సంహారమే క్రీడామైనది. నేటి యీ వైదేశికుల వ్యూహమొక లెక్కయా? ఎందులకో ఉపేక్ష చేయుచున్నది. కానిమ్ము! దైవసంకల్పము నెట్లూహింపగలము?" అని నిట్టూర్చెను.

స్నానము చేసివచ్చిన శతగోపునకు బండిని, ఎడ్లను ఒప్పజెప్పి, నందుడు సుందరముగా తిరుమణి తిరుచూర్ణ రేఖలను తీర్చి దిద్దుకొని, అమాత్యుని దర్శించెను. అనుష్ఠానానంతరము నందునకు దర్శనమిచ్చి అమాత్యు డిట్లనెను: "పరిస్థితి తారు మారుగా నున్నది. ప్రజాక్షేమమునకై బద్ధకంకణుడనైన నా

స్థానము ఈ ప్రభుత్వమున నెంతస్థిరమో తెలియకున్నది. కంస రాజేంద్రుల స్థానమెంత స్థిరమో అతనికి తెలియదు. అట్లుకు బోయిన సుబలునకు, శకునికి తమ స్థానమెంత స్థిరమో తమకే తెలియదు. దాదాపు హస్తిన ప్రభువుల స్థానము కూడ నంతియే! ఇప్పుడు నీవు వసుదేవుని దర్శించుటకు ఒక విధముగా అనుకూలమైన కాలము. ఒక విధముగా విపత్కరమైన కాలము. ఇంతదూరము వచ్చితివి గనుక, సాహసమైనను సిన్నుకొని పోవుదును.”

నందుడు మారువేషముతో అనూరియని రథములో పోయి వసుదేవుని కలిసికొనెను.

నందుడు : గ్రామము వాస్తవ్యముగా లేదు. వ్రజ గ్రామముల వారందరము మరల వాస్యయోగ్యములైన భూముల నెన్నుకొని గ్రామ నిర్మాణములు చేసికొనవలసి యున్నది. అనుజ్ఞకై వేచి యున్నాము.

వసుదేవుడు : ఈవరకే గ్రహించితిని. బిడ్డలు క్షేమమేసు గదా! వ్రజగ్రామముల వారందరును యమునకు తూర్పు తీరమున బృందావన ప్రాంత భూములలో గ్రామ నిర్మాణము చేయుడు. ఇంతవరకు నచ్చట నాగరిక జనసంచారము లేదు. భూములు సారవంతములు. నది క్రిందిపొలము లెప్పుడును పండు చుండును.

నందుడు : మా నాయక మణికి ఈ బంధన యోగ మున్నంతకాలము వ్రజగ్రామవాసుల వ్యూహామునకు తుష్టియు, పుష్టియు లేనట్లే. తమరు, ఉగ్రసేన ప్రభువులు విమోచనము పొందినప్పుడే మాకు క్షేమము.

వసుదేవుడు : మీ క్షేమము మీ దగ్గరనే యున్నది. కృషినిబట్టి ఫలితము. మా విమోచనము కాలగతిపై నాధార పడి యున్నది. అదియు దైవగతిపై! మానవ ప్రయత్నముపై గాదు! జ్యేష్ఠ బహుళ దశమినాటికి గ్రామ నిర్మాణములు పూర్తియై మీరు బృందావనమున ప్రవేశము చేయుడు. కృషి కర్మపైనను, మందలను పోషించుకొనుటపైనను మిగిలిన వృత్తు లన్నియు నాధారపడి యుండవలెనని మరువకుము. కంసుని వృత్తి దుస్స్వప్నములపై నాధారపడినది. అది నిలబడదు. నేను గాకున్న రేపటికైన మీ కృషి ఫలవంతమగును. మీరు కృత కృత్యులగుదురు. మా బంధవిమోచనము జరుగులోపుననే మీ సంతానముల అభ్యుదయ నిశ్శ్రేయసములు పరిపూర్తి చెందవలెను. అదియే మాకు సంతోషము.

నందుడు మహాప్రసాదమని ఆజ్ఞను శిరసావహించి, వసుదేవునకు దండప్రణామము చేసి, ఆనందాశ్రువులతో కంపించుచున్న దేహముతో సెలవు గొనెను. కారాగృహము ముందు బాటలో నిలబడియున్న అక్రూరుని రథము గుర్రములు త్రుళ్ళిపడి ఎగిరి సకిలించెను. రథము మువ్వలు ఘల్లుమనెను.

కామాంధమైన గుర్రమొకటి అక్రూరుని రథాశ్వములలో
నొకదానికి ముట్టెపైముట్టె పూనించి, నిశ్శ్వసించెను. దాని
దుర్గంధము భరింపలేక అక్రూరుని గుర్రములు త్రుళ్ళిపడినవి.
ద్వారము వెలువడుచున్న అక్రూరుని, నందుని చూచి, ఆ
దుర్గంధపు గుర్రము దూరమునకు బోయి నిలబడి, మరల వెను
దిరిగి చూచి పరుగెత్తిపోయెను.

అక్రూరుడు: అధర్వణ విద్యలలో హయగ్రీవుడను
రాక్షసుడు వర్ణింపబడినాడు. సాత్త్విక తంత్రములలో నారా
యణుని హయగ్రీవావతారము వర్ణింపబడినది. చూచితివా!
అశ్వజాతిలోగూడ నీ భేదము గమనింపదగినది!

14

వైశాఖ బహుళ పంచమినాటి రాత్రి వ్రజగ్రామమునకు దూరముగా గోధుమ పొలముల నడిమిగట్లపై నున్న పర్ణకుటీరము ముందు చదునైన నేల శుభ్రము చేయబడి, గోమయముతో అలికి ఆరబెట్టి, ముగ్గుచుక్కలతో సుందరముగా నున్నది. వెన్నెలలో నొక విశాలమైన ముదుక దుప్పటి పరచుకొని, వ్రజగ్రామముల నాయకులు రహస్య సమావేశము నుండిరి. నందుడు, శతగోపుడు, గర్గులు, రణగోపుడు, గిరిగుప్త, సింహగుప్త, మాధవగుప్త, సునయుడు, ఉపనందుడను వృద్ధుడు, మరికొందరు మండలాకృతిగా ఆసీనులైరి. వారి నడుమ ఉడుకబెట్టిన ఉప్పు వేరు సెనగలు కుప్పపోయబడి యున్నవి. గుప్పెళ్ళతో తీసి నములుచు, మట్టిపిడుతల మంచినీరములు గ్రోలుచు వారు మంతనములు సాగించిరి.

నందుడు: దేవకి యష్టమ గర్భము మన దగ్గర పెరుగుచున్నదను వృత్తాంతము కంసునకు తెలిసినది. మనము వెంటనే మరియొక తావునకు వలసపోవలెను. వ్రజగ్రామములలో జరిగిన తిరుగుబాటులే ఇంతవరకు అనకట్ట కట్టి కంసుని భటులను రాకుండ నిలిపినవి. ఇప్పుడు వ్రజము విడచిపోవుటకు

మన కార్యములు వచ్చినవి. బృందావన ప్రాంతములకు చేరి స్థిర పడుటని మన నాయకుడు వసుదేవుడు నిర్దేశించెను. వేసవి గనుక వలస కనుకూలమైన కాలము. పొలము పనుల కదను కాదు గనుక విఘ్నముల వొద్దడి లేదు. ఇది మన గ్రామ వాసులకు వినోదసమయము. ప్రతి గ్రామమునుండి సగము మంది మగవారు ముందుగా బయలుదేరి కొన్ని బండ్లతో, కొన్ని సంబారములతో మొదట వలస తీయవలెను. పది దినములలో బృందావనమందలి నిర్దిష్ట ప్రదేశమును గర్గులు నిర్ణయించుట, మనవారు చదును చేయుట, చెట్లు కొట్టి కలప తీయుట, కొన్ని చావడులు కట్టుట పూర్తి కావలెను. అటు పైన పదుము దినములలో నెల్లరకు గృహనిర్మాణము, బాటలు, నాడలు తీర్చుట, ఇండ్లముందు దారుమయ దీపస్తంభ ములను పాతుట, పూర్తి కావలెను. వెంటనే గ్రామప్రవేశము. స్థల నిర్దేశమునకు గర్గులతో నేనును, శతగోపుడును పోవుదుము. నే నందుండి పోవుదును. శతగోపుడు తిరిగివచ్చి, గర్గులతో కలసి ఈ గ్రామములలో మొదట చతుర్వర్ణ విభాగము చేయవలెను.

గిరిగుప్త : మన గ్రామములలో బ్రాహ్మణులు, వైశ్యులు తప్ప మిగిలిన వారు లేరుగదా!

శతగోపుడు : వేదధర్మము ననుసరించి యున్నారు. తిరుగుబాటు యోధులు క్షత్రియులు కారా వైశ్యులా? నీవును,

రణగోపురమును దీక్షైన క్షత్రియులు. కృషి, గోరక్ష వాణిజ్యము లలో యోగ్యము కలిగించుకొనుటకు మీకు వ్యవధిలేదు. మన వారిలో చెప్పులుకుట్టి, దుంగలు మోచి, వడ్రింగము మొదలగు విద్యలతో గ్రామనిర్మాణము చేయువారు శూద్రులు కాక వైశ్యులా? మనకు వెలివాడగా నేర్పడిన దాశవేశ్యల కుటుంబ ములవారు గృహస్థులై పునీతులైరి గనుక, వారును శూద్రులే! బృందావనమున మన యిండ్ల వరుసలలోనే వారికిని గృహ నిర్మాణము చేయుడు. వారి భర్తలును వైదేశికులు. ఇనుప శరీరములవారు. గ్రామనిర్మాణ విద్యలను బుద్ధిగా నేర్చుకొనిరి.

నందుడు : ఇంతకును మన వలసకు కారణ మేమిని చెప్ప వలెను?

ఉపనందుడు : ఏమున్నది? ఇచ్చట భూసారము తగ్గినది! నదికి దూరముగా చెరువు క్రింద సేద్యమెంత చేసినను వెలి తియే! అన్నిటికన్న నెక్కువగా మనకు పిశాచముల బాధ యొకటి యున్నది గదా! గ్రామమునకు స్థాన బలము తగ్గి పోయినదని మన గర్గులు బోధింతురు. సంకల్పము మంచిదైె నప్పుడు శంఖున పోసిన దేదైన తీర్థమే!

గర్గులు : అవును సత్యము గూడ! శిష్యులు చెప్పినట్లు గురువులు వినవలెను. మరి గౌరవము దక్కవలెను గదా!

నందుడు : ఈ గురు శిష్యుల లోకము వేరు.

శతగోపుడు : అవును. ఇది గోలోకము. ఇంతకును మన వ్రజ గ్రామములు నిర్జనములు కావలసినదేనా ?

గర్గులు : లేనిచో మన కేశి స్వాముల వారికి అగ్రహారములుగా దానము చేయుడు. శిష్యసమేతముగా వారిచ్చట వామాచార యోగాశ్రమములను నెలకొల్పు కొందురు! 'ఆనందో బ్రహ్మ!'

శతగోపుడు : ఈ స్వాముల వారు మధురలో అట్టి యోగాశ్రమమే నిర్వహించుచున్నారు.

గర్గులు : దుస్సాంగత్యములతో మనకు పనియేమి గాని ఒక మంచిమాట చెప్పెదను. మొన్న మధురలో విప్రవాటికకు బోయితిని. వేదాధ్యయన పరులైన విప్రులు సామూహికముగా కంసుని కొలువునుండి తొలగింప బడిరి. వంశక్రమానుగతముగా వారనుభవించుచున్న అగ్రహార క్షేత్రములు, దేవతాయతనముల మడులు, మాన్యములు ప్రభుత్వమునకు స్వాధీనము చేయబడినవి. వాని కధికారిగా ఈ క్రొత్త స్వాముల వారు పీఠ మలంకరించిరి. యువజన సంప్రదాయము ననుసరించి, వేద విద్యకు క్రొత్త యర్థములు చెప్పు గురుకులములు వారిచే స్థాపింపబడును. స్త్రీ పురుష నగ్న విహారములతో నూతన యోగసాధన మార్గమొకటి ప్రారంభింప బడినది. దానికి కుతూహలపడు యువతీ యువకులు వందల

[illegible]లో నాకర్షింప బడుచున్నారు. సంప్రదాయ పరుల
[illegible]ము భ్రష్టమైనదని వారి ప్రచారము. నిరాశ్రయ
[illegible]పుర బ్రాహ్మణులు గ్రామముల లోనికి వలసవ
[illegible]చుండిరి. వారందరిని సమీకరించి, మన ప్రజ
[illegible]ములను వారికి అగ్రహారములుగా ధారాదత్తము చేయువ
[illegible] క్షేత్రాది సంపదలను, ఆలయమును, చెరువును
[illegible]ముగా చూపి, మన పశు సంపదలో ఎ
[illegible]ము వారికి దానము చేయుదము. దానితో
[illegible]చిన ప్రజ గ్రామములు నిత్యము వేద ఘోష
[illegible] వేదికలతో పరిసరములను పునీతము చేయు
[illegible]క్యమును బట్టి ఆ బ్రాహ్మణుల కుటుంబములు తవ
[illegible]సములతో స్థిరపడి, వివిధ వృత్తులు నేర్చుకొని, నా
[illegible]ముల వారుగా విభాగము పొందగలరు. వర్ణము
[illegible] నెనుదట నిల్చే యేర్పడును. రాజర్షులు బ్రాహ్మ
[illegible] పూర్వయుగములలో నెన్నియో గలవు.
[illegible] క్షాత్రమును విడచి బ్రహ్మర్షి యగుటయే
[illegible]బ్రాహ్మణులకే గాయత్రికి ఋషిగా నిత్యము స్మరిం
[illegible]న్నారు.

[illegible] : [illegible] వృల [illegible] మొత్తము
[illegible] లభివించినారు. ఎన్ని చెప్పినను బ్రాహ్మ
[illegible] లేను! ఇంతకన్న లోకమునకు శ్రేయోదా
[illegible] కర్తవ్యము [illegible] లేదు.

శతగోప్రుడు : కావలసినప్పుడెల్ల మన సహాయ మిా
హారముల వారి కుండనే యున్నది.

గర్గులు : వారణావతమునకు సమీపమునగల
రణ్యమున యవన తాంత్రికు డొకడు చేరినాడు. అచటి కి
లను, చెంచులను భూత విద్యలో, నింద్రజాలములో శి
లను చేయుచున్నాడని వింటిమి. అచటి గోయరాజు చె
దుందుభిని వివాహమాడి, యవనాచారములలో పార్వ
లను ప్రవీణులను జేయుచున్నాడు. వేద ధర్మ సంప్ర
మును గూర్చి మాటాడిన వారిని ఆ సీమలనుండి తరిమి
చున్నారు. ఆ సమీపమున నొక గ్రామమునకు మాసుర
వేద విప్రుల కుటుంబము నొక దానిని పంపి, మనము స్థిర
దానికి రక్షణము కూడ కల్పించి, పరిసర గ్రామములలో
విద్యను వ్యాప్తి చేయవలసి యున్నది.

15

వైశాఖ బహుళ షష్ఠినాటి సాయంకాలమున సప్తమి గడియలలో కాత్యాయనీ దేవి ఆలయ ప్రాంగణమున వ్రజ గ్రామముల వారు ఆబాలగోపాలము సమావేశమైరి. ఆల యమునుండి దాదాపు చెరువు వరకు గల బాటయంతయు నరనారీ శ్రేణులతో నిండిపోయెను. ఆలయ మంటపము ముందు ర్పరుపబడిన దారుమయ వేదికపై నందుడు, శతగోపుడు, గర్గుడు కూర్చుండిరి. గర్గులు లేచి మేఘ గంభీర ధ్వనితో నిట్లుపన్యసించిరి.

"మండు వేసవిలో మంచినీటికుండ చుట్టును ఎర్రచీమలు గుర్లతో బాగులు తీయును. అది ప్రకృతి సహజము. భాండము వంటి భూగోళమున నరజాతి యుద్భవించినది మొదలు, నదుల వెంట గ్రామ నిర్మాణము చేసికొనుట ప్రమాద [illegible]పును బట్టి యేర్పడిన కర్మ కౌశలము. సర్వ జీవులకు ప్రకృతియే సర్వ మును నేర్పును. నడకను నేర్పును. నరులకు స్వంత తెలివి యున్నది గనుక, అప్పుడప్పుడు నేల విడచి సాము చేయుదురు. మరల సౌకర్యము కావలసి వచ్చినపుడు ప్రకృతి నాశ్రయిం తురు. సృష్టిలోని వృక్షజాతులు, పశుపక్ష్యాదులు జీవించు చునే తమకు తెలియకుండ భూమిని సారవంతము చేసి పూజించు

చున్నవి. చెట్లనుండి రాలిన ఆకులతో, పశువుల గోమయముతో భూమి సారము రక్షింపబడి, మరల వృక్ష సంపద పెరుగును. దాని రక్షణలో, పోషణలో పశుసస్యాదులు పెరుగును. నరుని కథ కొంత వేరు. నరులు గుంపులుగా చేరిన చోట కాలక్రమమున భూసారము తగ్గిపోవును. జంతువుల కన్న నరునకున్న భీతి యెక్కువ వైజ్ఞానికము. ఆ భీతిని పోగొట్టుకొనుటకై నరుడు గృహ నిర్మాణమును, గ్రామ నిర్మాణమును ప్రత్యేకముగా చేయుచున్నాడు. ఇంకను భయము తీరక నిర్భీతికై నగర నిర్మాణములను కూడ కనిపెట్టి, తన చుట్టును నర సంఖ్యను పెంపు చేసికొనుటకు చూచును. దానితో భూసారము నీరసించును. వాతావరణము కలుషితమగును. ఈ ప్రకృతి ధర్మముల ననుసరించి, నరులు ఒక్కతావున చిరకాల ముండుట కన్న విశాల ప్రదేశములకు వలస పోవుచుండుట ఆయురారోగ్య ప్రదము. సారవంతమైన అరణ్య భూములను ఎప్పటికప్పుడాశ్రయించుచుండుట, అరణ్యములను ధ్వంసము చేయక పెరుగ నిచ్చుట నరజాతికి కూడ శ్రేయస్సు నిచ్చును. మన వ్రజ గ్రామములకు చెరువులు, వర్షము మాత్రమే యాధారము. ఇప్పటి వరకును మనకీ గ్రామములు సరిపోయినవి. ఇది మన నాయకుడు వసుదేవుడు పెట్టిన భిక్ష. మనము ముందుగా జాగరూకత వహించి, సారవంతమైన నదీ సమీపారణ్య భూమికి వలసపోవుట మంచిది. నేనీ సంకల్పమును తెలుపగా మీ సమ్మతి కొరకు నందరాజు మిమ్ముల నాహ్వానించెను."

నందుడు నిలబడి యిట్లనెను : "బాలకృష్ణుడు మన యింటికి వచ్చినది మొదలు మన మెక్కువ సన్నిహితులమై నాము. ఇప్పుడు వేరుగా దూర దూరమున గ్రామములు కట్టు కొనక, పాల సీమయందు మన కుటుంబము లన్నియు నొకే గ్రామమును నిర్మించుకొనుటలో వాంఛ యున్నది, వేడుక యున్నది. పెద్దలు చెప్పిన వాక్యములను బట్టి వసుదేవ సుతులు మన గోకులములో పెరిగి పెద్దవారై ధర్మమును మన భూమి యందు ప్రతిష్ఠింపగలరు. మన మందర మొకే గ్రామముగా నేర్పడి, సజ్జనులైన మహానీయుల యడుగు జాడలలో నడచు కొన్నచో నొక బాట యేర్పడును. ఇంతలో వసుదేవులు కంసుని బంధనమునుండి విముక్తులై మన క్షేమ మరయ గలరు. మన యందు గోసేనలు ప్రభువు లగుదురు. మన మెల్లరము కృత కృత్యులము కాగలము."

నందుని సోదరుడు లేచి యిట్లనెను: "మన గ్రామము లందలి వారెల్లరు రామకృష్ణులతో నొకటిగా తిరుగుచున్నారు. మనను సంరక్షించునది రామకృష్ణులే. ఈ వనము మన గ్రామమును సంరక్షించుచున్నది. కృష్ణుడు శిశువై వచ్చెనో లేదో ఒక భీకర పూతన వచ్చి ఎత్తుకొని, పాలిచ్చి చనిపోయినది. ఇంతలో శకటాసురుడు, అంతలో తృణావర్తుడు! ఆ శ్రీమన్నారాయణు మూర్తి కృపవలన అందరము క్షేమముగా నింతవరకు తిరుగు చున్నాము. ఈ శ్రేష్ఠ లొకచోట నుండువారు కాదు. ఒకనూరు మందలను మేపబోవుదురు. ఒకనూరు చెరువున దుమికి యీదు

లాడుదురు. ఒకమారు పొలము గట్టు దాటి, చెట్టెక్కి కోతి కొమ్మచ్చు లాడుదురు. వీరిని పట్టగలమా, పట్ట తరమా? ఎప్పుడే పిశాచము ఏ దిశనుండి వచ్చునో గదా! మొన్న మొన్ననే కృష్ణుడు మద్ది చెట్ల క్రిందకు పోగా అవి యక్షుల రూపను ధరించి మాయమైనవి. ఎప్పుడేమి జరుగునో? అటుపై నేమనుకొన్న నేమి లాభము? మనము సత్వరముగా నీ ప్రదేశము విడచి పోవుట మంచిది. మనము చేరునట్టి ప్రదేశ మెట్లుండవలెను? సారవంతము, సస్యశ్యామలము, నిరంతర జలావాసము కలదిగా నుండవలెను. మందలను మేపుటకు విశాలమైన బీళ్ళుండవలెను. బిడ్డలు యోగాభ్యాసము చేయుటకు పవిత్రమైనది కావలెను. ఏ యడవిలో సహజముగా తులసి మొక్కలు కొల్లలుగా పెరుగునో అది యిహపర సాధకమైన స్థలమని పెద్దలు చెప్పుదురు. ఇన్నిటికి సరిపడినది, మన కంటు బాటులో నున్నది– బృందావనము. ఆ ప్రదేశము మీ కెల్లరకును సమ్మతమైనచో తెలుపుడు.

అందరును "మాకు సమ్మతమే" యని ఘోషించిరి. ఒక గోపాంగన లేచి నిలబడి, "బృందావనము మాకు సమ్మతమే" యనెను.

నందగోపుడు: స్త్రీలకు వేరుగా సమ్మతమని యర్థమా?

గోపాంగన: అట్లుకాదు. అది సర్వజన సమ్మోహనము, మహాసౌభాగ్యము. ముఖ్యముగా మన భోజనములకు తగు సంభారము కలసి బృందావనమునకు పోయినది గుర్తులేదా? అక్కడ

కేవల నిం[illegible] భాగమే! ఫల వృక్షములు చక్కగా పెరుగున
మహా వృక్షములు చల్లని నీడ నిచ్చును. కోనేళ్ళలో నీరు నిర
ల్లగా, [illegible] చెరువులలో పద్మములు
జల పక్షులు, మనుష్యుల బాటను ఎత్తియున్న కొంగలు...

గర్గ- (శ్రీకృష్ణుని [illegible] ఆవేశముతో చెప్పకో
పోవు చున్నాడు. నందుడు అది యిట్లనెను: "మనము బృందా
వనము పోవుట నిశ్చయము. వెంటనే మన గ్రామములనుం
డగను [illegible] బండ్లతో పరిమిత పదార్థ సంచ
ము తో తరలుదురు. వడ్రంగులు, కొంత పని నేర్చిన ఈ వ
నాటిలోని [illegible] కూడ వారితో కలసి తరలి వెళ్ళి గ్రా
నిర్మాణము చేయుదురు. అటుపైన నెల్లరము బయలు దే
టకు సంసిద్ధులము కావలెను."

[illegible] నిలబడి యిట్లనెను: "[illegible]
[illegible] గృహములను, [illegible] నిర్మాణము చేసి వ
పోవుట [illegible] పెంచుకొనుచున్న గోవులు మన
[illegible] గాని, ఫల వృక్షములు [illegible] గదా? మను
[illegible] నున్న పక్షులు పల్లెలనుండి [illegible]
ఆహారము లేదుగదా? వానిని కూడ గొనిపోవుట సాధ్యమా

[illegible] ఇట్లనెను: "వేద విద్యా పారంగతులై
మధురాపుర బ్రాహ్మణులు వ్రజ గ్రామములలో నా
లగుదురు. వేద ఘోషలతో దీవన పెట్టి గ్రామముల
క్షోభిల్ల [illegible]"

మృణాళిని: అయినచో నెల్లరకు సంతోషము.

16

జ్యేష్ఠ బహుళ ఏకాదశినాడు ప్రభాతవేళ వ్రజమందు
కాత్యాయనీదేవి యాలయమున ఘంటికలు మ్రోగినవి.
చతుర్వేద విశారదులైన మధురాపురాగత ద్విజులు ఋగ్యజు
స్సామ మంత్రములతో ఆశీశ్శంసనములు చేసిరి. ఆలయము
లోని పూజాశేషమైన పసపు కుంకుమలను తామరాకులలోనికి
స్వీకరించి, యశోదారోహిణులు దేవికి మ్రొక్కి, ఆలయ
ప్రాంగణము వెలుపల నిలబడిరి. ద్వారము నుండి చెరువుదగ్గర
మలుపుదాటి రెండెడ్ల గూడుబండ్లు చీమలబారుల వలె నిలచి
నవి. బండ్లలో గోపాంగనలు పసపాడిన మిసమిస మోముల
లతో, గుండ్రని సిందూర తిలకములతో, నాలుజడలపై మల్లె
దండలతో, రంగురంగుల పట్టుకంచెలలు ధరించి, పెద్దగా
మాట్లాడుకొను చుండిరి. చెరువున కవ్వల మలుపుతిరిగిన
బాటలో నిలబడిన బండ్లనిండ ధాన్యముల సంచులు, కొబ్బరి
బొండములు, కావడిపెట్టెలు! కొన్ని బండ్లలో గంగాళములు,
గుండిగలు, వంటపాత్రలు, గరిటెలు, పళ్ళెములు. వాని కెగు
వగా కొన్ని బండ్లలో వెలివాడలోని దాశవేశ్యల కుటుంబములు.
వారును గోపాంగనల వలెనే యలంకరించుకొనిరి. ఆ వెనుక
చెరువునుండి ఆలయముదాక గల బండ్లలో గోపాంగనలు.

కొందరింకను బండ్లెక్కుచు దిగుచున్నారు. బాలకులు బండ్లక్రింద ఏదో వెదకుచు బాటవెంట పరుగులెత్తు చున్నారు. కృష్ణు డెక్కిన బండిలో నెక్కవలెనని యుబలాటము! కృష్ణుని యశోదారోహిణుల బండిలో నెక్కుడు మనెను.

"కుర్రకుంకలు, ప్రయాణము చేసినవారు కారు, దారి బండ్లలో నెక్కినచో చెట్లవంక చేమలవంక చూచుచు నీకేమి కావలెనో పట్టించుకొనరు. నా బండిలో నెక్కరా, నాగన్నా!" అని సాగదీయుచు కోకిలమ్మ చాపలు మట్టి బండిలోనికి నెట్టు చున్నది. కృష్ణుడు చివరకు కోకిలమ్మ బండి యెక్కెను. బలరాముడు యశోదారోహిణుల బండి యెక్కెను. మిగిలిన బాలకులను తల్లులు నడుము, రెక్క బట్టి యెత్తి, తమ బండ్ల లోనికి విసరిరి. బాలకులు కూర్చుండక, ముందు తొట్టిలోనికి పోయి, కాడిమీదుగా పోతెక్కి ముందు బండ్లలోనికి దుముకు చుండిరి. బండ్ల కిటుకటు సమృద్ధముగా నిలబడి కదలాడుచున్న గోవులును గోవత్సములును ప్రభాతాతపములలో క్షీరాబ్ధి తరంగముల వలె మెరసి పోవుచున్నవి. బంతులవలె గంతులు పెట్టుచున్న దూడలు దొరల పెరటిలోనికి పోవుటకు చూచు చున్నవి. కర్రలతో నదలించుచు పశుపాలురు నడచుచున్నారు. కొందరీటెలను, ఖడ్గములను ధరించి, బండ్ల వెనుక నటునిటు సాగిపోవుచున్నారు. కొందరు విల్లమ్ములు పట్టిరి. నాలుగవ ఘడియలో బండ్లు ముందుకు సాగినవి. వెనుకవైపు ఆలయము నుండి సామవేద స్తోత్ర ఘోషములు, ఆశీర్వాదములు, జయ జయధ్వానములు మిన్నుముట్టినవి. బండ్లు సాగి దక్షిణవైపునను రెండు మలుపులు తిరిగి, గ్రామమున కుత్తరముగా ప్రదక్షిణ

గమనము చేసి పూర్వాభిముఖముగా పయనము సాగించినవి. బండ్లలోని గోపాంగనలలో కొందరు పుష్పములను ఈతాకు చాపలపై పోసి, సూది దారములు తీసి, మాలికలుగా గ్రుచ్చుచున్నారు. మాలిక లందించు చుండగా, ముందు, వెనుక బండ్లలోని వా రందుకొనుచున్నారు.

మృణాళిని: అబ్బబ్బ! ఈ మగవారి కెంత తొందర. తోచనీయరుగదా! రాత్రి మా దొడ్డిలో [illegible]ధనము విరియ బూచినది. పారిజాతము క్రింద గుట్టలు పోసినట్లు పుష్పములు రాలినవి. పొగడచెట్టు కొమ్మ గుప్ప మనుచున్నవి. విదలించి నచో బుట్టెడు పువ్వులు రాలియుండెడివి. రాత్రి యనుకొను చునే పరుంటిని. ఉదయమున మా పెనిమిటి తొందర పెట్టగా మరచిపోయి బండి యెక్కితిని. ఇక మా దొడ్డియంతయు నడవి గాచిన వెన్నెల!

ఇట్లు వివిధ సంభాషణలు చేయుచు నలియకయే ప్రయాణము సాగెను. పదునారవ గడియకు మర్రిచెట్ల క్రింద బండ్లు నిలిపిరి. బంతులు విసరినట్లు పిల్లలు బండ్లలో నుండి దుమికిరి. ఎల్లరును దిగి వనులలో నిలువగా గోపకులు గుండిగలు దింప గడ్డపెరుగన్నము పెద్ద ముద్దలు చేసి, నిమ్మకాయ పచ్చడితో తామరాకులలో పెట్టి యిచ్చిరి. ఆకలితో పిల్లలు గబగబ మెక్కిరి. ఒకడు మంచినీళ్ళనెను. ఇంకొకడు కారము కారమని చేతులు విదలించి యేడ్చుచుండెను. భుజించుట పూర్తి చేసి ఎల్లరును సమీప తటాకమున నీరములు గ్రోలి, కాలు చేతులు కడిగికొని, బండ్లెక్కిరి.

17

సూర్యాస్తమయమునకు ముందుగా బండ్లు యమునానది దక్షిణ కూలమునకు చేరుకొనినవి. కూలము ప్రక్కనున్న బాటలో సాగుచున్నవి. తూర్పునకు మలుపు తిరిగి, కొంచె ముత్తరాభిముఖముగా బాట యున్నది. దూరమున పశ్చిమ కూల మందున్న జలములపై సూర్యాస్తమయ శోభలు ప్రతి బింబించు చున్నవి. తదేక దృష్టితో చూచుచున్న బాలకులకు సూర్యాస్తమయ దృశ్యము తలక్రిందులుగా ప్రతిబింబించి వింతగా నుండెను. దిగుచున్న సూర్యుడు ఉదయించుచున్నట్లు భ్రమగొలుపు చుండెను. చిన్న చిన్న పిట్టలు గాలిలో మొగ్గలు పెట్టుచు గుంపులుగ నది నీటిపైకి వ్రాలి నీటిలో ముక్కు ముంచు చుండగా సూర్యబింబమును కదలించి వేడివేడిగా భుజించు చున్నట్లుండెను. పాలపుంతను ఎర్రని భస్మము చల్లి, మంత్రించి, లోకములను నిద్రాభిముఖులుగా సమ్మోహనపరచుచున్నట్లు, తెలియకుండగనే దిక్కులలో చీకటు లలముకొనెను. పడమటి కూలమున పొత్తుగా పెరిగిన దుబ్బు మొక్కలలో నుండి అప శ్రుతులను శ్రుతులుగా మలచి మేళవించుచున్న పాటలై కీచు రాళ్ళ శబ్దములు వినిపించు చున్నవి. క్రిమికీటకాదులు నిశా చరులై సందెలకడ మేలుకాంచి, బిలగృహములు వెలువడి,

గృహకృత్యములకని, వివిధ జీవనోపాయ వృత్తులకని, యథేచ్ఛముగా తిరుగ బారంభించినవి. కాలపురుషుడను కాపాలికు డుచ్చరించుచున్న నిశాహోమ మంత్రముల వలె దూర సమీపముల నుండి ఎడనెడ నక్కల కూతలు వినవచ్చెను.

బండ్ల నుండి పోలు మీదుగా దూకి, పగ్గములు పట్టి నడపుచున్న పురుషులు టంగులకు వ్రేలాడుచున్న దీపములను వెలిగించిరి. బంతులవలె గునగున పరుగులెత్తుచున్న గిత్తల మువ్వల శబ్దములు జీవుల రోదలను ప్రణవనాద గుళికలుగా మార్చి బ్రహ్మాండ భాండములలో పుటము పెట్టినట్లు తాళ లయాత్మకముగా వినిపించుచుండెను. ఒక చిన్నపల్లెకు సమీపమున దక్షిణదిశగా నున్న బీళ్ళలో బండ్లనాపిరి. బండ్లను సువిశాలమైన మండలాకారముగా నిలిపి, ఎడ్లను విప్పి, బండి చక్రములకు కట్టి మేత పెట్టిరి. ఆముదపు దివిటీలు వెలిగించిరి. నడిమి భాగమున మునుక దుప్పట్లు పరచిరి. బాలకు లటునిటు పరువులెత్తుచు దుప్పట్లుదాటి చీకటిలోనికి పోవుచుండుట చూచి, రణగోప్పుడు, "ఇక్కడ పెద్ద పెద్ద పిశాచములున్నవి. అటుపైన మీ యిష్టము" అని గద్దించెను. బాలకులు దుప్పట్లపైకి సర్దుకొని బుద్ధిగా కూర్చుండిరి. వారి కెదురుగా నున్న కృష్ణుడు మెల్లగా పద్మాసనమునకై కాళ్ళు ముడచి పెట్టుచుండెను. అది చూచి గోపాంగనలు గుల్లున నవ్వుచు, "కృష్ణా, నీవు యోగము నేర్చుకొని పిచ్చి చేష్టలు చేసినచో ఊరకొనునది లేదు. ఇది యసలే దేశము గాని దేశము. ఇప్పుడు జనులను పైకెక్క

లాడించితిమి, ఇక నా బాధ వర్ణింప నక్కఱలేదు. ఇంతకును నీవు పద్మాసనమును తొలగించి తిన్నగా కూర్చొందువా, లేదా?" అని సన్నని కీచుగొంతుకలతో బెదరించిరి. కృష్ణుడు మందస్మితము చేయుచు "నేడు పద్మాసన మక్కఱలేదట! అందరును కాళ్ళు చాపుకొని కూర్చుండుడు. కత్తిపీటలవలె కూర్చుండుడు." అని యాటలు పట్టించెను. పిల్లలట్లే కూర్చుండిరి. అందరు నోంకారము ప్రారంభించిరి. "అదిగో, అదిగో! వద్దంటివా?" అని గోపాంగనలు వేలెత్తి భయపెట్టుచునే, నోడలెరుగక కూర్చుండిరి. ఓంకారధ్వనులు గాలిలో గిరగిర తిరిగి ఉత్థానము లయ్యెను. మృణాళిని బాహ్యస్మృతి తప్పి, సన్నని మంద్రకంఠముతో గానిరాగ మారంభించెను. సుకుమారమైన నడుమున కటునిటు చేతులుంచి ముందునకు, వెనుకకును, పాదన్యాసము చేయుచు నృత్తమారంభించెను. ఆమె వెనుక పద్మిని, ఆమె వెనుక మిగిలినవారు— వరుసగా మండలము కట్టుకొని సన్నని గాత్రములతో నృత్తగాన మారంభించిరి.

"ఏమి సొగసు? వేళగాని వేళ, దేశము గాని దేశమున ఈ వైతెక్కఱ మేమి? ఇంతకును ఆ వయస్సులో నున్నది ఆ దోషము!" అని గుంజుకొనుచున్న కోకిలమ్మ మెల్లగా నోడలెరుగక, చప్పట్లు చరచుచు,

"పాలుపేడే గోపికమ్మ—
గోపాల—బాలుడేడే?

ఇహాపరమ్ముల అడవులందున
బ్రతుకు సాగిన బాటలోన
పెదవులాడే బాలుడేడే?"

అని మిగిలిన గోపాంగనలతో గలసి చిందులు త్రొక్కెను.

"వీరి కేమైన మతులు పోయినవా? ఈ స్త్రీ జాతి కేదో సృష్టిలోనే బుర్ర వంకర యున్నది" అని పలుకుచు నవ్వుచున్న రణగోపుడు క్షణాములలో నాడలు తెలియక, గుప్పిడులు బిగించి, చేతులను పైకి విసరుచు,

"జై గోపాలా! జై జై గోపబాలా!
గోపికాలోల! గోపాంగనా పరిపాల!"

అని భూమికి రెండు గజము లెత్తుగా నెగిరి దుప్పించుచుండెను. వాని వాలకము చూచి నవ్వ టారంభించిన యొక్కొక్కడే చిందులు త్రొక్క టారంభించెను. స్త్రీల మండలి లాస్యము చుట్టును పురుషుల మండలి తాండవము! ప్రదక్షిణ గతులతో ఆ గమనము గ్రహ గతులవలె నుండెను. కొన్ని లిప్తలలో దంపతులు తెలియకయే చెట్టలు పట్టుకొని యెగిరిరి. భార్యకు భర్తయు, భర్తకు భార్యయు చీకటిలో బాలకృష్ణుని వలె కని పించిరి. మిగిలినవారు కాగడాలు పట్టుకొని దూరమునకు బోయి దగ్గరకు వచ్చుచుండిరి. ఆ దృశ్యము చూచిన యశో దయు, రోహిణియు తమ కన్నులను తామే నమ్మలేక పోయిరి.

యోగమాయ వారిపై ప్రసరించినట్లు లేదు! గడియ కాలము నకు బాలకుల ప్రాణము వాపిరి. ఒడలు తెలిసి స్త్రీ పురుషులు సిగ్గుతో నెవరి తావులకు వారు సర్దుకొనిరి. కృష్ణుడొక కాగడా పట్టుకొని, గోపాంగనల మొగములు చూచి, "ఎట్లున్నది?" అని నవ్వెను.

మృణాళిని : నీ మొగమువలె నున్నది. సిగ్గులేదా! నీ కీ తప్పుడు యోగమును నేర్పిన వా డెవడు? వాని నవవలె గాని, నిన్నని యేమి లాభము?

పద్మిని : ఏమమ్మా! యశోదా! ఇప్పుడైన నమ్మెదవా, నీ కుమారుడు చేయుచున్న ఘనకార్యము?

యశోద : ఇంత తడవు ఇన్ని చేష్టలు చేసినది మీరే గదా! కృష్ణుండి తన వేళకు తాను యోగసాధన చేసెను. అది తప్పయినచో మీ బిడ్డలు కూడ చేసిరి గదా!

కుమారి : కొడుకును వెనక వైచుకొని వచ్చుటయే గాని నుందలింత మను బుద్ధి లేదు... రేపటినుండి బృందావన మున మన యిండ్లు చాల దూరముగా కట్టుకొందము. ఆ తల్లి కొడుకుల ఇల్లొక్కటి ఎక్కడనో దూరముగా నుండును.

హైమవతి : ఏ డక్కడకు గాడని నమ్మక మేమి? పిల్లలో, పిడుగో! ఇది యేమి జన్మ? ఎక్కడను చూడలేదమ్మా!

కృష్ణుడు : నాకు మీ దగ్గరకు రావలసిన పనిలేదు. పరిపరివిధముల [illegible] కొని బాలల వెంట పడుదురు. ఇక [illegible] ఇంటికి రానీయను! మీరు నా వెంట తిరుగుచుండవలెను.

పద్మిని : వయస్సునకు తగిన మాటలేనా యివి? మురింగి మురింగి యని ముద్దు పెట్టుకొన్నచో మరుక్కన పట్టుకొన్నదట!

కృష్ణుడు : ఏమీ ముద్దు పెట్టుకొనుడు!

"నోరు మూయ్యాగా, [illegible]"! అని కోకిలవాణి కృష్ణుని బుగ్గలు నొక్కి ముద్దు పెట్టుకొనెను.

[illegible] : అంతే అగాతే! అదే పద్ధతి! [illegible] యీ ముసలి దానికి కొడుకు పుట్టెను.

గిరిసుక్త : మనస్సులో నెవరికే కోరికలున్నవో వారా భావములో కోపగింతురు.

రణగోపుడును, మరికొందరు పురుషులును బండ్లనుండి గుంపిగలు దింపిరి. ఎల్లరును బాటలు తీర్చి నిలిచిరి. తామరా కులతో పెసగన్నపు ముద్దలు అందింపబడినవి. కొందరు గంగాళములను సాయము పట్టి, చీకటిలో సమీప తటాకమునుండి నీరు గొనివచ్చిరి. బోనము లారగించుచు పూర్తియైన స్త్రీలును

బాల బాలికలును దుప్పట్లపై పండుకొని నిద్రించిరి. పురుషు
కాగడాలు వెలిగించుకొని, గుంపులు గుంపులుగా చేరి రా
యంతయు వంతులపైన మేలుకొని కబుర్లు చెప్పకొను చుండి
తూరుపు తెల్లవారు చుండుట, చెట్లపై పిట్టలు కదలు చుండు
గమనించి, ఎల్లరు తటాకమున కేగి స్నానములు ముగిం
కొని వచ్చిరి. గడియ కాలవ్యవధిలో స్త్రీలందరును ఆవు
పాలు పిండి, గంగాళములలో నింపిరి. అందరును యథే
ముగా క్షీరములు గ్రోలిన వెనుక మరల బండ్లు సాగినవి.

18

అపరాహ్ణము దాటువరకు ప్రయాణము యమున యొడ్డున బాటవెంట సాగెను. ఇరువదియైదు గడియల ప్రొద్దున యమునాకూలము నుండి ఆగ్నేయముగ మలుపు తిరిగిన బాట లోనికి బండ్లు ప్రవేశించెను. సన్నని మబ్బులమాటు నుండి కాయుచున్న గ్రుడ్డి యెండలో వాతావరణము ఉడుకబెట్టు చున్నట్లుండెను. అంత వేడిమి ఆ గ్రుడ్డి యెండకు ఎక్కడిది? [illegible] గడ్డివైపున నుండి అడవులు తగులబడుచున్న ప్రదేశము దాటివచ్చిన గాలులవలె వెచ్చని [illegible] వీచెను. కనుచూపు మేరలో అడవులే లేవు. లేకపోగా క్రోసెడు దూరమున నొక పెద్ద జలాశయము కూడ నున్నది. చల్లని పిల్లగాలులు సోకవలసిన హద్దులలో భయంకరమైన వెచ్చని గాడ్పులు ఒక సీమగా నేర్పడి బాటపై [illegible] [illegible] చూపుచుండగా ఆ ప్రదేశమును దాటుచున్న బండ్లలోనివారికి అగ్నిగుండము దాటుచున్నట్లుండెను. జలాశయము దాటినంతనే మరల చల్లని కుమార సమీరములు స్పృశించి ప్రాణములు నిట్టూర్చినట్లయినది. ఉక్కిరిబిక్కిరి నుండి ఆరుబయలు లోనికి ప్రవేశించినట్లుండెను. అంత పెద్ద తటాకము చుట్టును జనుల రాకపోకలు లేవు. జంతువులు

గూడ చుట్టుపట్టులలో కనుపింపలేదు. ఇంటిపై పక్షులు ఆ తటాకమును తప్పకొని పరిసరసీమలలో మాత్రమే గగన యానము చేయుచుండెను.

అది కాళియ మనబడు పెద్ద మడుగు. యమున నుండి పూర్వ మెపుడో పుష్కరములకు గండిపడి పాయ తేలగా ఆ ప్రదేశమంతయు జలమయ మయ్యెనట! ఆ కాలమున రఘు రాముని తమ్ముడు లక్ష్మణుని కుమారుడైన చంద్రకేతువు ఆ ప్రాంతములకు పరిపాలకుడు. అతడు ఆ ప్రదేశమును బాగు చేయించి గండిపూడ్చి తూము పెట్టించి దానిని తటాకముగా వేసు చేసెనట! అప్పటిలో చుట్టుపట్టులలోని యిరువది గ్రామ ములకు నీ తటాకము జలాధారముగ నుండెడిది. దానిక్రింద పొలములు సాగుచేయబడి గోధుమపంటలు, యవధాన్యములు పుష్కలముగ పండి గ్రామవాసులను పోషించు చుండెడివి. ఇంతలో రమణక ద్వీపమున నొక విచిత్రము జరిగెను. నాగ లోక వాసులు వచ్చి ఆ ద్వీపమున నిత్యము విహరించుచుందురు. గరుడుడు అప్పుడప్పుడు తన పరివారముతో వచ్చి అకస్మికముగా స్వేచ్ఛగ విహరించుచున్న సర్పములపై బడి వేటాడి విందు చేసికొని పోవుచుండెడివాడు. చివరకు సర్ప లోకమునందలి పెద్దలు గరుడునితో నొక సంధి చేసికొనిరి. రమణక ద్వీపమున స్వేచ్ఛావిహారములతో సుఖజీవనము చేయుచున్న సర్పములను గరుడుడు గాని వాని అనుయాయులు గాని హింసించనట్లు వాగ్దానము పొందిరి. దానికి ప్రతిగా నాగరాజులు గరుడునికి

ఇష్టమైన పదార్థములను అనుదినము తెచ్చి యొక వేదికపై పెట్టిపోవు చుండును. గరుడుడు వానిని తినిపోవుచుండును. ఒక నాడు కాళీయుడను సర్పరాజు భార్యలతో విహరించుచు, ఈ గరుడుడు నన్నేమి చేయును— అని దర్పముతో వేదికపై నుంచిన కానుకలను తాను భార్యలతో కూడి విందుచేసి కొనుచుండెను. ఇంతలో గరుడుడు వచ్చి చూచెను. జరిగిన దానికి అభిమానపడి కాళీయునితో పోరాడెను. కాళీయుడు ఓడిపోయి చిత్ర విచిత్రపుటల గమనములతో పారిపోయెను. కాళీయుని భార్యలు మాత్రము పారిపోలేక గరుడునికి నమస్కరించిరి. గరుడు డిట్లనెను.

"ఛీ! నీచులారా! భయపడకుడు. విష్ణుసేవకులు స్త్రీలను పీడించు నంతటి దుష్టులు కారు. మీ భర్తను మాత్రము చీల్చి చెండాడెదను." అని వారికభయమిచ్చి కాళీయుని వెన్నంటి తరిమెను. కాళీయుడు నేరుగా వచ్చి యీ మడుగున దూరెను. గరుడుడు మడుగు తీరమునగా నిలిచి చూచి చేయునది లేక వెనుదిరిగి పోయెను. తరువాత కొంతకాలమునకు కాళీయుడు పోయి భార్యలను తెచ్చుకొని యీ మడుగున కాపురముండెను. అప్పటి నుండి యిదియే వాని నివాసము. అతని ఘోర విషాగ్నులతో నీరు కాకలెత్తి పరిసరములను ఉష్ణగుండము వలె నిలుపుచున్నది.

"పూర్వము త్రేతాయుగమున సౌభరి యను ముని

[illegible] స్నానము చేసి తపస్సు చేసికొనుచుం[illegible]
[illegible] స్నానము చేయుచుండగా గరుడుడును, [illegible]
[illegible] వచ్చి ఈ హ్రదమునగల మత్స్యములను [illegible]
[illegible] లో నున్న సౌభరికి ఆ మత్స్యముల [illegible]
[illegible] అతడు ప్రయత్నముగ గరుడునిపై కో[illegible]

"[illegible] చెంతపు సమీపమునకు వచ్చినచో భస్మము[illegible]
[illegible] నీ వారిని కూడ [illegible]
అని [illegible] అప్పటినుండి గరుడుల కది దిగ్బంధ[illegible]
[illegible] ఈ మడుగులో సుఖజీవనము [illegible]
[illegible] [illegible] బండల వెనుక, ముందుగా [illegible]
[illegible] పురుషుల కందరకును ఈ కథ [illegible]
[illegible]:

"[illegible] ప్రవేశించు [illegible]
[illegible] ఆ నూతన [illegible]
[illegible] మందలి [illegible] వెడిసి [illegible]
[illegible] ఈ [illegible] పోనీయరాదు. మన [illegible]
[illegible] ప్రవహించుచున్నది. [illegible]
[illegible] గ్రామముపై [illegible]
[illegible] గ్రామ నిర్మాణము చేయించి[illegible]
[illegible] మనవారు ఆ దిక్కునకు [illegible]
పోవలెను. దక్షిణమున కూడ కొంతదూరమున నొక [illegible]

మున్నది. దాని కన్నుల నడుమ వేద విదులగు బ్రాహ్మణుల పల్లెయొకటి యున్నది. అందుకొన్ని ముని కుటుంబములున్నవి. ఆ మునుల పిల్లలతో కలసి మన పిల్లలును వేదాధ్యయనము చేయవచ్చును."

వారిట్లు సంభాషణలు జరుపుచుండగా, బాట కెడమ ప్రక్క తూర్పు దిక్కుగా నున్న మహావృక్షములలో కొన్ని ఖండింపబడి వాని మోడులు మిగిలియున్నవి. టేకుచెట్లు, రావి చెట్లు, రేనుగలు, కంబచెట్లు, వేపచెట్లు, నింబవృక్షములు నొత్తుగా పెరిగి క్రిక్కిరిసి యుండగా, ఈ పక్షము దినములనుండి నందాదులు చెట్టు వదలి చెట్టు కొట్టించి ఆ కలపతో గృహ నిర్మాణము చేసిరి. మిగిలిన చెట్లు స్వేచ్ఛగా పెరుగగలవని గర్గులు చెప్పిరి. బాట కెడమప్రక్క చెట్లుకొట్టిన మోడుల నడుమ నుండి పొలాల గట్లమీద నుండి బండి చక్రముల జాళ్ళతో నలిగిన డొంక యేర్పడినది. ఆ డొంకలోనికి మొట్ల బండ్లు వరుసగా మరలింకె పరుగులెత్తినవి. సూర్యాస్తమయ సమయమునకు వ్రజవాసులు వారందరును ఆబాలగోపాలముగా బండ్లు దిగి తమతమ కేర్పరచిన గృహములముందు నిలబడిరి.

ముంగిళ్ళు ఆవుపేడతో నలుకబడి ముగ్గులు తీర్చి యున్నవి. ప్రతి గృహమునకును ముందు కొయ్యస్తంభముపై దీప మమర్చబడి వెలుగుచుండెను. కుటీరములన్నియు నిట్టుకలు పేర్చి మట్టిగొత్తి ఆవుపేడతో నలుకబడి చుక్క ముగ్గులు దిద్దబడి యున్నవి. క్రొత్తగా పసపురాచి కుంకుమ చుక్కలు పెట్టిన

గుమ్మములో నిలబడి చూచినచో గోడ్డిలోని తులసి
కోట కనుపించుచున్నది. ప్రతి [illegible] ముందు వెను
కల [illegible] [illegible]. [illegible]ములు బాటల కలుసినట్లు [illegible]
తీర్చి దిద్దినట్లు నిర్మింపబడి యున్నవి. ఉత్తరమువైపున కైదు
బాటలు, దక్షిణమువైపున కైదు బాటలు. బాటలు కలసిన
చోట సుందరమైన బయలులో నెత్తైన వేదికతో తూర్పు
నుండి పడమటి కొక మంటపము నిర్మింపబడి యున్నది. గ్రామ
మున కుత్తరదిశలో బాటల కవ్వల తూర్పునుండి పడమరకు
[illegible] నిర్మింపబడినవి. ఈశాన్యదిశలో నుత్తరాభి
ముఖముగా చిన్న కాత్యాయనీదేవి ఆలయము. అందలి విగ్ర
హము [illegible] వజ్రగాత్రము మందలి కాత్యాయనీ
దేవి విగ్రహము [illegible]. దాని నేత్రాల భర్తలలో శిల్ప
నిపుణు [illegible]. [illegible] దేవతతో [illegible] యున్న సమీపము
[illegible] కాత్యాయనీదేవి విగ్రహమును
నిర్మించి [illegible]. ఆలయమునకు వెనుకగా [illegible]ముల
[illegible], యోగ విద్యానిపుణుడు,
జ్యోతి[illegible], వస్తు శాస్త్రజ్ఞుడు, నుపాధ్యాయుడు
నగు [illegible] గృహము, ఆలయమునకు తూర్పు
వైపున నిర్మింపబడినది.

[illegible] లంపనను బల్లు దిగి యిండ్లలోనికి పోయి
చూడగా [illegible] నిర్మింపబడిన వంట యింటి సామగ్రి,
పాత్రలు, [illegible] సంభారములు సిద్ధముగా సమర్పబడి

యున్నవి. వారు స్నానములు చేసి పశువులకు పాలు పితికి, యిండ్లలో పాలు పొంగించిరి. కృష్ణ బలరాములును మిగిలిన పిల్లలును క్షీరము గ్రోలి మంటపము వేదికపై బారులు తీర్చి పద్మాసనాసీనులైరి. పురుషులందరు కొన్ని యిండ్ల ముంగిళ్లలో దీపములు పెట్టుకొని, ఇంకను మిగిలియున్న కుటీర నిర్మాణములకై వ్రడంగము పని చేయుచుండిరి. గడచిన పదును దినములును వారు రహోరాత్రములు పని చేసిరి. పనితొందరలో మునిగియుండి గుంపులుగుంపులుగా చేరినవారికి అన్నపానీయము లిచ్చుటకే కొనిపోబడు చున్నవి. వారి దృష్టిలో అది యొక గ్రామమువలె గాక ఒకే గృహమువలె కనుపించు చున్నది. పని యున్నవారికి యీ సృష్టి యంతయు నొక గృహమే! కర్మ యోగమున కింతటి సామర్థ్య మున్నది?

గోపబాలుర లెక్కకే పనిలేని వారుగా కనిపించు చున్నారు. వారి కింతియును క్రీడగా నున్నది. మంటపమున నాసీనులైన పిల్లలందరు మౌనము వహించి యుండగా, శాంతి గోపుని పుత్రిక రాధయు కృష్ణుడును ఆ పిల్లల కెదురుగా వేరుగా కూర్చుండిరి. అందరును కన్నులు మూసి ప్రణవనాద మారంభించిరి. కృష్ణుడు వేణువు ధరించి తాను క్రొత్తగా నేర్చిన మంద్రషడ్జము నొకే స్వరము నుత్పాదించెను. అది బాలకుల ప్రణవనాదముతో కలసి వినిపించుచున్నది. క్రమముగ వంశీనాద స్వరమే విస్పష్టమై దానియందు మిగిలిన వారి కంఠనాద

ములు లీనమైనవి. అందరికిని పరవశస్థితి కలిగెను. ఆ స్థితిలో వారందరును దేహము లచ్చటనే యుండగా గగన వీథుల కెగిరి విహరించు చున్నారు. ఒక్కొక్క బాలుడే ఒక్కొక్క కుటీర మున దూరి నాదమయుడై తుమ్మెదవలె విహరించుచుండెను. కుటీరముల యందలి స్త్రీపురుషు లెచటి వారచట దేహములు మరచి నాదమున లీనమై ఎగిరి వచ్చిరి. వారితో గోవులును గోవత్సములును పరవశించి నిమీలిత లోచనములతో గగన వీధులలో చరించుచున్నవి. అందరును తేలి తేలి పోవుచు యమునా నదీతీరము చేరిరి. యమున నీటి యలలు తాకకుండ గాలిలో నదీ విహారములు చేయుచుండిరి. నలుదిక్కులనుండి నెమళ్ళు మూగిరి వచ్చి పింఛములు విప్పి నాట్యములు చేయు చున్నట్లును, పారిజాతములు, గిరిమల్లెలు, పొగడపూలు చెట్లపై నుండి తమపై వర్షించుచున్నట్లు నెల్లరకును దృశ్యములు కను పించెను. తాము విడచివచ్చిన వ్రజగ్రామములలోని యిండ్లలో పెరడులలో తాము సంచారము చేయుచున్నట్లు, యింటను వేద ఘోషలు వినిపించుచున్నట్లు అరుగులపై హోమధూమములు దక్షిణావర్తములై తిరుగుచున్నట్లు గోచరించెను. కాత్యాయనీ దేవి యొక్క శిశువునెత్తుకొని వ్రజగోకులము నుండి బృందావన మునకు రాకపోకలు చేయుట కనుపించెను. కృష్ణుడు వేణునాద మును నిలిపెను. బాలురు ప్రణవనాద మాపిరి. గ్రామవాసు లెల్లరు నెచ్చటి వారచ్చట నిలిచిపోయిన తమ్ము తాము గుర్తించు కొని మరల గృహ కార్యోన్ముఖులైరి.

19

పరాశరుడు గుహా ప్రవేశము చేసెనని కృష్ణద్వైపాయ
నుని వలన నెరిగిన సాందీపని కాశీ పట్టణమునకు పోయి కాశీ
రాజు కొలువున చేరెను. అచట మహా విద్యాపీఠము నందొక
శాఖకు నుపాధ్యాయుడుగా పండితులచే స్వీకరింపబడి శిష్యులకు
వేదాంగములను అభ్యసింప చేయుచుండెను. కొంతకాలమునకు
జ్యోతిశ్శాస్త్ర పండితులతో వివాదము సంభవించెను. కాశీ
రాజు మధ్యస్థుడుగా నుండగా పండితులు సాందీపనితో వాదిం
చిరి. జ్యోతిర్విద్య వేదాంగమనియు అది పూర్వయుగముల
నుండియు బ్రహ్మర్షులచే వర్ధిల్లినదనియు సాందీపని ఋజువు
చేయుటకు చూపిన ప్రమాణములను పండితులలో కొంద రంగీక
రింప లేదు. త్రేతాయుగమున శ్రీరాముని జన్మకాల గ్రహ
స్థితులు రామాయణమున వాల్మీకిచే నిర్దేశింపబడిన వనియు,
వారికి సమకాలికుడైన వశిష్ఠ మహర్షి దశరథ మహారాజునకు
ముహూర్తాదులు నిర్ణయించెననియు సాందీపని చెప్పగా, శంఖ
లిఖితుడను తక్షశిల పండితు డిట్లు వాదించెను.

“రామాయణ కథ ఎప్పుడో జరిగిన మాట వాస్తవమే
గాని అందెక్కువ భాగము కల్పితము.”

సాందీపని : దానికి ప్రమాణ మున్నదా?

శంఖలిఖితుడు : అన్నిటికిని ప్రమాణములు లభింపవు. కొన్నిటిని ఆత్మ ప్రమాణమున గ్రహించి తెలిసికొన వలెను. వాల్మీకి రామాయణము అని వ్యవహరింపబడు గ్రంథము రాముని సమకాలికుడు రచించినది కాదు. గ్రంథమందలి భాషను బట్టి అది అర్వాచీన మని తెలియుచున్నది. యవన విద్యాపీఠమున యవన గురువులు భాషాతత్వశాస్త్రమను నొక క్రొత్త శాస్త్రమును స్థాపించి సిద్ధాంతీకరించిరి. దాని ననుస రించి పరిశీలించినచో నే గ్రంథమందైన ప్రయోగింపబడిన భాష ఎప్పటిదో తెలిసికొన గలము. ఆ ప్రమాణమును బట్టియే రామాయణ గ్రంథము ఈ సమయమనే రచింప బడినదని నిర్ణయమైనది.

సాందీపని : నిర్ణయము చేసినది యవన గురువులా? వారిది సీమ ప్రమాణమా?

శంఖలిఖితుడు : అవును. అంతేకాక రామాయణాదుల యందు నిర్దేశింపబడిన జ్యోతిశ్శాస్త్ర వాక్యములు యవనుల జ్యోతిర్విద్య మన బ్రహ్మావర్తమునకు వచ్చిన తరువాత రచింప బడినదని సూచించుచున్నవి.

సాందీపని : అయినచో వేదసంహితల యందలి జ్యోతి శ్శాస్త్ర విషయ మేమి?

శంఖలిఖితుడు : మీ రట్లు వాదించినచో ప్రవాదముతో పెల్లగించికొని పోవును. వేదమే లవణాసురుని కాలమునుండి యవనులతో మన భూమికి దిగివచ్చినది. యవనుల బోధనలను మనవారు సంస్కృతమున రచించి వేదములుగా నభ్యసించిరి.

సాందీపని : బాగున్నది. సూర్యుడు పశ్చిమమున నుద యించు చున్నాడన్నట్లున్నది. ఒక యుక్తి చెప్పెదను. చేత నైనచో దానిని పూర్వపక్షము చేయుము. ఋగ్వేద సంహి తల యందలి జ్యోతిర్విద్యా ప్రతిపాదకములగు మంత్రములకు యవనులు సమన్వయము చెప్పి అందలి జ్యోతిశ్శాస్త్ర విషయ ములను బోధింపగలరా?

శంఖలిఖితుడు : బోధింపగలరు. పండ్రెండు మాసముల, పండ్రెండు రాశుల సంవత్సర చక్రము, దాని గణితములును నేడు యవన విద్యాగురువులచే బోధింపబడు చున్నవి.

సాందీపని : నక్షత్రముల శాస్త్రము వేద బ్రాహ్మణ ములలో విపులముగా వర్ణింపబడినది. యవన శాస్త్రమున నక్షత్రముల పేర్లైన నున్నవా? దర్శపూర్ణమాస మనబడు సూర్యచంద్రాత్మకమైన మాసవిభాగము యవనుల శాస్త్రమున గలదా? నిత్యజీవితమున చంద్రకళ లిచ్చు శుభాశుభములు దర్శపూర్ణమాస యజ్ఞములలో వర్ణింపబడినవి. వాని ప్రసం గము కూడ యవన శాస్త్రమున లేదు కదా! సౌర చాంద్రి సావన బార్హస్పత్య సంవత్సరముల భేదములను యవనా

చార్యుల చేత ఒప్పింపగలరా? లేక వారి శాస్త్ర గ్రంథములలో నుద్ధరించి చూపగలరా?

శంఖలిఖితుడు : నాకు యవన శాస్త్రములలో విశేషము పరివేశము లేదు.

సాందీపని : వేదాంగములలో నున్నదా? రెండింటి యందును సమానమే నీ పాండిత్యము.

శంఖలిఖితుడు : అట్లు కాదు. మీరు సుబలుని యవన విద్యాపీఠమునకు యాత్రచేసి యవన ప్రధానాచార్యులతో వాదింపుడు, మీ పాండిత్యము బయటపడును.

సాందీపని : అది తమరు చెప్పనక్కరలేదు. ప్రస్తుతము మీ రోటమి అంగీకరించినట్లేనా?

శంఖలిఖితుడు : శిరస్సు వంచెను. కాశీరాజుతో సాందీపని యిట్లనెను.

"మహారాజా! తమరు మధ్యస్థులు. ఇపుడు శంఖలిఖితులు చేసిన వాదము వీరిది కాదు. ఇది యవన విద్యాపీఠాచార్యుల కుతంత్రము. ఇది దేశమున విపత్కరమైన అగ్ని జ్వాలవలె నలుమూలల నుండి రగుల్కొనుచున్నది. నేనింతటితో విరమింపను. ఒక్క శంఖలిఖితుని పరాజితుని చేసిన నో దేశము బాగుపడదు. కోటిగొంతుక లిట్టివి దేశమున కొల్లై

కూలుచున్నవి. దీనికి మూలచ్ఛేదకముగా నేను యవనదేశ మునకు పోయి అచ్చటి ప్రధానాచార్యులను పరాజితులను చేసి వచ్చెదను. మీరు సాక్షులుగా నుండుడు. నేను గెలిచి వచ్చినచో మీరీ సందర్భమును బ్రహ్మావర్త మందెల్ల నుద్ఘోషింపవలెను.

ఇట్లు పలికి సాందీపని హుటాహుటిగా సుబల విద్యాపీఠమునకు పోయి అచటి పండితులను కలసికొనెను. శాస్త్రవాదన కాహ్వానింపగా వారంగీకరించి ఏడుదినములు వాదించిరి. సంవత్సర చక్రమును అయిదు సమభాగములుగా విభజించు నట్టి పంచార చక్రమును గూర్చియు, అందలి చంద్రలోకవాసులగు పితృదేవతలను గూర్చియు, పిండోత్పత్తి క్రమమును గూర్చియు సాందీపని ప్రశ్నించెను. వారేమియు చెప్పలేక పోయిరి. "మీ యవన శాస్త్రములలో నెచ్చటనైన నీ యంశము లున్నవేమో పరిశీలింపుడు. నేను వేచియుండెదను. అట్లే అర్ధమాసములు, అర్ధగర్భములు, ఋతు షట్కము, ఋతుపంచకము, అధిమాసము మున్నగు వాని ప్రసక్తి మీ శాస్త్రములలో కలదేమో పరిశీలింపుడు. ఉన్నచో బోధింపుడు. లేనిచో నోటమి యంగీకరించి అధికారికముగా నాకు జయపత్రి మును వ్రాసి యిప్పింపుడు. దానిని బ్రహ్మావర్తమందు ప్రచారించెదను" అని యాజ్ఞాపించెను.

యవన గురువులు మొగములు చూచుకొనిరి. అందొక డిట్లనెను: "మేము జయపత్రమును లిఖించి యిచ్చుట కంగీక

రింపను. మా సంప్రదాయము ననుసరించి మా శాస్త్ర రహస్యములను మీ భావివారికి చెప్పుచున్నాము. మాది సమదృష్టి. మా కెల్లరును నొక్కటియే. బ్రహ్మావర్తమని యవన దేశమని రోమక దేశమని సంకుచిత భావములు మాకు లేవు.

సాందీపని: విద్యా గంధము లేని ప్రజలను మోస గించుట తెలియునా?

యవనగురువు: అధిక ప్రసంగము. ఆవేశ పడరాదు. మా కెల్లరును నొక్కటియే యని చెప్పుచున్నాము. ఈ సమ దృష్టినే ప్రజలకు బోధించుచున్నాము. మీకు సమదృష్టి లేదు గనుక ఆవేశ పడుచున్నారు. సమదృష్టియే యున్నచో తాము కూడ మా విద్యాపీఠమున నుపాధ్యాయులై తమ శాస్త్రము లను ఈ విద్యాగంధము లేని ప్రజల కుపదేశింపుడు. మేము మిమ్మెంతగా గౌరవింతుమో మీరు మమ్మెంతగా శూలనాడు చున్నారు. మిమ్ము జ్యోతిశ్శాస్త్ర ఉపాధ్యాయులుగా మేము గౌరవించి సన్మానింతుము.

సాందీపని: మరి విజయపత్రము మాటయేమి?

యవనగురువు: అది మా పద్ధతి కాదు. మా కంగీ కారము కాదు.

సాందీపని: అయినచో నేను కాశీపట్టణమున వేదాంగ జ్యోతిర్విద్యాలయమును స్థాపింతును. మీరిచ్చట మీ విద్యా పీఠమున జ్యోతిర్విద్యాశాఖను తొలగింపవలెను.

యవనగురువులు మందహాసములతో మొగములు చూచుకొని మౌనము వహించిరి. సాందీపని తిరిగివచ్చి యీ సుబలుడు బ్రహ్మావర్తమునకు చేసిన తీరని అపకారమును గూర్చి తీవ్రముగ దుఃఖించెను. బ్రహ్మావాదులైన వేదఋషుల ఆశ్రమ వాటికలకు పాదచారియై యాత్రచేయుచు జరిగిన వృత్తాంతమును ఆయా ఋషివాటికలలోని శిష్యగణముల కుద్ఘోషించుచుండెను. తను నమ్మిన శిష్యులను కొందరిని సుశిక్షితులను చేసి అట్టి యాత్రలు చేయించుచుండెను.

చిత్రభాను సంవత్సర శ్రావణ బహుళాష్టమి నాటికి నీలగిరులను చేరి అగస్త్యమహర్షిని దర్శించెను. అగస్త్యుని శిష్యులను సమావేశపరచి జరిగిన వృత్తాంతమును చెప్పెను. అగస్త్య మహర్షి ఏకాంత సంభాషణమున సాందీపనితో నిట్లనెను.

"మీరు చెప్పినదంతయు అక్షరములతోగూడ సత్యమే. మీరు చెప్పిన జ్యోతిశ్శాస్త్ర శాఖలు యవనులకే కాదు భూగోళమున మరే జాతివారికిని తెలియవు. అంతేకాదు అట్టి రహస్యములు నా దగ్గర కూడ చాలగలవు. ఇన్ని జన్మలలో నేను వ్యాసమహర్షితో సహవాసము చేసితిని. పరాశరుల దగ్గర విద్య నభ్యసించితిని. పూర్వయుగములలో వశిష్ఠాదుల దగ్గరకూడ యుగాంతర సంహితల నభ్యసించితిని. పూర్వ

సంస్కార జ్ఞానముతో అన్నిటిని క్రోడీకరించి ఇప్పుడు శిష్యు లకు బోధించుచున్నాను. హస్తరేఖలకును, గ్రహగతులకును గల సంబంధము నాకు తెలియును. గ్రహగతులను, విషువత్ గతులను, తారకాగమనములను, నక్షత్ర వర్తనములను అను సరించి యీ భూమిపై నరజీవుల వంశవృక్షము లెట్లేర్పడునో, శబ్ద బ్రహ్మమునకును, జ్యోతిశ్చక్రమునకు గల సంబంధ మెట్టిదో వివరించి వ్యాఖ్యానించితిని. గ్రంథస్థము చేసితిని. అందు వంశములు తరతరములుగా బంధువుల పేర్లతో చదువుకొన వచ్చును. ఈ శాఖకు నాడీశాస్త్రమని పేరుపెట్టి కేరళమహర్షి శిష్యులకు బోధించుచున్నాను. ఇన్నిటి యనుభవముతో నొక మాట చెప్పెదను. వినుము. సర్వము గ్రహాధీన మనుట సత్యము కాదు. సర్వము దైవాధీనమనుట సత్యము. దాని ననుసరించియే గ్రహములు గూడ నరుల గతులను సూచిం చును. సంవత్సరమందలి ఋతు ధర్మములవలె యుగముల ధర్మములు నరజాతులపై వర్తించు చుండును. వానిని దాటి ఎవ్వరును ఏమియు చేయజాలరు. ప్రస్తుతము మనము కలియుగ ప్రారంభదశలో నున్నాము. రాబోవు యుగమున విద్యలు పొట్టకోసమేగాని ధర్మము కోసము కాదు. ధర్మమే అర్థకామ ములకు పోనిదయ్యె జీవనోపాధి కొరకు మాత్రము తప్పనిసరిగా నవలంబింపబడును. నరులు వేదప్రమాణము మాని పాంకిత్య ప్రమాణము కలవారై క్లేశములతో జీవింతురు. దానిని సాధించి పెట్టుటకే కాలపురుషుడు యువనధర్మము రూపమున

వాయువ్య దిశనుండి ప్రవేశించి మ్లేచ్ఛధర్మమును బ్రహ్మావర్త ప్రజల బుద్ధుల కెక్కించుచున్నాడు. మన మిప్పుడు సాధింప గలిగిన దేదియును లేదు. బోధించినను గ్రంథములు రచించి నను అంగీకరించి స్వీకరించు వారున్నప్పుడు గదా పరమావధి? కాని మించిపోయినది లేదు. వేద ధర్మ మెన్నడును నశింపదు. అజ్ఞాతమగు మహాశక్తి, అవ్యక్తమై అప్రతర్క్యమై అంచిత్యమై ధర్మమును రక్షించుచుండును. అధర్మము పెచ్చు పెరిగినపుడెల్ల ధర్మమునకై తహతహ బయలుదేరును. అకాలమున ధర్మము ప్రజలలో బీజము రూపమై దాగియుండి, మరల సకాలమున వృక్షమై వ్యాపించును. మన ధర్మము మన మవలంబించుచు జీవిత కర్తవ్యమును శక్తివంచన లేక పరిపూర్ణముగా నిర్వర్తించిన చాలును. ఒక్కొక్క జన్మమున కొక్కొక్క పరమావధి యున్నది. పురాణ పురుషుడు ధర్మసంస్థాపనార్థ ముద్భవించి క్రీడామయుడై అంతర్యామిత్వము చెందుచున్నాడు. అతడు నీ దగ్గర శుశ్రూష చేయగలడు. నీ ద్వారమున అరువది నాలుగు దినములలో అరువదినాలుగు విద్య లభ్యసింప గలడు. అభ్యసింపనిచో అతని కావిద్యలు తెలియవని కాదు. ఇది నీ జన్మ సాఫల్యము. తరుణమునకై వేచి యుండుము. అవంతికి పోయి సిప్రానదీ తీరమున గురుకులము నేర్పరచుకొని శిష్యులను జ్ఞానవంతులను చేయుచుండుము. అనతికాలముననే నీ గురుకులమునకు క్రీడామయుడగు పురాణపురుషుడు రాగలడు."

సాందీపని మహర్షి అగస్త్యుని ఆదేశమును శిర
సహించి సాష్టాంగ దండప్రణామము నాచరించి, అగస్త్యు
సన్నిధిలో విద్యారహస్యములను గ్రహించి అనంతికి చేర
కొనెను. కార్తీక పూర్ణిమనాడు సిప్రానదీ తీరమున ఆశ్రి
మునకు శంకుస్థాపనము చేసెను.

భావనామ సంవత్సర చైత్ర శుద్ధ తృతీయనాడు యమునకు తూర్పు తీరమునగల మూడు పర్వతముల నడుమ అతి గుప్తముగ నున్న ఒక చిన్న భవనము నందు యోగ శిక్షణ కొరకై సర్వము సంసిద్ధము చేయబడినది. ఒక విశాలమైన దీర్ఘ చతురస్రాకారపు శాలలో నొకవైపు యువకులు ఒక వైపు యువతులు నిలబడి యున్నారు. అది సూర్యాస్తమయానంతరము మూడు ఘటికల కాలము. అనుదినము అదే వేళకు యోగాభ్యాసము స్వామివారి శిక్షణలో ప్రారంభమగును. భయము, సంకోచము, సందేహము, ఆందోళన అను దౌర్బల్యములను తొలగించుకొనినచో ప్రజ్ఞా కేంద్రములు చక్కగ వికసించును. స్త్రీ పురుషులకు పరస్పర దేహాకృతులపై వ్యామోహము అజ్ఞాన జనితము. దానిని తొలగించుటకు స్త్రీ పురుషులు కలసి సాధన చేయవలెనట!

సంగీత మారంభమైనది. స్త్రీ పురుషులు తాంత్రికమైన నృత్య మారంభించిరి. క్రమముగా నొకరి నొకరు స్పృశించుటతో ప్రారంభమై అంచె లంచెలుగ నగ్న దేహములు ప్రదర్శింపబడినవి. గాఢాలింగనములతో వివిధములైన ఆసనములను

అభ్యాసము చేయుచున్నారు. పరస్పర దేహదర్శన స్పర్శనాదు లలో ప్రజ్ఞా కేంద్రములలో నిర్బాణమునైన శక్తులు మేల్కొనుట! నృత్తము నందు ఎల్లరును పరవశులై నిశ్చేష్టత చెందిన క్షణములలో కేశి స్వాముల వారు నృత్త మాపి ఎల్లరను స్పర్శతో గౌరవించిరి. యువతులను గాఢాలింగన పూర్వక ముగ ఆశీర్వదించిరి.

ఐదవ ఘడియ ప్రారంభమగు సరికి ఎల్లరును తమ తమ నివాస కుటీరముల గదుల లోనికి పోయిరి. ఐదుగురు యువ కులు మాత్రము స్వామి వారి ఆదేశమున అంతరంగిక సాధ నాంశములను, కార్యక్రమమును చర్చించుటకై నిలచిపోయిరి. పులిచర్మము కుట్టిన దిండ్లు యున్నతాసనముపై స్వాముల వారు ఆసీనులు కాగా, శిష్యులు తివాచీపై పద్మాసనాసీనులైరి.

కేశి : "మీకు తంత్ర రహస్యము లుపదేశించి ఇప్పటికి సంవత్సరము పూర్తియైనది. ఇక కర్తవ్యోన్ముఖు లగుటకు సమయ మాసన్నమైనది. ఎవరి సిద్ధులను వారొకమారు ప్రదర్శింపుడు. ప్రయోగమునందు జాగరూకత లేనిచో తిరిగిరాదు. నేను నిర్దేశించిన దిగ్బంధనాదులను సాకల్యముగ వినియోగించు కొనవలెను."

శిష్యులైదుగురును వరుసగా నిలబడి తమ కంఠముల యందలంకరింపబడిన చంద్రకాంత్య పూసల జపమాలలయందు

ప్రేలాడుచున్న కేశి స్వాములవారి చిన్న బంగారు విగ్రహ
మును కన్నుల కద్దుకొని నమస్కరించి, తమ దక్షిణ హస్త
ములో భద్రము చేసిన ఆముదపు గింజలను నోట పెట్టుకొనిరి.
వెంటనే ఒకడు ఆవుదూడగా మారి పోయెను. మరియొకడు
ఎద్దుగను, ఒకడు గాడిదగను, ఒకడు కొంగగను మారిపోయిరి.
అయిదవ వాడు కొండ చిలువయై మెల్లగా ప్రాకుచుండెను.

"పరిస్థితుల ననుసరించి మీ ప్రమాణములను పెంచుకొన
వలెను. ఎంత పెరుగ గలరో పరిదర్శింపుడు" అని కేశి హెచ్చ
రించెను. అతడు ఆ భవనమునుండి వెలుపలకు రాగా ఐదు
జంతువులును వాని వెంట వచ్చెను. వెంటనే కొండచిలువ ఒక
చిన్న కొండ పరిమాణముగ చుట్ట చుట్టుకొనెను. కొంగ ఏను
గంత దేహముతో నిలబడెను. ఎద్దు పదిరెట్లు పరిమాణ
మయ్యెను. గాడిద మూడంతస్తుల మేడంత యుండెను. "నీవు పెరుగ లేవా?"
అని కేశి ప్రశ్నించెను. ఆవుదూడ నిజస్వరూపము ధరించి నిలబడి
"నేను పెరుగుటకో వెంటనే సిద్ధపడుదును" అని నమస్క
రించెను.

కేశి: నాయనా సూక్ష్మ బుద్ధివి. ఈ సమయ స్ఫూర్తియే కావల
సినది. ఇక కర్తవ్యము వినుడు. యవనులు బ్రహ్మావర్తము
నాక్రమింప బోవుచున్నారు. ఇట్టిపైన యవనులే మనకు ప్రభు
వులు. మనలను యవనుల పరిస్థితిగ భ్రష్టస్థితమునకు ప్రాప్త
మగును. నాకు పరిభవము కనుచు ఆపదను శంకించుచున్నాను.

దేవకి అష్టమ గర్భమున పుట్టిన శిశువు కంసుని చంపునని ఒకటి పడంతి యున్నది. ఆ శిశువు ఐదేండ్ల బాలుడై నందుని గోకులమున పెరుగుచున్నాడు. వారీ నడుమనే తమ నివాసములను బృందావనమునకు మార్చిరి. ఆ శిశువును మీలో నొకడు అంతమొందించవలెను. అటుపైన కంస రాజేంద్రుడు నా హితోపదేశమున యవనులకు ప్రతినిధిగ పని చేయును. మన మిచ్చటనే మరియొక యవన విద్యాలయమును స్థాపించి పరిసర గ్రామ ప్రజలను యవన మార్గావలంబకులుగా చేయవలెను. దానితో యవనుల మెప్పు మీకు లభించును. అపారములైన యవన సువర్ణములు మీకు పంపబడును. ఆయా ప్రదేశ మందలి భూములను యవన ప్రతినిధుల పేర సునన్నము లిచ్చికొనవలెను. కాలక్రమమున ఇది యవన భూమి యగును. మీకు తరతరములుగ సుఖసంపదలు, భూమి, విద్య, భవనములు, గ్రామాధికారము సిద్ధించును.

శిష్యులలో నొక డిట్లనెను: "ఒక పిల్లవానిని చంపుట కింత ప్రయత్నమేల? నా ఇంద్రజాల విద్యతో ఎద్దురూపమును ధరించి ఆ గ్రామమున ఎడ్లలో కలసి మెలగుచు అతడి నొంటరిగ కుమ్మి, చంపి రెండు దినములలో తిరిగి రాగలను."

కేశి: "తిరిగి రాలేవు. నీ కన్న పెద్దవారే ప్రయత్నించిరి. ఆ బాలుని వెనుక ఏదో మహా తాంత్రిక శక్తులను ప్రయోగించుచు నెవడో కాపాడుచున్నాడు. వాడెవడో ఇంతవరకు

అంటుపట్టలేదు. ఆ పిల్లవాడు దేవుని అవతారమని వారి నమ్మ
కము. పూర్వము కంసరాజేంద్రులు చండకౌశికుని నుండి కొన్ని
మహాపిశాచములను సాధించి సంక్రమింప చేసికొనిరి. వానిలో
కొన్నిటిని ప్రయోగించినను ఆ శిశువు చావలేదు.

ఒక శిష్యుడు: "ఆ పిశాచములు తిరిగి వచ్చినవా?"

కేశి: లేదు. ఒక మారు ప్రయోగమునకే చండకౌ
డుకు అంగీకరించెను. కొన్ని పిశాచములు మాత్రము ప్రయో
మునకై మిగిలి యున్నవి. వానిని నేనావహింపగలను. అ
మిమ్మాదేశించును. వాని ఆవేశమున మీరు పోయి ఈ కార్య
మును సాధించుకొని రావలెను."

ఇట్లు పలికి కేశి ఆసనము నుండి లేచి హోమ వేదిక
సమీపించెను. శిష్యులందరును చుట్టును నిలచిరి. కే
హోమాగ్నిని రగుల్కొలిపి అచటి ఎంపుడు ముక్కలను, పల్లి
కలిపి బంధించి హోమాగ్నిలో పడవైచెను. అవి అగ్నినాలుక
లతో భస్మమయ్యెను. గది యంతయు పొగతో నిండెను. పొ
వివిధాకారములుగా కట్టుకొన్నది. కేశి ఆదేశముపై శిష్యుల
ఆముదపు గింజలను నోట పెట్టుకొని జంతువులై నిలబడి
పిశాచములు పొగతో కూడిన ఆకారములతో వారి నావహిం
అదృశ్యమైనవి. దూరమునుండి నక్కల కూతలు వినవచ్చెను

21

బృందావనమున క్రొత్తగా వ్రజగ్రామ నిర్మాణమైన రెండు మాసములలోనే నందుడు ఆ సమీపమున గల యమున రేవును పరిశుభ్రము చేయించి, మెట్లు కట్టించి చక్కని స్నాన ఘట్టము నేర్పరచెను. అప్పటి నుండి సాయంకాలము లందు వ్రజ వైశ్యుల భార్యలు ఆ మెట్లపై చేరి ముచ్చటలు చెప్పుకొను చుండిరి. చైత్ర శుద్ధ పంచమి నాటి సాయంకాలము ప్రతిదినము వలెనే వ్రజగోపాంగన లచట చేరిరి. సాయం సంధ్యా కాంతులు యమునలో తలక్రిందులుగ ప్రతిబింబించి కదలు చుండగా, [illegible] ఎర్రరంగు [illegible] తీరమునకు గొనివచ్చి ఆ మెట్లపై వ్రజగోపికల పాదములకు పారాణి యలంకరించు చున్నవి. ఆ నందనుని కృష్ణునితో తమ పిల్లలు చేయుచున్న యోగాభ్యాసమును గూర్చి మాట్లాడుకొను చుండిరి. పూర్వము ఉదయ సాయాహ్నసమయము లందు మాత్రమే వ్రజబాలకులు ప్రణవోపాసన చేయుచుండెడివారు. ఈ నడుమ కాలనియమము లేకుండ ప్రణవము నుచ్చరించు చున్నారు. కృష్ణుడు వేణుగాన మారంభించినది మొదలు వేణువుతో శ్రుతి కలిపి మంద్రముగా నోంకారము నుచ్చరించుచు వీధుల వెంట గుంపులుగ నడచి పోవుచున్నారు. మిగిలిన

వారందరు పరవశులై పనులు మాని నిలబడి పోవుచున్నారు. ఇండ్లలో పనులగుట లేదు. స్నానములు, గృహకృత్యములు, భర్తల కుపచారములు చేయుట, భర్తలు భార్యలతో సంభాషించుకొనుట, ఏకాంత గోష్ఠులు ఎచ్చటి వచ్చట నిలచిపోవుచున్నవి. జీవితమంతయు ఈ వేణుగానము సొదయే.

కుమారి : రాత్రిలందు గూడ ఎవరినిద్ర వారి కుండుట లేదు.

హైమవతి : లేకేమి! వేణుగానము చెవిసోకిన క్షణము నుండి మరల అపువరకు మన మనుభవించు చున్నది నిద్రయే కదా! ఆ నిద్రలో మరియొక లోకమునందు మెలగుదుము. మొన్న రాత్రి మన మందరము ఈ యమున జలములపై తేలిపోవు చున్నట్లు ఎంతో సేపు దృశ్యము కనిపించినది.

[illegible] : అందరికిని అదే యనుభూతి కలుగుట ఆశ్చర్యము. స్వప్నమైనను నాకరికే కలుగవలెను గదా! యమునా తరంగములపై తేలిపోవుచు తీరము కనుపించక నేను భయపడి కేకలు పెట్టితిని. ఇంతలో వేణుగానము మాగినది. ప్రక్కన నిద్రించుచున్న మా వారు నన్ను నిద్రలేపి "ఏ మట్లు కేకలు పెట్టుచున్నావు? పీడకల వచ్చినదా?" అని ప్రశ్నించిరి. 'కాదు, మంచి కలయే' యంటిని. 'యమునపై తేలుచున్నట్లు నీవు కూడ కలగంటివా యేమి?' అని ప్రశ్నించిరి. ఇరువురము ఆశ్చర్యపడి మరల నిద్రించితిమి.

వారట్లు ముచ్చటలు చెప్పుకొను చుండగా వేణుగానము వినిపించెను. కాత్యాయనీ దేవి ఆలయము దగ్గరనుండి వేణు వూదుచు కృష్ణుడు వీధి వెంట బయలు దేరగా బాలకు లందరును ప్రణవ నాదముతో వెంట నడచుచున్నారు. బాలికలుకూడ పరుగెత్తి బోగా తల్లులు జడలు పట్టి వెనుకకు లాగి గుస్సిరిని "మీకును ఈ పిచ్చి పట్టెనదా?" అనుచునే తెలివి తప్పి పరవశలైరి. ఆ తల్లులు, పిల్లలు అట్లే శిల్ప చిత్రముల వలె నిలబడి యుండగా కృష్ణుడు వేణు వూదుచు ముందుకు సాగిపోయెను. గ్రామము దక్షిణము నుండి ఉత్తర సీమవరకు వేణు వూదుచు నృత్య గతులలో చిందులు పెట్టుచు వచ్చి కృష్ణుడు గోశాలల నడుమ విహరించెను. గోవులు మేతమాని చెవులు నిక్కబెట్టెను. గోవత్సములు తోకలెత్తి చిందులు పెట్టుచుండగా, వేణువూదుచునే కృష్ణుడు ఒక్కొక్క గొడ్ల పాకలోనికి తొంగిచూచుచు దేనికోసమో వెదకుచున్నట్లు పరికించుచుండెను. ఒక గోష్ఠము నందు ఒక దూడ ఇంకొక దూడను గుంజకు పెట్టి కుమ్ముచుండెను. దాని కొమ్ములు శస్త్రమంటి యున్నది. దూడను గుంజకు నొక్కి చర్మము పుండు చేసి, మొదటి దూడ అచటి రక్తము నాకుచున్నది. కృష్ణుడు వేణు వాపి గుప్పెడు పచ్చగడ్డి చూపించెను. ఆ క్రుమ్ముచున్న దూడ మెల్లగా వెనుదిరిగి కృష్ణుని సమీపించి వానితో గోష్ఠము నుండి వెలుపలకు వచ్చెను, అది కృష్ణుని క్రుమ్ముటకు తలవంచి ఘోంచి నడచుచుండెను. కృష్ణుడు గడ్డి చూపించి దాని దాటించి

వెలుపల ఒక ముండ్ల పొదమాటునకు గొనిపోయెను. ఆ దూడ తనను కృష్ణుడు గ్రహించగా, కృష్ణుడు తప్పుకొని దాని నడ్డిపై తన్నెను. నడుము విరిగినట్లై ఆ దూడ ముందుకు దేకుచుండెను. దాని ముక్కు పట్టి లాగగా ఆముదపు గింజ జారిపడెను. ఒక యువకుడు నిజస్వరూపము ధరించి నిలబడెను. అతడు నిలబడిన తావున చూచుటకు భయంకరమైన ఒక పిశాచాకారము కన్పించెను. ఇంతలో ఒక గోపబాలుడు వారివెంట వచ్చి అచటి పరిస్థితిని గమనించెను. కృష్ణుడు ముందునకు నడచుచుండగా కేశి శిష్యుడు విరిగిన నడుముతో చేతులపై వెనుకకు జరుగుచుండెను. వాని వెనుక గోపబాలుడు ప్రాకుచున్నట్లు వంగి నిలబడెను. కేశి శిష్యుడు వానిమీదుగా దొరలి వెనుకకు పడెను. వెంటనే కృష్ణుడు వానిని ముండ్లపొదలోనికి దొర్లించెను. దొరలించి వేణునాదమారంభించెను. పడినవాడు తెలివి తప్పి అట్లే యుండెను. అతనిపై నావరించియున్న పిశాచాకారము అతని ప్రాణములను హరించి ఆకాశములో మాయమయ్యెను. వేణు నాదముచు కృష్ణుడు మరల గోష్ఠముల నడుమకు రాగా అచట బిగిసిన గోపబాలురు గుంపుగూడి భయభ్రాంతులై నిలిచి యుండిరి. వారిని కదలనీయకుండ అదలించుచు నొక ఆబోతు రొమ్ములు విరిచివున్నది. వారికేమియు పాలు పోక పరుగిడ ప్రారంభించిరి. ఇంతలో కృష్ణుడు వేణు నాదుచు నచ్చటికి చేరెను. ఆబోతు నోరు తెరచి ఆవులించెను. వెంటనే కృష్ణుడు దాని నోట వేణువుపెట్టి నిలువుగ త్రిప్పెను.

ఆబోతునకు దవుడలు కట కటలాడెను. దానిపై నొక పిశాచా
కారము కన్పించి, ఆబోతు ప్రాణములతో బాటు విహాది కెగిరి,
మాయమయ్యెను. ఆబోతు దేహము నేల గూలుచుండగా
పెదవి నుండి ఆముదపు గింజ జారిపడెను. కేశి శిష్యుడు నర
దేహముతో నేలగూలెను. సూర్యాస్తమయా నంతరము ఒక
గడియ కాలము గడచినది. గోపికలు ఇండ్లకు బోవుచు "ఏమి
వేణువో? ఏమి లోకమో! దీని కొక వేళ గాని పాళగాని
లేదు. మనకు చీకటి పడినదే తెలియదు. వచ్చిపోవు వాన
జల్లుల వలె ఈ వేణునాదపు జల్లులు మన తెలివిని తడుపుచు
ఆరబెట్టుచున్నవి." అని నవ్వుకొనిరి.

22

వ్రజవాసులు బృందావనము చేరినది మొదలు గ్రామ మునకు దక్షిణమునగల కాత్యాయనీదేవి ఆలయము, ఉత్తర మునగల గోశాలలు ప్రధాన కేంద్రము లయ్యెను. ఎవరి గృహములపై వారికెక్కువ ధ్యాస లేదు. బ్రాహ్మీముహూర్త మున కృష్ణుడును గోపబాలకులు కాత్యాయనీ దేవి సన్నిధిలో యోగ మభ్యసించు చున్నారు. వారి ప్రణవనాదము ఆ దక్షిణ వాయువులతో గలసి గ్రామవాసు లందరికిని వినిపించుచు హృదయానందకరముగ నున్నది. గోపగోపీ జనులు స్నానములు చేసి యమున నుండి తిరిగి వచ్చుసరికి కృష్ణుని వేణునాదముతో కూడిన ప్రత్యూష మందవాయువులు వారి నాహ్వానించు చున్నవి. ప్రభాతవేళకు కాత్యాయనీదేవి పూజ పూర్తియై నీరాజన మిచ్చుచుండగా కృష్ణుడును, గోపబాలకులు లేగలను పచ్చిక బీళ్ళకు తరలించుటకై బయలుదేరుదురు. వారు గోశా లకు చేరువేళకు తల్లులు చలుదులను సిద్ధము చేసి భుజములకు తగిలింతురు. సాయంకాలముల యందు లేగలను యమునవరకే మరలించుకొని వత్తురు. స్నానాల రేవున బాలకులు నిలిచిపోగా గోవులు గోశాలలకు తమంతతామే నడచి వచ్చును. బిడ్డలు స్నానము చేసి యిండ్లకు చేరకమునే సాటిగా కాత్యాయనీ

చేసి యింటికి పోవుదురు. అప్పటి నుండి చీకటి పడువరకును మరల కృష్ణుని వేణుగానము, బాలకుల ఓంకార నాదము వినిపించుచుండును. ఈ బాలకులు రాత్రులందెప్పుడు యిండ్లకు జేరుదురో యెవరికిని తెలియదు. ఎక్కువ కాలము దేవిగుడి యందే బాల్యవినోదములు, వ్యాసంగములు నడచుచున్నవి. బాలకులతో పాటు బాలికలు కూడ దేవీ దర్శనమున కని వంక పెట్టి ఆలయము చేరి నిలబడి దేవీ విగ్రహమును చూచి రెప్పలార్పకయే కృష్ణుని సౌందర్యమును చూచుచుందురు. ఇంతలో తల్లులు పరిశుద్ధ వేషములలో కుంకుమ ప్రభలలో, వాలు జడలపై నిలిపిన తమ్మిమొగ్గలతో, ఫలపుష్ప సుగంధము లుంచిన పళ్ళెరములతో వచ్చి దేవిని దర్శించి, తమ బాలికలను చేయిపట్టి లాగికొని పోవుదురు. బాలికలు రామని బిర్రబిగియుచుందురు. "పెళ్ళవారినది మొదలు గుడిలో తిరుగుట నేర్చుకొన్నచో ఇక చెప్పెడిదేమి? ఆడుపిల్లలు కారా? ఇండ్లలో పనిపాటులు చేయనక్కరలేదా? రేపు అత్తవారింటికి పోయిన నోరు మూసుకొనక్కర మొగ్గలని, పనులు చేతగావని వారు మమ్ముల నాడి పోసికొందురు." అని చిరుకోపముతో పిల్లలను చేయిబట్టి లాగుదురు. ఒక బాలిక కాత్యాయనీ ప్రసాదము కోసమని ఆగిపోవును. ఇంకొకతె "వేణునాదము మేము మాత్రము వినవలదా? ఈ మగపిల్లలు నేర్చుకొనలేరా? మేము కూడ వేణువు నేర్చుకొందుము." అని మొరాయించును. తల్లులు ఒకరి మొగము మరొకరు చూచుకొందురు.

"ఇది అమ్మవారిపై భక్తి కాదు. సంగీతముపై భక్తి కూడ కాదు. ఆ యశోద కొడుకు వేణు వృందము చిలిపిగా కనుబొమలు త్రిప్పుచుండును. వాని దృష్టి పడినచో ఈ పిల్లలు గంగవెర్రు లెత్తి పోవుచున్నారు."

మృణాళిని : వాడికేమి? వాడు తల్లి అదుపులో నున్న బిడ్డ కాదు కదా! మనకెట్లు సాగును? ఈ వేణు నాదము సాగ సేమో తెలియదు గాని విన్నవారికి ఒడలు తెలియదు. ఈ బాలికలు దీని రుచికి అలవడినచో ఇంక చెప్పవలసిన దేము న్నది? పెండ్లి పేరంటములు కావలసినవారు, రేపు వయసు వచ్చిన వెనుకకూడ వాని వెంట తైతక్కలాడినచో మనము చేయగలిగినది లేదు."

ఒక బాలిక యిట్లనెను : "మరి మీరందరు కూడ ఈ వేణుగానము వినుచున్నారు కదా! పెద్దలు చేసినచో తప్పు లేదా!"

కుమారి : వ్యవహారములు ముదురు చున్నవి. ఓసి నాప సాని! నేము పనిపాటు లేక, కావలెనని ఈ వేణుగానము విని సొక్కి పోలుచున్నా మనుకొంటివా? అది వినబడు చున్నప్పుడు మన మేమి చేయగలము?

బాలిక : మరి మాకు కూడ వినబడుచున్నది.

మృణాళిని : ఈ మాయ వేణుగానము వినబడినంత సేపు

మానస్సులు మాని దగ్గర నుండెను. ఈ లోకములో ఎందరు వే[illegible]మారు లేరు? శ్రీకృష్ణుడే ఇట్టివి గట్టుకొని యూరేగు చున్నాడు. మన కిది యెట్లు సంప్రాప్తమైనదో తెలియదు.

బాలిక : మరి పొమ్మన్నచో పోదు గదా! మీరు వాని వేణువు నాప గలిగినచో మేమును వినుట మానుదుము.

అనుదిన మిట్టి సంభాషణలు జరుగుటయు, సంభాషణా నంతరము తల్లులు బిడ్డలను చేయిపట్టుకొని లాగికొని పోవుటయు జరుగుచున్నది. ఒకనాటి మధ్యాహ్నము ఆ బాలిక లందరును కూడ బలికికొని గోశాలలో చేరి సంభాషించుకొనిరి.

మల్లిక : ఈ పెద్దవారు అన్నిటికిని హద్దులు పెట్టుదురు. మనము చేసిన తప్పేమి? ఆలయమునకు పోవుటయా? కాత్యాయనీ దేవిని పూజించుటయా? వేణుగానమును వినుటయా?

మంజువాణి : కాదు, కాదు. వేణుగానము విని మనము పరవశించుచున్నాముట. ఒడలు తెలిసి విన్నచో తప్పు లేదేమో!

తులసి : రేపటినుంచి మనము ఒడలు తెలిసి వినుచుం దము. పెద్దవారు ఒడలు మరచి వినుచుందురు.

సంధ్య : వారొడలు మరచిన సందులో సందు కనిపెట్టి నీవు ఆ కృష్ణునకు కనుబొమలు త్రిప్పుట చూచుచుందువు. నే నిది వరకే గమనించితినిలే!

మంజువాణి : వాని కనుబొమల కదలికలు, చిరునవ్వులు చూడకుండ నుండలేము. ఇంతకును మా యందు తప్పేమున్నదా ?

మల్లిక : తప్పున్నది ! మనము పెండ్లి కావలసిన ఆడు పిల్లలము కదా !

తులసి : పెండ్లి కావలసిన మగపిల్లలు స్వేచ్ఛగా చూడ వచ్చును !

కదంబిని : పెండ్లియైన ఆడువారు కూడ స్వేచ్ఛగా చూడ వచ్చును. మరి మన తల్లులు చూచుచున్నారు గదా !

తులసి : మనకు త్వరగా పెండ్లి అయి పోయిన చో బాగుండును.

కదంబిని : ఎవరితో చెప్పకుండ ఒకనాడు గుడిలోనికి పోయి ఆ కృష్ణునే పెళ్ళి చేసికొనినచో నెట్లుండును ? చేసికొనిన తరువాత ఈ పెద్దవారేమి చేయగలరు ?

తులసి : డొక్కలు చించి డోళ్ళు కట్టగలరు ! ఐనను నా కనిపించుచున్నది, మనము కోరిన వానిని పెండ్లాడుట తప్పగునా యని !

కదంబిని : అంతేయగు మనయిష్టమే యన్నట్లు మాట్లాడు చున్నావు. పెద్దవారి మనస్సులకు నచ్చి మనల నతనికిచ్చినపుడు కదా, మనము కృష్ణుని పెండ్లిచేసికొన గలుగునది !

తులసి : మన మింత మంది యున్నాము. వాడొక్కడే కదే. ఇందరము ఒక్కనినే పెండ్లి చేసికొనుట యెట్లు సాధ్యమగును ?

మంజువాణి : కాత్యాయనీ దేవి ఆశీర్వదించినచో సాధ్యము కానిది లేదని పెద్దవారందరును చెప్పు చున్నారు కదా! మనము ప్రతిదినము దేవీదర్శనము చేయునపుడు మనస్సులో ఆమెను వేడుకొందము!

వారట్లు సంభాషించుకొను చుండగా కృష్ణు డచ్చటికి వచ్చెను. అందరును దూరముగ నిలబడి ఒకరి మొగము లొకరు జూచుకొని తెల్లబోవుచుండిరి.

కృష్ణుడు : మీరిక్కడ చేరి రేమి ? ఇంటికన్న గుడి పదిలము కదా! మీ కోసము మీ పెద్దవారు గుడిలో వెదకు చున్నారు. వారందరు యమునానదీ తీరమునకు బిందెలు పుచ్చుకొని ఇప్పుడే గుడినుండి తరలుచున్నారు. వారు తిరిగి వచ్చు లోపున బుద్ధిమతుల వలె ఇండ్లకు పొండు. నన్నడిగినచో మీ రింటిలోనే యున్నారని చెప్పెదను.

బాలిక లందరును పక పక నవ్వుచు ఇండ్లవైపుగా పరుగెత్తిరి. అందొకతె పరుగెత్తుచునే "చెప్పము. చెప్పము. మేము మాత్రము నీ విచ్చట నున్నావని యశోదతో చెప్పము." అని కేక పెట్టెను.

23

ఆకాశము నుండి ఏదో వార్తను భూమికి కొని వచ్చుచు తన భాషలో వినిపించుచున్నట్లు మబ్బొకటి పొలాలగట్లపై వాయు వాహనమున తేలివచ్చుచు గడ గడ యురుము చుండెను. తన భాష ఎవరికిని బోధపడుట లేదని పండ్లికిలించి నవ్వుచున్నట్లు తళుక్కున మెరసెను. ఎచ్చటనో కొండమీద పిడుగు పడెను. మేఘము దిగువగా నడచి వచ్చుచున్న గర్గ మహర్షి తలయెత్తి మేఘము వంక చూచి యులిక్కిపడెను. దూరమున కొండ పక్కనున్న డొంక మలుపులో నెవరో గుంపుగూడి బాణాకర్రలు పైకెత్తి కేకలు పెట్టుచున్నారు. పొలాలగట్ల కష్టముపడి గర్గులు పది గంతులలో ఆ గుంపున్న చోటికి చేరిరి. నందుడు, శతగోపుడు, రణగోపుడు, గిరిగుప్త మున్నగు వారందరు అచ్చటనే యున్నారు. మొగములలో భయాందోళనలు కనిపించుచున్నవి. కోపముతో బాణాకర్రలు త్రిప్పుచు చిందులు త్రొక్కుచున్నారు. గర్గుల కేమియు బోధ పడలేదు. వారు చూచుచున్న దిక్కునకు చూచెను. ఒక పెద్ద కొండచిలువ బండరాతికి చుట్టుకొని బిర్రబిగిసి దేహము సాగ దీసి కొనుచున్నది. తోక గిల గిల కొట్టుకొనుచున్నది. ఆ కొండ చిలువ కడుపు భీకరముగా ఉబ్బి ఒక కుటీరమంత యున్నది.

"చూచెదరేమి? నలుగ బాదుదము. వెంటనే దీనిపొట్ట చీల్చెదము; ఇది ఏదో పెద్ద జంతువును మ్రింగినది. ఆవు కూడ ఏమో?" అని కేకలు పెట్టుచు సమీపింపబోవు చుండిరి. కొండ చిలువ నోరు తెరచి మరణ వేదనతో ఆవులించెను. దానిపొట్టపై ఉబ్బిన చర్మముమీద పొలుసులు రేగి, బ్రద్దలై పట పట మను శబ్దము వినిపించెను. పెద్ద ప్రమాణముగల చారల దోసపండును ఎత్తి నేలకు కొట్టినచో బ్రద్దలైనట్లు చిలువ కడుపు నిలువుగా పగిలెను. లోపలినుండి ఒక చిన్న మనుష్య హస్తము వెలు పడెను. క్షణములో నొక గోప బాలుడు విసరినట్లు తెలివితప్పి వెలుపలకు పడెను. కొండచిలువ కన్నులనుండి కోరలనుండి రక్త ధారలు స్రవించెను. వరుస వరుసగా గోప బాలు రంద రును దాని కడుపులో నుండి ఈవలకు పడిరి. ఎవ్వరికిని స్పృహ లేదు. అందరికన్న చిట్ట చివరగా కృష్ణుడు సోలి యీవలకు పడెను. చిలువ చనిపోయి పట్టుకొనిన నోటినుండి జారిపడెను. కృష్ణుడు మెల్లగా నిశ్వసించి లేచి మిగిలిన వారిని చూచెను. వెంటనే వారందరి కన్నులు మూసి ఓంకార మారంభించెను. బాలకు లంద రొక్కొక్కరే శ్వాస పీల్చి కనులు తెరచి మెల్లగా ఓంకారము చేయుచు లేచిరి. ఇంతలో నలుగు రైదు గురు గోపకులు బాణకర్రలతో చిలువదేహమును పచ్చడి క్రింద నలుగ గొట్టుచుండిరి.

నందుడు : వచ్చిన పాము నేల చావ గొట్టెదరు? ముందు ఈ బిడ్డల సంగతి చూచుకొనుడు.

గోపకు లందరు బిడ్డలను లేవదీసి నడిపించుకొని పోయి యమున రేవులో స్నానము చేయించిరి. రేవు పరిసరమంతయు విస్తరించియున్న తులసీవనము నుండి గడ్డపు గుప్పిళ్ళతో తులసీ దళములను కొనివచ్చి బిడ్డలకు ఒడలు తోమించి స్నానము చేయించెను. మాధవస్వ తన కొడుకు దేహము తోముచు "ఒడలు తెలియదు కాబోలు నెధవలకు! ఎదుట అంత పెద్ద కొండచిలువ యున్నప్పుడు కన్నులు కనిపించ లేదా?" అని కొట్టబోయెను.

నందుడు అతని చేయిపట్టుకొని ఇట్లనెను: "అప్పుడు వానికి కొండచిలువ కనిపించక పోయినను నష్టము లేదు. ఇప్పుడు నీకు కన్నులు కనుపించక పోయినచో వాని చర్మము బద్దలగును. మన పరిపాలకత్వము అక్కడ లేకయే బ్రతికి బయట పడిన వారిపై మనము పరితాపము చూపుటలో అర్థము లేదు. చావు తప్పిన వానిని వాత్సల్యముతో చూచినచో నవ్వు వచ్చుచున్నది" అని నవ్వెను.

అందరును మరల కొండచిలువ వంక చూచిరి. అచట కొండచిలువ లేదు. ఒక యువపురుషుని దేహము కర్ర దెబ్బలకు నలిగి పడియున్నది. దానికి మీదుగా నొక సర్పాకారమైన భూతము ఆకాశములోని కెగిరి చూచుచుండగనే మాయమయ్యెను. తటాలున నెక్కడి నుండియో ఒక పెద్ద గుర్రము మహా వేగముతో సకిలించుచు పొలము గట్లు దాటి పరుగెత్తు

కొని వచ్చెను. నీటికోసమై రేవునకు వచ్చుచున్నది కాబోలు ననుకొని అందరును గబగబ రేవు మెట్లెక్కి ఈవలకు బాట లోనికి వచ్చిరి. గుర్రము వారి గుంపు మీదుగా పరుగెత్తెను. ఎటు వారటు తప్పుకొనిరి. వేగమాపు కొనలేక కొంతదూరము పరుగెత్తి గుర్రము వెనుదిరిగి చూచి సకిలించెను. సూటిగా కృష్ణుని మీదకు దూసికొని వచ్చెను. నోరు తెరచి సకిలించి ఆవులించెను. కామాంధమైన ఆ గుర్రము నుండి వెలువడు మదపు వాసన ముక్కులు బ్రద్దలు కొట్టుచున్నది. కృష్ణుడు తనచేతి కర్రను గుర్రము నోటిలో పెట్టెను. గుర్రము కర్రను కరచి లాగుకొని వెనుదిరిగి పెళ్ళు పెళ్ళున కృష్ణుని తన్నెను. తన్నుల కందక తప్పించుకొని, కృష్ణుడు తోకపట్టి వ్రేలాడెను. గుర్రము గిర గిర తిరిగెను. కృష్ణుడు గూడ తోకతో వ్రేలా డుచు గిర గిర తిరిగి పోసాగెను. గుర్రము మరల కృష్ణునిమీదకు రాగా, అతడు దాని నోట కరచుకొని యున్న కర్రను పట్టి మెలిదిప్పెను. నింటిపై మేఘమునుండి మెరపొకటి ఎల్లరకు మిరుమిట్లు గొలుపుచు చక్రాకారముగా తిరిగి మాయ మయ్యెను. గుర్రము మెడ మెలిదిరిగి క్రిందపడెను. ఇంతలో వెనుక కాళ్ళు జారి రేవు మెట్లమీద నుండి నదిలో పడెను. సూటిగా మేఘము నుండి యొక్క మెరపుతీగ దిగ్భ్రాంతి గొల్పుచు గుర్రమును తాకెను. దిక్కులు బ్రద్దలైనట్లు పిడుగు పడిన శబ్దమయ్యెను. సగము దేహభాగము మాడి మసియైన గుర్రము కొలని మెట్లపై పడెను. చిట్టచివరగా సకిలించి దౌడలు తెరచుకొని చచ్చెను. పెదవి నుండి ఒక ఆముదపు

గంజ జారిపడెను. సగము దగ్ధమైన కేశిస్వాములవారి దేహము జలుగు కాషాయములతో మెట్లపై పడియుండెను. గర్గులు గోపకుల చేత ఆ దేహమును పూరప్రదేశమునకు ఈడ్పించి దహనము చేయించెను. అందరును మరల రేవునకు తిరిగి వచ్చి రెండవమారు స్నానము చేయునరికి సాయంసంధ్య సమీపించు చుండెను. ఎల్లరును కాత్యాయనీదేవి ఆలయమునకు పోయి పూజా సమయమున పూజలో పాల్గొనిరి. ఊరందరికిని కబురు తెలిసి అందరును ఆలయమున చేరిరి. సందులో సందు జూచు కొని బాలికలు కూడ చేరి తలలెత్తి కృష్ణునివంక చూచు చుండిరి. పూజానంతరము ఎల్లరను ఆసీనులను చేసి గర్గులు తాము చూసిన వృత్తాంతమంతయు వివరించి చెప్పిరి. కృష్ణుని వంక తదేక దృష్టితో చూచుచున్న గోపకాంతల కన్నుల నుండి అశ్రువులు బుగ్గలపైకి జారెను.

గిరిగుప్త: రేపటినుండి నేను గోప్పులను తోలుకొని పోవక్కరలేదు. రెక్కలు విరిచి ఇండ్లలో కట్టి పడవేయుదును. వీరు పోయినచోటనెల్ల పిశాచముల నాకర్షించుచున్నారు.

రణగోపుడు: నీవు వీరిని కట్టి ఇంట పడవైచిన మగతనము వలననే వీరి కీనాడు గండములు తప్పినవి కాబోలు. ఊరక రంకెలు పెట్టి ఏమి లాభము? ఏది ఎట్లు జరుగవలెనో అది అట్లు జరుగును, జరిగిన వెనుక గంతులు పెట్టి ప్రయోజన మేమి?

ఉపనందుడు : ఇంతకును వీరందరికిని భూతవైద్యుడీ కృష్ణుడు కాబోలు. ఏరా? నీకు పుణ్యముండును. గొడ్లను మేము కాచుకొందుము. నీవు వేణువూదుకొనుచు ఈ పిల్లలను అదుపులో పెట్టి ఈ గుడిలో పడి యుండుము. నీ కిదే యుద్యోగము.

కృష్ణుడు : అత్తయ్యలు వేణువూదవద్దనుచున్నారు గదా! ఊదినచో ఈ పిల్లలే గాదు అత్తయ్యలు మామయ్యలు గూడ ఈ గుడి చుట్టును వీరంగము త్రొక్కుదురు. మరి యూదుమన్నచో నూదెదను.

రణగోపుడు : మరల మాటాడినచో ఏమి చేయుదునో తెలియునా?

కృష్ణుడు : ఏమి చేయుదువు? కలకండ ప్రసాదము పంచి పెట్టుదువు!

రణగోపుడు గుడ్లురిమి, ఏమి చెప్పుటకును తోచక రోషముతో మౌనము వహించెను. మిగిలిన వారందరును విరుగబడి నవ్విరి. కృష్ణుడు తటాలున వేణుగాన మారంభించెను. బాలకులు ప్రణవనాద మారంభించిరి. ఆలయము ముందు తులసితోట మైదానములో నిలబడి కృష్ణుడు వేణువూదెను. ఒక్కొక్కరే ఒడలు మరచి నృత్యగానము లారంభించిరి. జంటలు జంటలుగ దంపతులు చేతులు పట్టుకొని గిరగిర తిరిగిరి.

నూత్నపు శారద పూర్ణిమా చంద్రబింబము యమునలో నుండి ఉదయించుచు జీవులను సమ్మోహన స్థితిలో నుంచెను. కృష్ణుడు వేణు వూదుచునే యుండెను. గోపకులు గోపికలు ఒడలెరుగక చిందులు త్రొక్కుచునే యుండిరి. బాలికలు కృష్ణుని చుట్టును మండలాకృతిగా చేతులు పట్టుకొని ఎగురుచుండిరి. మేఘములు ఉరుములతో మెరపులతో పిల్ల గాలులపై రెక్కలు విప్పి ఎగిరినవి. అప్పటి వారందరకును బాహ్యస్మృతి తొలగిపోయి, మరియొక లోకమున ప్రజ్ఞ మేల్కొనెను. అది ఏదో క్రొత్త లోకము. వెన్నెల యొక మహానదియై గగనము నుండి ప్రవహించి వచ్చుచుండగా తాము పెద్దపెద్ద పుష్పములలో జంటలుగా చేరి యాడుచుండిరి. కొన్ని శతాబ్దులు తామీదుకొని పోవుచున్నట్లుండెను. అది అనంతకాలము. పానవశ్యమున నమస్కరించి చిందులు త్రొక్కుచున్న వారి ఒడలు అలయుటచేనో కృష్ణు డాపెను. కృష్ణుడు వేణుగానము మాని నాచుచుండెను. అందరికిని బాహ్యస్మృతి కలిగి చూచునరికి ప్రసన్నము చంద్రుడు పడమటి దిక్కున చేరుచుండెను. బ్రాహ్మీముహూర్తము దాటి తూర్పురేఖలు పొడమినవి. కోళ్ళు అరచుచున్నవి. గోష్ఠములలో పాలు పిదుకు వేళ యైనది. ఎవరి యిండ్లకు వారు ఏమెరుగనట్లు చల్లగా జారుకొనిరి.

24

భాద్రపద శుద్ధ పంచమినాటి ఉదయమున బృందా వనములోని బాలికలందరును కాత్యాయనీ దేవి ఆలయమున చేరిరి. బాలకులు కృష్ణునితో గలసి మందలను తోలుకొని బీళ్ళలోని కేగిరి. మగవారు పొలము పనులపై బయలుదేరి కిర్రు చెప్పులతో తలపాగలతో బాణాకర్రలతో చేలకు పోయిరి. గోపకాంత లందరును గృహకార్య నిమగ్నలైయుండిరి. గుడిలో ప్రివగ్ర్యలు బాలికలకు తీర్థప్రసాదము లిచ్చి పుష్పములు పంచిపెట్టుచు నిట్లనిరి. "మీరందరు ఊరక గుడికి వచ్చి పోవుచుండుట కాదు. అమ్మవారి పూజ నేర్చుకొనుడు— నేర్పెదను."

మంజువాణి : మాకేదైన మంచి వ్రత ముపదేశింపుడు.

ప్రివగ్ర్యలు : కోరిక లున్నవారికి వ్రతములు. మీరు చిన్నపిల్లలు మీకు వ్రతము లెందుకు?

కదంబిని : చిన్న పిల్లలకు కోరిక లుండకూడదా? మాకును కోరిక లున్నవి. కనుక మాకేదైన వ్రత ముపదేశింపుడు.

ప్రవస్థ్యుడు : మీలో నెవ్వరికిని పది సంవత్సరములు నిండలేదు. ఉన్నచో పెండ్లి కావలెనని కోరిక యుండవచ్చును.

శారద : కాత్యాయనీదేవి వ్రతము నుపదేశించినచో నిష్ఠతో చేసికొందుము. అప్పుడు మాకున్న కోరికలు తీరును.

ప్రవస్థ్యుడు : అట్లైనచో ఒక్కొక్కరే మీకున్న కోరికలను నాతో చెప్పుడు.

బాలికలు ఒకరి మొగ మొకరు చూచుకొనిరి.

మంజువాణి : మాకందరికిని ఒకే కోరిక యున్నది. కాత్యాయనీ దేవి కన్నులవంటి కన్నులున్న భర్త కావలెను.

ప్రవస్థ్యుడు ముచ్చటపడి నవ్వి అందరిని కూర్చుండ బెట్టుకొని వ్రతముపదేశించెను. ఆ మరునాడు బాలికలందరును మధ్యాహ్న సమయమున ఒక పసులపాకలో చేరిరి.

శారద : మన మీ వ్రతము చేసినచో నిజముగా కృష్ణుని పెండ్లి చేసుకొనవచ్చు నందువా?

కదంబిని : ఇందరిని అతడొక్కడే పెండ్లి చేసుకొనునా? ఇది వింతగా నున్నది. ఐనను ఏమి జరుగునో వ్రతము చేసి చూతము.

నా[illegible]ము రెట్లును వచ్చుచున్నవి. పూర్వదినములలో [illegible]
మీా వ్రతము చేసికొందము.

శారద: ఉదయముననే లేచి యమునకు పోం[illegible]
స్నానముచేసి అమ్మవారి పసపు బొమ్మను పూజింపవలెన[illegible]
గురువులవారు చెప్పిరి. ఇంటిలోని పెద్దవారు ఉదయమున[illegible]
నదికి పోనిత్తురా! పసపు, పూలు, పండ్లెందులకని ప్రశ్నింతుర[illegible]
ఏమి చెప్పవలెను?

మంజువాణి: మనమందరము కలసి అమ్మవారివ్రతము[illegible]
చేసికొందుమని అడిగి ఒప్పించెదము. మంచిదే కదా!
వ్రతము చేసికొందమన్నచో కాదందురా?

వారందరును వ్రతము చేసి కొందుమని పెద్దవారిని
కోరిరి. తల్లులు మొదట అభ్యంతర పెట్టిరి. తండ్రులు తమ బిడ్డల
భక్తికి మెచ్చుటపడిరి. ఎట్టకేలకు అంగీకరించి ప్రతిదినము
పూజా ద్రవ్యములను పుష్కలముగా నిచ్చుటకు, వారిని యము
నకు పోనిచ్చుటకు అంగీకరించిరి. బాలికలందరును వ్రతమును
చేసికొని నవరాత్రములలో ప్రారంభదినమునాడు వ్రతము
పట్టిరి. తమ బిడ్డలు పూజాద్రవ్యములతో పెద్దవారివలె వేకువనే
నదికి పోవుచుండుట చూచి తల్లులు గర్వపడిరి. తొలినాడు
తల్లులందరును వ్రతారంభము చేయించుటకు వారితో గూడ

యమునకేగిరి. గ్రామమునందలి స్త్రీ లందరును సూర్యోదయము
నకు ముందే రేవువద్దకు చేరి. స్నానములు చేసి ఉదికిన వస్త్ర
ములు ధరించి సిందూర తిలకము అలంకరించుకొనిరి. నది
ఒడ్డున ఒక మారేడు చెట్టుక్రింద అమ్మవారిని ప్రతిష్ఠించి
దీపములు వెలిగించి పిల్లలచేత పూజచేయించిరి. పూజా
నంతరము పిల్లలందరును కాత్యాయనికి మ్రొక్కి తమ
మనస్సులలోనే మౌనముగా తమ కోరికను విన్నవించుకొనిరి.
మరునాటి నుండి పెద్దలు రాలేదు. పిల్లలే పూజచేసి పూజా
నంతరము నమస్కరించి ఇట్లనిరి: "తల్లీ! నీవు మహాశక్తివి.
నీకు సాధ్యముకానిది లేదు. ఎట్లైన ఆ కృష్ణుడు నన్ను పెండ్లాడు
నట్లు వరము ప్రసాదింపవలెను."

ప్రారంభించిన తిథి మొదలు మరల మాసముగడచి అదే
తిథి వచ్చువరకును, వారు దీక్షగా వ్రతమనుష్ఠించిరి. అనుదినము
నదిలో తలనిండుగా స్నానములు చేసి ఏకభుక్తలై రాత్రు
లందు అమ్మవారి గుడిలో సంకీర్తనము చేసిరి. ఆ నెల దిన
ములు కృష్ణుడు సాయంకాలములయందు ఆలయము వైపునకే
పోలేదు. గోపబాలురతో కలసి వేణుగానము చేయుచు
సంజ వేళల మందగమనములతో గ్రామప్రదక్షిణము చేసెను.
ప్రతి ఇంటిలోనికి పోయివచ్చుచు, ప్రతి గోశాలలోనికి దూరి
వెలుపలకును, వేణుగానము చేయుచుండెను. భూతముల పీడ
నుండి గ్రామమును పరిశుద్ధి చేయుటకని ఎల్లరతో చెప్పు
చుండెను.

ఒకనాటి అపరాహ్ణమున నొక యువకుడు యమున యొడ్డుపై నిలబడి ఉత్తరీయమును నడుమునకు బిగించి, తన మెడలోనున్న జపమాలతీసి దానికి వ్రేలాడుచున్న కేశి స్వాములవారి విగ్రహమును కన్నుల కద్దుకొని ఇట్లనెను: "గురూత్తమా! ఇంద్రజాలాది విద్యలలో అసామాన్యమైన శక్తులు ప్రదర్శించిన తమరు ఒక పిల్లవాని చేతిలో ప్రాణములు విడిచిరను మాట నమ్మజాలకున్నాను. మీా రెచ్చటికిని పోలేదు. ఏదో మహాశక్తి సాధింప నెంచి ఇట్లు నాటకమాడు చున్నారు. నిన్న రాత్రి నాకు స్వప్నమున దివ్య దేహముతో కనిపించితిరి కదా! ఈనాడు నేను బాలునితో అంతు తేల్చుకొందును. తాము సిద్ధిపొందుట నిజమైనచో గురు ఋణము తీర్చు కొందును. తామీా నాటకమాడు చున్నచో తమ మెప్పు పొంది మీా సాన్నిధ్య మనుభవించెదను" అనుకొనుచుండగా ఆవుల మెడలలో గంటల శబ్దము వినిపించెను. తలయెత్తి చూడగా గోవులు గ్రామమువైపునకు పరుగెత్తు చున్నవి. అకాలమున నీ గోవులాగుట లక్ష్య మేమని అత డాశ్చర్యపడెను. గోపబాలకులు గంతులు వేయుచు గోవులకు కొంతదూరముగా కనిపించిరి. వారిలో తనకు కావలసిన బాలుడు లేడు. అతనికి నెమలిపింఛము, చేత వేణువు గుర్తులుగా కనుపించునని తన గురువు పూర్వము చెప్పియుండెను.

కృష్ణుడు నదియొడ్డున నున్న పొన్నచెట్టెక్కి కూర్చుండి వాని వాలకము పరికించు చుండెను. వాడు గోపబాలకుల వంక

తదేక దృష్టితో చూచుచుండగా కృష్ణుడు నిశ్శబ్దముగా మెట్లు దిగి నదిని సమీపించెను. ఆ యువకుడు మెట్లపై వంగి నిలబడి యొక కొంగగా మారిపోయెను. కృష్ణుడు కొన్ని మెట్లు దిగి వచ్చుసరికి ఆకాశము నుండి యొక పిశాచము బకాకారమును ధరించి ఆ యువకునిపై వ్రాలి లీనమయ్యెను. యువకుడు ఏనుగంత కొంగగా మారిపోయెను. ముక్కుతో కృష్ణుని వెనుక నుండి వీపుపై నొక్కపోటు పొడిచెను. ఆలోపున కృష్ణుడు రెండు మెట్లు దిగి చీలమండలలోతు నీటిలో నిలబడగా కొంగ ముక్కు పోటు ఆ నది మెట్లను పొడిచెను. మరల నోరు తెరచి ఆ కొంగ తన చుంచువులతో కృష్ణుని గట్టిగా పటకారువలె పట్టెను. పట్టి మెలిదిప్పెను. కృష్ణు కొంగ ముక్కున వ్రేలాడుచు పల్లటీలు కొట్టెను. తటాలున తన చేతిలోని కర్రను దాని చంచువుల నడుమ నిరికించి నిలువుగా త్రిప్పి, అదిమెను. దాని చంచువులు విడివడి కృష్ణుడు జారి ఈవలపడెను. కర్రను బట్టి నొక్కి కాళ్ళక్రింద నొక చంచువు నిరికించి, రెండవ దానిని పైకెత్తి బలముగా లాగెను. చెరకుగడ నిలువుగా చీలినట్లు దవడలు చీలెను. కర్రపట్టి కృష్ణుడు గొంతులో పొడిచెను. ఆ బకము విలవిల లాడుచు నెత్తురు గ్రక్కుచు జారి మెట్లపై పడెను. పిశాచము బకాకారమై వాని ప్రాణములు హరించుకొని ఆకాశములోనికి మాయమయ్యెను. నెత్తుటి వరదలో యువకుని శవము పడియుండెను.

25

యమునానది యలలపై నుండి వీచుచున్న కార్తీక మాసపు చలిగాలి తెమ్మెరలు చీకటులను కౌగిలించుచుండెను. ఆ స్పర్శకు పులకించిన చీకటులు సృష్టికి పూర్వమున్న అరవిరి మొగ్గవంటి మూల ప్రకృతి తత్త్వమును సహించి, తమ ప్రియ నాథుడగు శ్యామ సుందరుని కౌగిలింతకై తపించుచున్నట్లున్నవి కార్తీక శుద్ధ పాడ్యమినాటి ఆ రాత్రి మూడవ యామ ప్రారంభమున యమునానది రేవునందలి నీరు కలకల రవములతో గలగల లాడుచుండెను. ఒడ్డుననున్న పొన్నచెట్టు యమున నీటియందు ఈదులాడుచున్న అరవిరి మొగ్గల అంద చందములను నిక్కి నిక్కి చూచుచున్నది.

ఆశ్వయుజ శుద్ధపాడ్యమి నాడు కాత్యాయనీ వ్రత మారంభించిన గోపబాలికలు ప్రవస్త్యలాదేశించిన మార్గమున నెలరోజులు వ్రతము నాచరించిరి. ఆనాడు ఉద్యాపనము చేసి కొనవలసి యున్నది. ఉద్వేగము పట్టజాలని యా బాలికలు నిదురపోనేలేదు. సమయము తెలియక తెల్లవారనున్నదను కొని అర్ధ రాత్రిముననే నిద్రలేచి యమునరేవుకు చేరుకొనిరి. వలువలన్నియు గట్టుపై నుంచి, చీకటితో నిండిన దిక్కులే తమ వసనములుగా స్నానము లారంభించిరి. చీకటి వెనుక నేపథ్య

ముగా నున్న చీకటివలె నొక శ్యామ సుందరమూర్తి తమను నీడవలె వెంబనంటి వచ్చుచుండుట వారికి తెలియదు. వారికే యన నేల? మానవుడు పుట్టినది మొదలు వాని వెన్నంటి, నీడ వలె అనుసరించుచున్న శ్యామసుందరుని గమనించుటలో మహాత్ములకే యుగముల తరబడి ఏమరుపాటు కలుగుచున్నది!

స్నానములు ప్రారంభమైన కొద్ది సమయములో ఒడ్డున నున్న వస్త్రము లన్నియు లేచి, కాళ్ళువచ్చినట్లు మెల్లిగా పొన్న చెట్టుపై నెక్కి నిక్కి కూర్చుండెను.

శారద : ఏమే కదంబినీ! గురువుగారు ఉపదేశించి నట్లు నెల రోజులు వ్రతము చేసికొంటిమి గదా!...

కదంబిని : ఏమమ్మా, అంత తొందర? వ్రతము పూర్తి యైనదో లేదో — అప్పుడే కృష్ణుడు రాలేదని ఆరాట పడు చున్నావు!

మంజువాణి : శారదా! నీమాట పూర్తి కానీయ కుండనే, కదంబిని తన మనసులోని కోరిక బయటపెట్టుకొన్నది!

అందరును కిలకిల నవ్విరి. వేణుగానము నందు పంచమ స్వరములు పలికినట్లు మధురములై ఆ నవ్వులు వినవచ్చెను. కదంబిని ఉక్రోషముతో మూతి బిగించెను. "అహో! నీ మన సులో మాత్రము నేకోరికయు లేదు కదూ! ఏమిసంగనాచివే!"

మంజువాణి : నీవే సంగనాచి, తుంగబుర్ర!

హైమవతి: దాని మనస్సులో ఏ కోరికయు లేదని అది యన్నదా? నీవు బయటపెట్టుకొంటివని మాత్రమే అన్నది!

శారద: అందరి మనస్సులలోను ఒక్కటే కోరిక యున్నది. అది యందరము నెరుగుదుము. మరి పేచీలెందుకు? తెల్లవారిపోవునేమో! పోదము రండే!

అందరును కలకల నవ్వులతో ఈదుకొనుచు ఒడ్డువరకు వచ్చి వస్త్రములకై మెట్లపై తడవి చూచిరి. అందరి నవ్వులు నాగిపోయెను. ఆశ్చర్యము, భయము పెనవేసికొని పోగా ఒకరి మొగము లొకరు చూచుకొనిరి.

కంఠము వణకుచుండగా సన్నని యెలుగుతో మంజువాణి, "మన వలువలేమైనవి?" అనెను.

శారద: ఒకవేళ గాలికి కొట్టుకొని పైకిపోయినవేమోనే!

కదంబిని: నీ మొగము! అంతగాలి విసురు ఎప్పుడు వచ్చినది?

మంజువాణి: ఈ శారదయే చివరగా బట్టలు ఒడ్డుపై పెట్టినది. వదులు చేతి పెద్దమ్మ! ఆ పెట్టుటలో నీటిలో పడినవేమో!

శారద: నేను జాగ్రత్తగా పై మెట్టుననే పెట్టితినే! నదిలోనే పడియుండునా?

హైమవతి: నదిలో పడిపోయినచో నీపాటికి క్రోశము దూరము కొట్టుకొని పోయి యుండును!

కదంబిని: అమ్మో! ఇప్పుడేమి చేయుదమే! నాకు దడగా నున్నది.

శారద: ఇంత చలిలోను నాకు ముచ్చెమటలు పోయుచున్నవి.

మంజువాణి: ఇప్పుడు మనము బయటికి వచ్చుట యెట్లు?

ఇంతలో పై నుండి యొక వల్లెవాటు క్రిందకు జారి వ్రేలాడుచు వారి యెదుట ప్రత్యక్షమయ్యెను. అందరును కెవ్వన కేక పెట్టబోయి, కంఠములు బిగిసిపోగా తలలెత్తి చూచిరి. వారి చూపులతో బాటు వల్లెవాటు పై కెగిరి చెట్టుపై కెక్కి కూర్చుండెను. ఆ ప్రక్కనే వారి వస్త్రములన్నియు చెట్టుకొమ్మపై బుద్ధిగా ఒద్దికగా కూర్చుండి యున్నవి! వాని ప్రక్కన నొక నీడవంటి పురుషాకృతి! దాని చిరునవ్వులలో నుండి తొంగి చూచు పలువరుస ముత్యాలసరాల పొందికవలె తళుక్కున మెరయుచున్నది!

దుస్తులను చూడగనే గోపబాలికల గుండెలు కుదుట పడినవి. వెనువెంటనే వెనుసిగ్గు ముంచుకొని వచ్చెను. ఒక్కసారిగా నీళ్ళలో మునిగి లోతుకువెళ్ళి, నెమ్మదిగా పైకి తేలిరి. చేతులు కట్టుకొని, విరిసీవిరియని వక్షోభాగములను కప్పుకొనుచు కృష్ణుని వంక నెమ్మదిగా తలలెత్తి చూచిరి. వ్రతపరిసమాప్తి వేళ కృష్ణుడిట్లు ప్రత్యక్షమగుటతో వారి యానందము

నట్టి [illegible]న్నది. ఆ ఆనందమును క్షీరభాండమున పైనను
వలె కోపము, సిగ్గు ముంచుకొని వచ్చుచున్నవి.

శారద : కృష్ణా! ఏమిటీ కొంటెపనులు? మా వస్త్ర-
ములు మా కిచ్చి దూరముగా పొమ్ము.

కృష్ణుడు : దూరముగా పోవుటకా యింత చేసిన
వచ్చినది?

సుహాసిని : ఆడువారు స్నానము చేయుచుండగా
చూచుటకు సిగ్గు లేదా?

కృష్ణుడు : ఇప్పుడు సిగ్గుపడు మన్నది నేనా?

సౌదామిని : మరి నీకు సిగ్గు లేనిచో మేమైన సి
పడవలెనుగదా?

కృష్ణుడు : మరి మీరును సిగ్గుపడి, నేనును సిగ్గు ప
నచో వ్రతము పూర్తి యగుట యెట్లు?

అంతట స్త్రీలు [illegible] ముంచుకొని [illegible]
తము [illegible] కృష్ణుని [illegible]! వారి హృదయమ
లలో ఆనందము అలలు అలలుగా నెగసి పడుచుండెను.

కదంబిని మనస్సును చిక్కబట్టుకొని యిట్లనెను
"మేము వ్రతమాచరించినది కాత్యాయనీదేవిని గూర్చి! నీవం
చీకటి దొంగ చీకటిమాటున మా వస్త్రములతో బాటు అ
మానమును కూడ హరించుదని తెలియదు!"

కృష్ణుడు : పెండ్లికి ముందు మాత్రమేనా, తరువాత కూడనా!

శారద : ఛీ! నీకసలు సిగ్గులేదు. ముందు మా దుస్తులు మాకిచ్చి దూరముగా పొమ్ము! లేదా...?

కృష్ణుడు : లేనిచో ఏమి చేయుదురు? మా అమ్మతో చెప్పి దండింప జేయుదురా? మనలో మనకు వివాదమేల? మీ దుస్తులు నేనేమైన కట్టుకొందునా? పైకివచ్చి ఒడ్డున నిలబడి నచో మీ దుస్తులు మీ కిచ్చెదను.

బాలిక లొకరి మొగము లొకరు చూచుకొనిరి.

మంజువాణి : కృష్ణా! మమ్మేడిపించుట నీకు న్యాయము కాదు.

కృష్ణుడు : న్యాయమైనను కాకున్నను నా ధర్మమిదే! పోసిండు. కాత్యాయనీ దేవికి ఏమని మ్రొక్కుకొన్నారు? మనమందరము ఒక్క జట్టు కదా? చెప్పరాదా?

శారద : ఆఁ! నీవంటి రాలుగాయి ఎవడైన మగడుగా రావలెనని మ్రొక్కుకొన్నాము. చాలునా?

కృష్ణుడు : మరి వచ్చితిని గదా! ఇంక నావద్ద సిగ్గెందుకు?

కదంబిని : ఆహా! పెద్ద మగపురుషుఁడు వచ్చినాడుసు! పోపో!

కృష్ణుడు : సరే. నేనిట్టే కూర్చుని యుండెదను. సూ ర శ్మి లభించును. అదిగో-తెల్లవార వచ్చుచున్నది నాకేమి?

గోపబాలికలకు ఉక్రోషము ముంచుకొని వచ్చుచున్నది. వారికి దిక్కు తోచలేదు.

మంజువాణి ప్రాధేయపూర్వకముగా నిట్లనెను: "కృష్ణా! నీవు పుణ్యాత్ముండవు. మా గుట్టు రట్టు చేయకు. నీవేమి చేయుమన్న అది చేసెదము. మా వస్త్రములు మాకిమ్ము!"

"మీ గుట్టును రట్టుగాకుండ నాయొద్దనే దాచుకొనుట మంచిది. నన్ను భర్తగా కోరి వ్రతమాచరించిన మీరు నా యొద్దనే అభిమాన పడుట వ్రత పరిసమాప్తికి పనికిరాదు!"

బాలికలు కన్నులు మూసికొని కాత్యాయనీదేవిని ధ్యానించిరి. హృదయములలో కాత్యాయనీదేవి దివ్యసుందర విగ్రహము ప్రత్యక్షమయ్యెను. ఆ దేవి దివ్య నేత్రముల వంక చూడగా అవి కృష్ణుని కన్నులై కనుపించెను. ఆ కన్నుల కాంతులు తమ అంతరాంతరములలో ప్రసరించుచు తమ శరీరము నందలి ప్రతి అణువును స్పృశించుచున్నవి. తమలోని ప్రాణమయ స్వరూపుడుగా, తమ మనస్సుగా, బుద్ధిగా, ప్రజ్ఞగా, ప్రేమగా కృష్ణుడు వ్యాపించియున్నాడు. కృష్ణుని చేత విలాసముగా కదలుచున్న వేణువునుండి నిశ్శబ్ద గానమాధురులు హృదయములను తకుము ముంచి వేయుచున్నవి. ఆ

వేఁఖవ్రులు తాఁకే యను అనుభూతి అంతకంతకు అనుభవ మయ్యెను. తామున్న యమునా తరంగిణీ జలములలో నుండి కృష్ణుని స్పర్శ దేహమెల్లను వ్యాపించినట్లు అనుభూతి కలిగెను. తమలోని సిగ్గు సిగ్గుపడి తొలగిపోయెను. వారు నెమ్మదిగా ఒడ్డుపైకి వచ్చిరి. తమ శరీరమును పొన్నచెట్టు లోగుబురులలో హృదయమువంటి గుప్తమైన స్థానమున తిష్ఠ వేసియున్న కృష్ణుని మోహన మూర్తికి వారు చేతులెత్తి నమస్కరించిరి. ఇంతసేపును నగ్నముగా నుంటిమను స్ఫురణయే లేదు! ఇప్పుడు నమస్కరించుచుండగా తాము నగ్నముగా లేమని వారికి స్ఫురించెను! దేహముల వంక చూచుకొనగా తమ వస్త్రములు తీర్చి దిద్దబడి యున్నవి! మునుపు తాము కట్టిన అవే దుస్తులు! కాని వీని తీరు వేరు! ఇవి దివ్యస్పర్శతో నిండి యున్నవి! వారట్లు పులకించి, మైమరచి యుండగనే ఉషోదయమైనది. మెల్లగా ఎవరి యిండ్లకు వారు చేరుకొనిరి. వ్రతోద్యాపనము విషయమును ఎవ్వరికిని జ్ఞప్తియే లేదు!

26

సూర్యోదయానంతరము నాలుగవ ఘటిక జరుగు చుండగా కృష్ణుడు వేణుగానము చేయుచు గోవులతో గోప బాలకులతో కలసి డొంకవెంట నడచి, బాటపై ప్రవేశించెను. కుడివైపుగా మరలెను. అతని వేణుగానమున పరవశత చెంది గోవులును గోపబాలకులును అతని వెంట చెట్లనడిమి బాటలో నడచు చుండిరి. వారి నట్లు నడిపించుకొని పోయి, కొంత దూరమున ఆ బాట కెడమవైపునగల తటాకము సమీపమునకు గొనిపోయెను. "ఈనాడు మీకొక క్రొత్త వింత చూపెదను. మీరందరును తీరమునందే కొంత దూరముగా నుండుడు." అని కృష్ణుడు పలికి పరుగెత్తుకొని పోయి తటాకమున దుమికెను. గోపబాలురు భయభ్రాంతులై నిలిచిపోయిరి. ఒకపెద్దపు వేగ ముగా తటాకము వైపునకు పరచిరి. పాపములేని నోరు లేని టయే అటునిటుగ కనులు తిరిగి స్పృహ తప్పి పడిపోయెను. ఒక గోవు దీనముగా నీటిలో మున్కైనుంచి తెలివితప్పి ధభాలున పడెను. మిగిలిన గోవులును బాలకులును దూరమున నిలబడి హాహాకారములు చేయుచుండిరి.

వారు ఆ బాటవెంట నడచుచుండగా శెలగోపుడు ఆలయసమీపమునుండి గమనించెను. వెంటనే శరవేగముతో

వెంటవెంట పరుగెత్తుచు ఇంతలో ముందాగి "పిల్లలు కాళియ తటాకము వైపు నడచి పోవుచున్నారు. త్వరపడుడు, రండు. రండు." అని కేకలు పెట్టెను. కబురందించి తాను ముందు పరుగెత్తుకొని పోయెను. పోయి చూచుసరికి గోపులు దీనముగా నిలబడి యుండగా బాలకులు హాహాకారములు చేయుచుండిరి. వారిలో కృష్ణుడు కనుపింపలేదు. శతగోపుడు వెంటనే విషయము గ్రహించి ఇరువురు బాలకులను పిలిచి "ఆ వచ్చుచున్నవారిని వలలు తీసికొని రమ్మనుడు" అని పరుగెత్తించెను. ఏమి చేయవలెనో తోచలేదు. కన్నులు మూసి కాత్యాయనీ దేవిని స్మరించెను. మనస్సులో సింహవాహనముపై శైలపుత్రి కనుపించి మందస్మితము చేసెను. ఒక మెరపు తటాలున మెరసెను. కన్నులు తెరచి చూడగా మడుగులో పిడుగు పడెను. కన్నులు అందరికిని మిరుమిట్లు గొన్ని క్షణములు గడచెను. పిడుగు పడిన తావునుండి ఒక పెద్ద సర్పము చుట్టలు చుట్టుకొని పైకి తేలెను. చుట్టలు అంతకంతకు పెద్దవై విరి బిగిసి బుసబుసలు పొగలు లేచెను. ఆ సర్పము భరింపలేనట్లు చుట్టలు విప్పుకొని పడిపోయెను. దాని నడుమ బిగింపబడి యున్న కృష్ణుడు రాహువునుండి విమోచనము చెందిన చంద్రబింబము వలె అందరికిని కనుపించెను. ఈలోపున గోకులము వారు ఆబాలగోపాలము తటాకతీరమున చేరిరి. కృష్ణుడు కనుపించుటతోనే ఎల్లరును పెద్ద కేకలు పెట్టిరి. స్త్రీలందరు పెద్ద పెట్టున రోదించిరి. గోపబాలకులు ధైర్యము వహించి పద్మాసనాసీనులై ఓంకార మారంభించిరి. పాము దేహముపై తేలు

చున్న బాలకృష్ణుడు కన్నులు తెరచి మెల్లగా ఆ సర్పమును చేతితో తడవెను. అది తల పైకెత్తి పడగవిప్పి నిలబడెను. మహాకారమైన ఆ పడగపై కెక్కి నిలబడి కృష్ణుడు అటునిటు తూలుచు నాట్యభంగిమలు చూపెను. సర్పమల్లే తల ఎత్తి మడుగులో మండలాకారముగా నీదెను. దాని వెంట మరికొన్ని సర్పములు కూడ నీదుచుండెను. కొన్ని పాముపిల్లలు నీటిలో నుండి పైకెగిరి మరల పడుచుండెను. గోపకులు, గోపికలు, గోప బాలురు, గోవులు, గోవత్సములు కన్నులతనిపైననే నిలిపి ఆ పాముల ఈదులాటను, కృష్ణుని చిందులను గమనించు చుండెను. చాల తడవట్లు జరిగిన వెనుక సర్పము కృష్ణునితో తీరము జేరెను. కృష్ణుడు తటాలున ఒడ్డుపై దుమికెను. ఆ సర్పము తన పరివారముతో పాటు నరదేహము వంటి ఆకారముగల దివ్యదేహము ధరించి నమస్కరించి యిట్లనెను: "శాపవశమున ద్వాపరయుగాంతము వరకును సర్పమై యుండ వలసినవాడను. నేను కాళియుడను యక్షుడను. కుబేరుని శిష్యుడనై అనేక యక్షసిద్ధుల నార్జించుకొని కామరూపత్వ సిద్ధి పొందితిని. ఒకనాడు ఒక తటాకమున స్నానము చేయుచు ధ్యాననిష్ఠలోనున్న యొక మునీంద్రుని చూచినంతనే దుష్టర్మ వశమున పరిహాసము చేయవలెనని బుద్ధి పుట్టెను. సర్పా కారము ధరించి ఆ ముని మెడకు చుట్టుకొంటిని. అతడు ధ్యాన నిష్ఠ నుండి చలింపలేదు. నాకు గుండెదడ పట్టుకొన్నది. ఇంతలో అతడు కన్నులు తెరచి "ఓరీ! దిసు. నేను సూర్యున

కర్తవ్యాని తీరాయువలెను.” అనెను. నేను దీని పనుగత్తిగా అతడు దిగ్బంధనము కల్పించి నిలుమని గద్దించెను. నేను స్తంభించితిని. మునీశ్వరుడు యథావిధిగా స్నానాదికములు నిర్వర్తించి సహస్ర గాయత్రి పూర్తిచేసి దిగ్బంధనము తొలగించి యిట్లనెను: “శక్తులలోకరి సొమ్ము కాదురా! అన్నిటిని మించిన మహాశక్తి సద్బుద్ధి. నీవు మలినాత్ముడవై కామరూపత్వమునకే గర్వించితివి. అయినను నీవు స్వభావము చేత మంచివాడవు. కనుక నిన్ను భస్మము చేయకుంటిని. నీకు చిన్నమొత్తు గర్వమున్నది. దానికి బుద్ధిపూర్వకముగా ప్రాయశ్చిత్తము ననుభవింపుము. ద్వాపరయుగాంతము వరకు సర్పమై పడియుండుము. ఆత్మరక్షణ కొరకై నీకు విషాగ్నులనబడు ఆయుధములను ప్రసాదించుచున్నాను. నీవు చేసిన అపరాధమునకు నీ భార్యలు, బిడ్డలు నీ వియోగమనుభవింపరాదు. శాపాంతము వరకును వారిని కూడ సర్పములుగా చేయుచున్నాను. ఈ నడుమ గరుడుడు నిన్ను తినుటకై వేచియుండును. మరల గర్వించితివా వానితో విరోధము తప్పదు. సద్బుద్ధి కలిగి దైవానుగ్రహమును బడసితివా కొంత తక్కువ కాలముననే శాపావసానము కలుగవచ్చును.” అని సెలవిచ్చెను. నేను మరల గర్వించి గరుడునితో విరోధము తెచ్చుకొంటిని. తత్ఫలితముగా ఈ మడుగులో తల దాచుకొంటిని. గరుడుడీ ఛాయలకు రాడని నేనెరుగుదును. శ్రీమన్నారాయణుడవైన నిన్ను అవతారమూర్తిగా గుర్తింపగల వివేకము నేటికి నీ

కరుణ వలన కల్గినది. నాకు నీ స్పర్శచే శాపవిమోచనమైనది. కాని మునీంద్రుని ఆజ్ఞప్రకారము ద్వాపర యుగాంతము వరకు సర్పరూపముననే యుండవలసి యున్నది. విద్యలు ప్రకాశించుటకు వినయము తప్ప మరియొక మార్గము లేదని దర్శించితిని. ద్వాపర యుగాంతమున నొక పెద్ద సర్ప యాగము జరుగునని కుబేరుడు కాలజ్ఞానము చెప్పెను. దానికి ముందుగా యక్షరూపము ధరించి సకుటుంబముగా ఆత్మ నాశనమునుండి కాపాడుకొందును. నీ యనుగ్రహము ఒక్కటి కల్గినచో నా కన్నియును సమకూరును." అని పలికి సకుటుంబ ముగా నమస్కరించి అదృశ్యు డయ్యెను. గోపకు లెల్లరు కృష్ణుని పరివేష్టించి పరిపరి విధములుగా ప్రశ్నించిరి.

రణగోపుడు : ఏరా! నీవు క్రీడామయుడవట? చెప్పి తివి కావు!

గిరిగుప్త : మడుగులో మునిగినప్పుడెట్లున్నదిరా? గాలి యెట్లాడినది?

ఒక గోపబాలుడు : మొదటనే కా వ ల సి న గాలి యంతయు పీల్చుకొని దమ్ముపట్టి యుండును.

రణగోపుడు : నీవు నోరు మూయుము. నిన్నిక్కడకు రమ్మన్న దెవరు? నీవు వచ్చుట వలననే వీడు కూడ వచ్చినాడు. ఈ ప్రక్కకు రావలదని ఎన్నిమార్లు చెప్పితినిరా?

రెండవ గోపబాలుడు : మేము ఎచ్చట ఉన్నానే తెలివి తప్పిన కృష్ణునకు తెలివి వచ్చినది.

గిరిగుప్త : తన్నులు తగులవలెనా? ఇక్కడ అసలే మతి పోయి మేము కొట్టుకొనుచున్నాము.

మూడవ గోపబాలుడు : కనుకనే ఏమి చేయక చూచుచున్నాను. వాని మతులు పోలేదు. కనుక ప్రణవ నాదము చేసితిమి.

ఉపనందుడు : ఈ కుర్రవెధవలను కొంతకాలము కాళ్ళు చేతులు కట్టి ఆ గోశాలలలో నెట్టి వేళకింత తిండి పెట్టుచుండుడు.

నాలుగవ గోపబాలకుడు : అక్కడ గడ్డి తప్ప తిండి యుండదు కదా! పైగా యిట్టి పరిస్థితులలో మీకేమో ప్రణవము చేయవలెనని తట్టదాయెను.

రణగోపుడు ఏమంటివని గద్దించి కొట్టబోయెను.

నందుడు : వారన్నది సత్యమే కదా! ఊరక గుంజుకొనక ఈ నాడు లేచిన వేళ మంచిదని గ్రహించి అందరును యిండ్లకు పొండు.

మరొక గోపబాలుడు : అవును మరి. సర్పములు కూడ ఇచ్చటి నుండి పోయినవి కదా! ఇక భయము లేదు.

రణగోపుడు : ఎచ్చటనైన తేళ్ళు, జెర్రిలు కూడ ఉన్నవేమో చూడుడు!

ఇంకొక గోపబాలుడు : అవి కూడ ఈ పాటికి పారి పోయి యుండును. అవి వీటికన్న చిన్నవే గదా!

27

"మన కేశి స్వాములవారు సిద్ధి పొందిరను వార్త విని చాల విచారించితిని. మీకు కుడిభుజము నొప్పిపెట్టినట్లైనది. నూతన యోగమార్గ వ్యవస్థాపకులు దాటిపోయిరి." అని భుజములపై శాలువ సవరించుకొనుచు అక్రూరుడు కంసుని కన్నులలోనికి చూచెను.

కంసుడు: రాజ్యాంగ తంత్రమునందు దయాదాక్షిణ్యములకు తావు లేదు. ఇంతవరకును మనకు రెండు భయకారణము లుండెడివి. ఒకటి దేవకి అష్టమ గర్భము. రెండవది—ఈ నా సోదరుడగు కేశి. అందొకటి తొలగినది. బంధుశోక మున్నను రాజనీతి ననుసరించి మనస్సు కొంత కుదుట పడినది.

అక్రూరుడు: అట్లైనచో వినుడు. కేశిస్వామి సిద్ధి పొందిన వార్త జరాసంధుల వారికి తెలియజేసి, తాము ఈ సందర్భమున హర్షము ప్రకటించుట క్షేమము. సందర్భమును బట్టి తాము యువనుల పొత్తు నంగీకరింపని వారని జరాసంధుడు మెచ్చుకొనును.

కంసుడు : దానితో మనబాధ తీరుట ఎట్లు? మొదట దేవకి అష్టమ గర్భమును గూర్చి కార్యాలోచనము చేయుము.

వ్రజగణము నానందపడుచు తమ పల్లెపట్టులు వదలి యమున కవ్వలి యొడ్డున బృందావన భూములలో స్థిరపడిరి. తాము బృందావనము పోయి వచ్చినచో నెట్లుండును?

అక్రూరుడు : ఇంతవరకు పోయిన వారు తిరిగి రాలేదు. కాని నేను పోయివచ్చుటలో కీడు లేదు. చుట్టము చూపుగా పోయి పరిస్థితులను గమనించుకొని రమ్మన్నచో వచ్చెదను.

కంసుడు : పరిస్థితులను గమనించు కొనుటకు పోయినచో వ్రజబృందము వారు తిరిగి రానీయరు. బంధుత్వముతో బాలకుని పిలువనంపినచో కార్యసిద్ధి సుకర మనుకొందును.

అక్రూరుడు : ఇప్పుడున్న పరిస్థితులనుబట్టి వారు మన బంధుత్వములను విశ్వసింపరు. అదికాక బాలకు నాహ్వానించుటకు సందర్భమేదైన నుండవలెను కదా!

కంసుడు : నేనొక ధనుర్యాగము ప్రారంభింప నుంటినని మొదట ప్రకటన చేయింతును. ఆ సందర్భమును పురస్కరించుకొని బాలకు నాహ్వానింప వచ్చును. నచ్చచెప్పుటకు తమ పద్ధతి యుండనే యున్నది కదా!

అక్రూరుడు : నిజమే. కాని బలాబలములు తెలియక ముందే ఆహ్వానించుట క్షేమమా? ఇన్ని మహాపిశాచములను అతడు అంతమొందించె నన్న సత్యము మరువరానిది. దాని కతనికి గల బలమెట్టిదో తెలియదు కదా! కేవలము బాలుడిట్టి కార్యసాధన చేయగలడని నమ్మవచ్చునా?

కంసుడు : కుశాగ్రబుద్ధులు కూడ పొరబడుచుందు రనుటకు మీరే నిదర్శనము. ఇప్పటికా బాలునకు పండ్రెండు సంవత్సరములు నిండలేదు. మనము పిశాచములను ప్రయోగము చేయునాటికి అతడింకను శిశువు. అత డంతమొందించె ననుట నమ్మవచ్చునా? అతని వెనుక నెవడో మహాతంత్ర విద్యాకుశలుడుండి అహోరాత్రములు కాపాడుచుండవలెను. ఆ ప్రదేశము నుండి బాలుని తప్పించి స్థానభ్రంశము చేయవలెను. అతని కున్నది స్థానబలము కాని తన బలము కాదు. కనుకనే వానిని రావించునట్టి ప్రయత్నము అన్నివిధముల అనుకూలించును. నేను రాబోవు శుద్ధ తృతీయనుండి ఏడు దినములు ధనుర్యాగ దీక్షలో నుందును. మీరు మాత్రము బృందావనము పోయి ఎట్లైనను నందయశోదలను నచ్చజెప్పి బాలకుని తోని వచ్చుటలో సిద్ధ సంకల్పులు కావలెను.

అక్రూరుడు : సంకల్పము తమది గదా! సిద్ధికూడ తమదే. ఈ సంకల్పమున తమకు సిద్ధి పొందినచో లోక కల్యాణము జరుగును. మా బోటి వారికి కావలసినది లోకకళ్యాణమే కాని, ఈ పదవులు నిత్యములు కావు. తప్పక పోయివచ్చెదను.

అక్రూరుడు కొలువునుండి బయలుదేరి హుటాహుటిగా కారాగృహము చేరి దేవకీ వసుదేవులను కలిసికొనెను. వృత్తాంతము తెలియజేసెను.

దేవకి : అన్నా! మీరు రాతని నియోగమునకు అంగీకరించితిరా? మీరే అన్నియు తెలిసి ఇట్లంగీకరించినచో ఏమనగలను?

వసుదేవుడు : నీవే అన్నియు తెలిసి ఇట్లు మాటలాడినచో ఏమనగలుగుచున్నాము? మొదటినుండియు కన్నులార చూచుచునే యున్నావు కదా! ఎవరెన్ని విధముల యత్నించినను జరుగునది దైవ సంకల్పమొక్కటే! బాలుడు జన్మించిన వెంటనే వ్రజమునకు తప్పించుకొని పోవుట ఎట్లు సాధ్యమయ్యెను? వానిని తప్పించుటకు పెద్దలు చేసిన రహస్య ప్రయత్నము లన్నియు వ్యర్థము లయ్యెను. అయినను బాలుడు తప్పించుకొని పోయెను. ఇప్పుడు అతడు రాదలచుకొన్నచో తప్పింపగల వాడెవడు? అతడు రావలెనను దైవ సంకల్పము లేనిచో కంసునికీ బుద్ధి ఎట్లు పుట్టును?

అక్రూరుడు : నే నంగీకరించిన పనులలో జగత్కల్యాణమే జరుగును గాని ఎన్నడును భిన్నముగా జరుగదు. ధర్మసంస్థాపనమే నా చేయు పనులలోని సారాంశము. సందేహపడవలసిన పనిలేదు. నా వలన బాలుని పిలిపించి కంసరాజేంద్రుడు వక్రముగా ప్రవర్తించినచో వానికి కీడు తప్పదు. నా కపకారము తలపెట్టిన కేశి ఎన్ని తంత్రశక్తులు చూపినను అంతరించెను కదా!

28

బృందావన మంతయు అట్టుడికినట్లు ఉడికిపోవుచున్నది. ఏ యిద్దరు గోపకులు చేరినను "నిజమేనా?" అని ఒకరినొకరు మెల్లగా ప్రశ్నించుకొనుచున్నారు. ఏ నలుగురు చేరినను, "అక్రూరుడేల వచ్చెను?" అను ప్రశ్నను గూర్చియే సమాలోచనము చేయుచున్నారు. గోపకాంతలు ఒకరినొకరు చూచుకొనుచుండగా వారి కన్నులలోను, హృదయములలోను ఏదో బెంగ అలముకొనుచున్నది. అందరికిని కృష్ణుడు తమను విడచి పోవుచున్నట్లే అనిపించుచున్నది. ఎవ్వరికిని విషయము మాత్రము స్పష్టముగా తెలియదు. అందరును గుజగుజలు పోవువారేగాని, తెగించి బాహాటముగా ఎవ్వరిని అడుగుటకు సాహసింప లేకున్నారు. పెద్దల మూకాభినయములను, చూపులలో శంకలను, తమకే తెలియని విషయమును దాచుటకు చేయుచున్న ప్రయత్నములను చూచిన గోపబాలురకు, గోపబాలికలకు ఏదో తెలియని గుబులు పుట్టుచుండెను. గోవులకు లేగదూడలకు మాత్రము విషయము స్పష్టముగా తెలిసినట్లేయున్నది. పచ్చిగడ్డి పరకలను నోరాజూచుటకూడ మానివేసి దీనములగు చూపులతో నిలబడి యున్నవి.

నందగోపుని యింట రహస్య సమావేశ మొకటి జరుగు

చుండెను. గర్గులు అధ్యక్షస్థానమున నుండగా, ఆనాటి ముఖ్య అతిథియైన అక్రూరుడు ఉన్నతాసనముపై నాసీనుడై, మందస్మితముతో ప్రశాంతి వాతావరణమును కల్పించుచుండెను.

శతగోపుడు: కంసుడు యాగము చేయుచున్నాడను మాట నమ్మదగినట్లు లేదు.

గిరిగుప్త: యజ్ఞయాగాదులు చేయు సంకల్పము గాని, చిత్తశుద్ధిగాని కంసున కుండుట మేము విశ్వసింపరానిది.

రణగోపుడు: నిరంతర మద్యపాన మత్తుడై నిత్యము వేశ్యాజన పరివేష్టితుడై చరించు కంసుడు యజ్ఞము చేయునని తమవంటి పెద్దలు చెప్పినను నమ్మశక్యము కానిది.

ఉపనందుడు: పైగా చేయునది ధనుర్యాగమట! అది యెక్కడి సంప్రదాయమో తెలియదు.

గర్గులు: ధనుర్యాగమను క్రతువొకటి లేకపోలేదు. బలిష్ఠమైన ధనుస్సు నొకదానిని చేయించి, ధనుర్విద్యకు అధిష్ఠాన దైవమును ఆవాహన చేసి పూజాది కార్యక్రమములు నిర్వర్తింతురు. ఆపైన ఆ ధనుస్సును ఎక్కుపెట్టుడని సదస్యులైన వీరుల నాహ్వానింతురు. సమంత్రకముగా ధనుర్వేదమును అభ్యసించిన వారిలో చిత్తశుద్ధి, సద్బుద్ధి కలవారు దానిని ఎక్కుపెట్టి లక్ష్యమును ఛేదించ గలుగుదురు. ఈ యాగ నిర్వహాణము వలన యుద్ధ విద్యల కధిదేవతయైన కాత్యాయనీదేవి

మార్గాదేవ ప్రాపమున ప్రసన్నుడై, రాజ్యమున అధర్మమును
దమించి, ధర్మరక్షణము చేయును.

రోహిణిగదిలో తలుపుచాటున ఓరగా నిలబడి యశో
దయును, రోహిణియు, మిగిలిన గృహజనమును వినుచున్నారు.
అందరి మొగములలోను భయాందోళనలు తాండవ మాడు
చున్నవి. నడుముపై చేయివేసికొని, వంగిన నడుముతో కోకి
లమ్మ రెండడుగులు ముందుకు వేసి, తీవ్రముగా ఇట్లనెను :
"అది యే యోగమైనను పెద్దవారి నాహ్వానింప వలెను గాని,
మా కుర్రకుంకల కక్కడ పనియేమి ? ఇందేదో దుర్బుద్ధి
యున్నది. ఆ కంసున కేదో పోగాలము దాపురించినది. అయి
నను మా సుతులో అక్రూరులవంటి పెద్దలు చాలు సంపుకొనుట
యేమైన న్యాయముగా నున్నదా ?" అని పలికివేసెను. తాము
అని చెప్పలేకను వెనుకాడుచున్న తమ భావములనే కోకిలమ్మ
వారి మనస్సునే ఆవేశమును వెలికిగా నిట్టూర్చిరి.

పరిగెంచు పట్టు పల్లెవాటును మునివేళ్ళతో సుతార
ముగా సరిచేసికొనుచు, చెరగని మందహాసముతో అక్రూరు
డిట్లనెను : "ఏ పని యెప్పుడు జరుగవలెనో నిర్ణయించు వారము
మనము కాదు, సర్వము కాలస్వరూపుడైన నారాయణుని
విలాసము. ఎవని సంకల్పమును బట్టి వానికి కర్మఫలితము
లభించును. కంసుని సంకల్పము దుష్టమైనచో అది వానికే
అపకారము కాగలదు. నా సంకల్పము లోక కళ్యాణమే గాని

ము కాదు. మీ హృదయముల వలెనే మీ సంకల్పము స్వచ్ఛమైనవి. కనుక మీకే యాపదయు రాదని నేను వచ్చితిని..."

ఉపనందుడు : కాని, మేము చింతించునది మా క్షేమ గూర్చి కాదు. మధురానగరమున కేగనున్న బాల ని క్షేమమును గూర్చియే మా యాందోళనము. పసి సంకల్పమేముండును-ఫలితమును నిర్ణయించుటకు?

అక్రూరుడు : ఏ సంకల్పము లేని స్వచ్ఛమైన హృద నుండి వెలువడు ఫలితాంశము జగత్కల్యాణమే గదా! రాజ్యమున పుష్కలముగా వర్షములు కురియుటకు మేమి? అందు నా సంకల్పమేమియు లేకపోవుటనో! పాలు పంచుకొని నిర్వహించిన యే కార్యమునైనను కళ్యాణమే సిద్ధించుట అనుభవ సిద్ధము.

శతగోపుడు : మీరు మహానుభావులు. బాలకృష్ణుని మునకు మీరు బాధ్యత వహింప గలరా!

అక్రూరుడు చల్లని వెన్నెల వంటి చిరునవ్వుతో సిల్లి : "ఇన్ని సంవత్సరముల కాలములో మీరు బాధ్యత ంచుట వల్లనే బాలకృష్ణుడు క్షేమముగా నున్నాడందురా? ను ప్రయోగించిన ఇన్ని దుష్ట శక్తుల నుండి బాలకృష్ణుడు ప బడుటకు కారణము-అతనిని వెన్నంటి రక్షించుచున్న

నారాయణుని దివ్యశక్తియేగాని మానవ ప్రయత్నము కాదను టకు మీరే ప్రమాణము.

అంతవరకును మాటలాడని నందుడు కలుగజేసికొని యిట్లనెను: "ఇన్ని వికల్పములు అక్కర లేదు. మీ యీ ప్రయత్నము వసుదేవులకు తెలియునా?"

అక్రూరుడు: వసుదేవునితో ఈ విషయము వివరముగా చర్చించి, అతడు అనుమతించిన మీదటనే నేను ప్రయాణము కట్టితిని. బాలకృష్ణుని క్షేమమును గూర్చి మానవ ప్రయత్న మక్కర లేదని అతడును నా మాటనే బలపరచెను.

నందుడు: చాలును. మా ప్రభువు వసుదేవుల యనుమతి యైనచో మనము శంకించ నక్కర లేదు. ఈ విషయమున ఆచార్యు లేమందురో?

గర్గుడు: అక్రూర మహాశయులు కంసుని లోతుపాతు లన్నియు తెలిసినవారు. బాలకృష్ణుని క్షేమమునకు వారు బాధ్యత వహింపక పోయినను, మనము వారిపై నీ భారము నుంచ వచ్చును. బాలకృష్ణుని క్షేమము వాని చేతిలోనే యున్నది. ఈ విషయమునకు వసుదేవుని అనుమతికూడ నైనది గనుక మనకు సందేహ మక్కర లేదు. కంసుడు వామాచారమున ఉపాసన చేసి సాధించిన క్షుద్రశక్తులలో చాలవరకు బాల కృష్ణుని చేతిలో అంతరించి పోయినవి. శేష మధురా నగరము

చేసులోపున నేను చండీహోమము చేసి, శైలపుత్రియైన కాత్యాయనీ దేవి నావాహనము చేసెదను. దానితో కంసుని యొద్ద క్షుద్రశక్తులేమైన మిగిలియున్నచో నవి దగ్ధమైపోవును. నందరాజా! మనమిక నిర్భయముగా బాలకృష్ణుని, బలరాముని అక్రూరులతో బాటు పంపవచ్చును.

అందరును అంగీకరించిరి. ఆవలి గదిలోని యశోదా రోహిణులు, కోకిలమ్మ, తదితరులు గ్రుడ్ల నీరు గ్రుక్కుకొనుచు నిలబడి పోయిరి.

29

బలరామ కృష్ణులు బృందావనము విడచి మథురా నగరికి పోవనున్నారను వార్త కొద్ది నిమిషములలో ఉప్పెనవలె బృందావనమంతయు వ్యాపించెను. గోపకులకు, గోపయువతులకు ఆవేశము ఎగదన్నుకొని వచ్చుచుండెను. అందరును ఉరుకులు పరుగులపై నందగోపుని యింటి ముంగిటికి చేరుకొనిరి. గోప బాలురకు, బాలికలకు కూడ తెలిసిపోయినది. లేడి పిల్లలవలె పది యంగలలో పెద్దవారికన్న ముందే నందుని యింటికి చేరుకొనిరి. ముందు బాల బాలికల సముద్రము, ఆ వెనుక గోపీ గోపకుల సముద్రము! అమావాస్య నాటి సముద్రమున కెరటముల వలె బాల బాలికలు గంతులు వేయుచున్నారు.

అప్పటికే అక్రూరుడు వచ్చిన రథము ప్రయాణమునకు సిద్ధమై యుండెను. లోపలి గదిలో యశోదా రోహిణులు కన్నుల నిండిన నీటితో బలరామ కృష్ణులకు అలంకారములు పూర్తి చేయుచుండిరి. శతగోపుని భార్యకూడ బాలకృష్ణుని యలంకరణమున సహాయము చేయుచుండెను. రాధ ఒక మూల నిశ్చేష్టయై కూలబడి యుండెను. అలంకరణము పూర్తియైనది. యశోద నెమలి పింఛమును అలంకరింప బోవుచుండగా

కృష్ణుడు మెల్లనెత్తి రాధ సద్దు చేసెను. ఆమె గడ్డము క్రింద చూపుడు వ్రేలుంచి పైకెత్తి, "అత్తా! నెమలి పింఛము పెట్టనా?" అని గారాము చేసెను. నిస్తేజముగా నున్న రాధ చూపులు ఒక్కసారిగా వెలిగెను. కరడుగట్టియున్న దుఃఖము సడలిపోయెను. కృష్ణుని గాఢముగా గుండెలకు హత్తుకొని ఏడ్పును మానెను. గదిలోని స్త్రీలందరును ప్రశాంతి కలిగిరి.

కృష్ణుడు రాధ కన్నులలోనికి సూటిగా చూచెను. రాధ హృదయములో కృష్ణుని వాక్కులుగా నిట్లు వినిపించెను. "అత్తా! ఈ విషాదమేమి? నే నెన్నడైన నిన్ను వదలి పోయి తినా? అనంతయుగములనుండి ప్రకృతి మూర్తివైన నీ హృదయములో నే నున్నాను. పరమపురుషునిగా నా నుండి నీవు జన్మించినావు గనుక నీవు నా సమాప్తైవు. సృష్టికి స్థితి కారకుడ నైన విష్ణువుగా నా హృదయములో ప్రేయసివై నీ వుండి నీ హృదయములో నన్ను నిలుపుకొంటివి. మాతృమూర్తివైన ప్రకృతివై, అనంతకోటి జీవరాసుల రూపములోని నా తల్లివై, నా హృదయమున నీ వున్నావు. కనుక నీలో నేనున్నాను. మన యిరువురి యీ అనుబంధము శాశ్వతమైన పురాణగాథ. నీ తాపత్రయ వ్యామోహాల వన్నెచిన్నెల నన్నిటిని ఈ నెమలి పింఛముగా నాకు అలంకరింపుము. ఈ సృష్టియందలి సమస్త జీవులును, ప్రకృతి స్వరూపులు. కనుక వారందరును నా ప్రేయసీ స్థాన మలంకరింప గలరు. వారిలో అంతర్యామిగా నున్న 'నేను' పురుషుడను. కనుక అందరికిని నేను ప్రియుడను.

అత్తా! మానవు లందరును తమతోటి జీవులలోనున్న 'నన్ను' ప్రియునిగా దర్శించుట నేర్చిన నాడు, ప్రతి జీవియు గోపిక యగు రాధామూర్తి యగును. ప్రక్కనున్న పశుపక్ష్యాదులతో సహా 'నా' స్వరూపమైన ప్రియుడుగా దర్శనమిచ్చును. జీవిత మొక యుద్ధసీమగా నుండుట మాని, జీవిత మంతయు రాసక్రీడ యగును. నీ వంటి యీ గోపిక లందరును ఒక్క బృందముగా నాకు ప్రేయసి కాగలిగినప్పు డిది బృందావన మగును. ఇది నేను నీకిచ్చిన శాశ్వతమైన వరము. రమ్మా! నీ మనస్సనెడి నెమలి పింఛెమును నా కర్పించుము. నీ మనస్సు నీది యైనచో మనమధ్య అడ్డంకి యగును. దానిని నా కర్పించినచో నా పూలపై మనోహరమైన అలంకారముగా భాసింప గలదు."

ఈ వాక్యములు తన హృదయము నుండి వినుచున్న రాధకు మనస్సు కలక దేరెను. కన్నులు తుడుచుకొనుచు లేచి, ప్రక్కనున్న నెమ్మిపింఛమును బాలకృష్ణుని సిగలో అలంకరించి, బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకొనెను. బాలకృష్ణుడు కొంటె నవ్వుతో, "మరి నేనో?" అనుచు రాధ బుగ్గపై ముద్దు పెట్టుకొనెను. యశోదకు, రోహిణికి, కోకిలమ్మకు కూడ ముద్దులు పెట్టెను. కృష్ణుడు పెట్టిన ముద్దులతో యశోదా రోహిణులకు వాత్సల్యము హృదయములనుండి యెగదన్నుకొని వచ్చెను. పండుముదుసలి యైన కోకిలమ్మకు ప్రేమ వెల్లువై, కృష్ణుని బుగ్గలు పుణికి ముద్దులు పెట్టుకొని, "వెర్రినాగన్న! ఈ

మాన్నను వదలిపోయెదవురా?" అని గద్గద స్వరమున పలి కెను. రాధకు మాత్రము లోకా లోకముల కతీతమైన శృంగార స్పర్శ యొకటి హృదయమున తాకెను. కన్నులు పర వశమున అరమూత పడెను.

కృష్ణుడు ధట్టీలోనుండి వేణువు తీసి నెమ్మదిగా గాన మారంభించెను. గదిలో నున్న స్త్రీ జనమంతయు నిశ్చలముగా నిలబడిపోయెను. అందరికిని కృష్ణుడు తమను ముద్దు పెట్టుకొన్నట్లే యనుభూతి కలిగి మైమరచిపోయిరి. ప్రక్క-యింటి వారి క్రొత్త కోడలు, తన భర్త బాలకృష్ణుని రూపమున తనను ముద్దులు పెట్టుకొన్నట్లు అనుభూతి చెంది, మైమరచెను. ఆమె అధరములపై దంతక్షతము లేర్పడెను! ప్రౌఢయైన ఆమె అత్త గారికిని తన భర్త కృష్ణుడై ముద్దులు పెట్టుకొన్నట్లే యనుభ వము కలిగెను. ఆ యింటనున్న వృద్ధురాలికి కూడ, గతించిన తన భర్త కృష్ణుడుగా ముద్దుపెట్టుకొన్నట్లు స్పర్శ కలిగెను.

సుందరి గదిలోనికి వేణుగానము ప్రసారమై పురుషుల నందరిని తాకెను. ప్రతి పురుషుడును తానొక నవ వధువై నట్లును, తన భర్త తనను మొదటిరాత్రి యనుభవమున తేలించుచున్నట్లును అనుభూతి కలిగి, సొక్కి పోయిరి. నందునకు- తాను క్రొత్త పెండ్లి కూతురు కాగా, యశోద కృష్ణరూప మైన తన భర్తయై లాలించుచున్నట్లు అనుభవ మయ్యెను.

వేణుగానము ఇంటిని దాటి బహిరంగణమునకు వ్యాపిం

చెను. గోప నాయువకులును, యువతులును ఆవేశము కరగిపోగా, తామే వేణుగానమున కరగిపోయిరి. గోప బాలికలకు తమ సన్నిహిత పురాణ మిత్రుడగోకడు హృదయమున నిండిపోయి నట్లుండెను. గోప బాలికలందరును తమ కాత్యాయనీ వ్రత ఫలముగా కృష్ణుడు తమను పెండ్లి యాడినట్లు అనుభూతి కలిగి పరవశులై నిలబడి పోయిరి. గోవులు, లేగదూడలు, పశు పక్ష్యాదులు కూడ వేణుగానమున లీనమై పోయెను.

అరగడియలో నందరికిని తెలివివచ్చెను. తమ వికారము లకు తామే వింత పడుచు, తమ అనుభూతి స్పర్శ స్మరణలో సొక్కుచు కులుకుచుండిరి. మొదటి రాత్రి తెల్లవారి గది బయటకు వచ్చిన వధువు వలె, ప్రతి వ్యక్తియు ప్రక్కవారి నుండి చూపులు త్రిప్పుకొనుచు, సిగ్గుల మొగ్గలై పోయిరి.

ఈ వికారములనుండి రెండుమూడు నిమిషములలో తేరుకొని చూచుసరికి బాలకృష్ణుడు గదిలో లేడు! బలరామ కృష్ణులతో అక్రూరుడు ఎక్కిన రథము అప్పటికే యోజనము దూరము సాగిపోయెను. దిగాలు పడుచు నిలబడిపోయిన వారి హృదయములలో మాత్ర మీ వాక్కులు వినవచ్చుచుండెను.

“నేను మిమ్ము వదలి పోలేదు. ఈ ఎడబాటు తాత్కాలికమే! నేను మరల మిమ్ము చేరుకొందును! మీ కర్తవ్యము నాచరించుచు నాకై వేచియుండుడు. నా సాహచర్యమును మరల మరల అనుభవింప గలరు! ఇది సత్యము!!”

30

బాలకృష్ణుని వేణుగానపు అనుభూతి నుండి పూర్తిగా తేరుకొన్న బృందావనమంతయు నిస్తబ్ధముగా నుండెను. అందరిలోను ఏదో ఒక శూన్యభావము! సాయం సంధ్య సమీపించుచున్న కొలదియు వారి మనస్సులు పనిచేయ నారంభించినవి. గోపకాంత లెవ్వరును గృహ కృత్యముల నుపక్రమించుట లేదు. ఆనాడంతయు గోష్ఠములలోనే యుండి పోయిన గోవుల పాలు పిదుకుట కెవ్వరును ప్రయత్నించుట లేదు. లేగదూడలు కూడ పాలు త్రాగువేళ యైనదని మరచి పోయి నట్లున్నవి!

ఇంతలో కాత్యాయనీదేవి యాలయ ప్రాంగణమున జేరిన గోపబాలకులలో నొకనికి అకస్మాత్తుగా నొక భావము తోచెను. బాలకృష్ణుడు తమకు నేర్పిన ప్రణవనాదము పట్టినచో బాలకృష్ణుడు మరల తమచెంతకు చేరకుండునా? నెమ్మదిగా ఆ గోపబాలుడు నేలపై నాసీనుడై పద్మాసనమున కూర్చుండెను. మిగిలిన గోప బాలురు కూడ నాసీనులైరి. ఓంకారము గోప బాలకుల హృదయ కుహరములలో నుండి యుద్బుద్ధమై వెలు వడెను. "కృష్ణుడు వెడలి పోయినను ఈ ప్రణవనాదము మనలను వదలిపో నున్నట్లున్నదే!" అని చిరాకుపడుచు పెద్దలంద

గను క్రమముగా నిలచుచుండిరి. బృందావనమునుండి మధురా నగరమునకు పోవు విశాలమైన బాటవెంట యమున నొరుసుకొని సాగిపోవుచున్న రథము అందరకును మనో నేత్రములలో కనుపించెను. రథస్థుడైన బాలకృష్ణుడు అర్థ నిమీలిత నేత్రుడై నిశ్శబ్దముగా ప్రణవగానము చేయుచుండుట స్ఫురించెను. ఆ రథము తమ శరీరమే యనియు, తమ అంతరాంతరములలో నుండియే బాల కృష్ణుడు ప్రణవమును పట్టుచున్నాడనియు దర్శన మిచ్చెను. ఆ ప్రణవనాదము నిశ్శబ్దమగుటచే, ఇది శాశ్వతకాలము నుండి నడచుచున్న గాథయే యైనను తాము గమనింప లేకున్నామని కూడ గమనింపు కలిగెను. పరమ పురుషుడైన బాలకృష్ణునితో బాటు ప్రణవనాదము బుద్ధిపూర్వకముగా చేయగలిగిన గోపబాలకులు పూర్వ జన్మల లో ఋషులై యుండవలెనని వారికి స్ఫురించెను.

గోప బాలకులు సారించిన ప్రణవనాద లహరిలో మానవులే గాక గోవులు, గోవత్సములు, వృషభములు, ఇతర పశుపక్ష్యాదులు, తరులతాగుల్మములు గూడ పరవశము లయ్యెను. బాటవెంట సాగిపోవుచున్న ఉత్తమజాతి అశ్వములు కూడ ప్రణవనాదమున పులకించి, చెవులు కదలించుచు సాగిపోయెను. నారాయణ అష్టాక్షరీ మంత్రమునకు మనస్సును బిగించుకొని యున్న అక్రూరుని మాత్రము ప్రణవనాదము సోకలేదు. తన సాయం సంధ్యానుష్ఠానమునకు వేళయైన వెంటనే ఆగిపోయిన అశ్వముల భక్తికి అతడు పులకించెను.

అక్రూరుడు రథము దిగి, అనుష్ఠానమునకు పోయివత్తు నని కృష్ణునితో చెప్పి యమునానది రేవులో దిగెను. స్నానము పూర్తిచేసి అనుష్ఠానమున నిలచిన అక్రూరుని మనస్సుకూడ క్రమముగా వేణువ నాదమున సగము కరిగిపోయెను. సూర్యునికి అర్ఘ్యమిచ్చుటకు దోసిలితో పట్టిన నీటిలో బాలకృష్ణుని మనోహరమైన రూపము ప్రత్యక్షమయ్యెను. అక్రూరుడు నివ్వెరపోయి బాటలో నున్న రథము వంక చూచెను. బాలకృష్ణుడు బలరామునితో సల్లాపములు చేయుచుండెను. మరల తన దోసిలి లోనికి చూడగా బాలకృష్ణుడే కనుపించెను. యమున నీటిలో చూడగా బాలకృష్ణుని చిరునవ్వుల కాంతులే కన్నులకు కట్టెను. యమున కావలి యొడ్డున నుండి యేదో నిశ్శబ్ద నాదము హృదయమున సూటిగా తాకుచుండెను. యమున యొడ్డున విరగబూచి యున్న పుష్పకుంజములు కూడ బాలకృష్ణుని చిరునవ్వుల సుగంధములనే గుబాళించు చున్నట్లు తోచెను. అస్తమించుచున్న సూర్యబింబము వంక చూడగా, బాలకృష్ణుని మందహాస రోచిస్సులే గడ్డగట్టి సూర్యబింబముగా రూపొందినవని దర్శన మిచ్చెను.

"ఎవరీ బాలకృష్ణుడు? నా హృదయమున అనుసంధానము చేయుచున్న నారాయణ స్వరూపమే యీ బాలకృష్ణుడా? ఇతడు నారాయణుడా? అంతర్యామియైన విష్ణుమూర్తియా? లేక మానవమాత్రుడైన బాలకృష్ణుడా? కంసునికి ఆయువు పరిసమాప్త మగుట నిశ్చయమా? అతడు సాధించిన [illegible]ద

కష్టములెన్నియు కలసినను వానిని సహింపలేవా? ఏమో! ఇప్పటి కెన్ని కష్టములు ధ్వంసమైనవి గదా!...” ఇట్టి యాలోచనలతో అప్రయత్నముగనే అనుష్ఠానము తీర్చుకొని సవితృమండల మధ్యవర్తియగు నారాయణుని గాయత్రీ మూర్తిగా ధ్యానించుచు, సున్నితముగా పాదన్యాసము చేయుచు మెట్లెక్కి ఒడ్డుపైకి వచ్చెను. ధ్యానమున కూడ నడుమ నడుమ బాలకృష్ణుడే అక్రూరుని హృదయమున పచారులు చేయుచుండెను.

అతడు రథమును సమీపించుచుండగా అన్నతో సల్లాపములు చేయుచున్న బాలకృష్ణుడు చిరునవ్వు నవ్వెను. “గాయత్రీ మంత్రమనగా నేమో తెలిసికొనవలెనని చాలకాలమునుండి ఉబలాట పడుచున్నాను. ఎవ్వరును నేర్పకున్నారు. ఇప్పుడు మహానుభావులగు తమ సన్నిధిలో మధురానగర నివాస దినములలో నేర్చుకొన వచ్చునని ముచ్చటగా నున్నది.” వందల కొలది శిష్యులకు గురువై పూజలందుకొనుచున్న అక్రూరుడు బాలకృష్ణుని మాటలకు పులకరించెను. వెనువెంటనే అంతరాంతరములలో ఒకమూలనుండి అదటు ప్రారంభమయ్యెను. “గాయత్రీ మంత్రి పునశ్చరణము, మననమే గాని తనకు నిజముగా గాయత్రి యనగా నేమో తెలియునా? . . . ఇన్ని నాళ్ళనుండి లేని యీప్రశ్న యీక్షణమున పుట్టిన దేమి? . . . ఇప్పుడు తాను పొందిన దర్శనమునకు తన కర్థము తెలిసినదా? గాయత్రి యనగా సవితృ మండల మధ్యవర్తియగు బాల. . . కృష్ణుడా? నారాయణుడా?” అక్రూరుడు తల విదలించి, చిరునవ్వు తెచ్చుకొనుచు మౌన మందస్మితము చిందించెను.

రథము మధురానగరాభి ముఖముగా సాగిపోయెను.

31

అవ్యక్తమైన ఆకాశపు టవ్వలి లోతుల నుండి అమృతమును క్షీరధారలుగా లోకమునకు వర్షించు చున్నట్లు కార్తీకమాసపు వెన్నెలలు కాయుచున్నవి. ఆ వెన్నెలల నిముడ్చుకొనిన శరన్మేఘముల ధవళకాంతులు ఆర్తుల కభయముద్ర పట్టుచున్నవి.

ఆ శరన్మేఘముల నడుమ నుండి తమ్మిపూరేకులతో నిర్మింపబడిన పుష్పక విమానమొకటి దిగి తన కడకే వచ్చుచున్నట్లు దేవకీదేవి స్వప్నమున కనిపించెను. తమ్మిపూలవంటి పాదములు న్యాసము చేయుచు పదునొకండు వత్సరముల యీడుగల బాలుడొకడు తనవంకకే వచ్చుచుండెను. ముఖ రేఖలు మాత్రము విస్పష్టముగా కానవచ్చుట లేదు. దేవకీదేవికి హృదయము గొంతుకలో కొట్టుకొనెను. ఆ బాలుడు తామరతూండ్ల వంటి బాహువులతో ఆమెను కౌగలించుకొనెను. మృదువైన వ్రేళ్ళతో ఆమె కన్నీరు తుడిచెను. ఆనంద ముద్వేలమై ఆమె మేల్కాంచెను. తన కన్నీళ్ళు తుడుచుచున్న ఆ కరాంగుళుల మృదుమధుర స్పర్శ మాత్రమామెకు సత్యముగనే నిత్యముగనే అనుభూతమగుచుండెను.

ఆ సమయముననే ప్రక్కను నిద్రించుచున్న వసుదేవుడు నిద్రలో నుండి గభాలున మేల్కాంచెను. మేలుకొనియున్న దేవకీదేవి నాతడు కొద్ది క్షణములపాటు గమనింపలేదు. స్వప్నానుభూతిని జీర్ణించుకొనుటకు ప్రయత్నము చేయుచున్న వానివలె కన్నులు మూసికొనెను. కన్నులు తెరచి, దేవకీదేవిని చూచి, "నీవు నిద్రింపలేదా?" అని యడిగెను. "స్వప్నమే మెలకువ వచ్చినది...." అని ఆమె యాతని వైపు ప్రశ్నార్థకముగా చూచెను.

"నాకొక చిత్రమైన కల వచ్చినది. రూపరేఖలు తెలియని సుమారొకయేడు వత్సరముల బాలుడు శిఖిపింఛమౌళియై మనలను చేరవచ్చుచుండెను. కంసుడు పిశాచరూపము ధరించి, ఖడ్గధారియై ఆ బాలుని కడకు వచ్చెను. ఖడ్గము ఝళిపించుచు, కోరలు తెరచి వికటాట్టహాసము చేసెను. బాలుడు చిరునవ్వు నవ్వెను. కాని మందహాసరోచులు శిఖాలంకృతమై యున్న నెమ్మిపింఛముపై ప్రసరించెను. మరుక్షణమే అది విశాలమై పెరిగిపోయి, చిత్రవర్ణ చిత్రితమగు వలవలె కంసునిపై పడెను. అతడా వలలో గిలగిల లాడుచుండగా ఆ బాలుడు చేతనున్న వేణువుతో కంసుని స్పృశించెను. ఆ వేణువు చివర సహస్రశిఖాప్రదీప్తమైన సుదర్శన చక్రము గిరగిర తిరుగుచుండుట నేను గమనించునంతలో కంసుడు విలవిల తన్నుకొనుచు భస్మమయ్యెను. ఆ బాలుడు "తండ్రీ!" అని నన్ను పిలచునంతలో నాకు మెలకువ వచ్చి

[illegible]
[illegible]

[illegible]
[illegible]
అని [illegible]
[illegible]
లక్షింపు [illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
ముందు [illegible]
[illegible]
[illegible]

[illegible] జాగ్రత్త
[illegible] !

దాని విశాలమైన ఛాయలో నొక సర్వాలంకార విభూషిత మైన పట్టుపరుపుల పట్టెమంచము. దానిపై నొక అపూర్వ సౌందర్యరేఖా విభాసితయగు యువతి. నగ్న సౌందర్యమును వెలార్చుచు కన్నులు మూసి పరుండియున్న యాకామినిని చూడగనే కంసునిలోని భయము మాయమై కామావేశము చెలరేగెను. ఒక్క పరుగులో సమీపించి యామెను బిగియార కౌగలించెను. అచేతనమైన శవస్పర్శతో నాతడు అదరిపడి కనులు తెరచెను. ఆమె చనిపోయినది! శవమును తాను కామాంధకారమున కౌగలించుకొనెను !! కంసుడు భయకంపితుడై వెనుదిరిగెను. ఆ దృశ్యము మాయమయ్యెను

ఇంతలో తన మందిరములో వెలుగుచున్న దీపశిఖ ఆరిపోయి దానినుండి సెలుక ధూమరేఖ వెలువడి చిత్రమైన ఆకారము ధరించెను. అతడు నిశ్చేష్టుడై చూచు చుండగనే అది పూతనగా కానుపించెను. ఆ ధూమమే మరింత వ్యాపించి వేర్వేరు ఆకృతులు ధరించెను. శకటాసురుడు, తృణావర్తుడు— అన్నియు తాను ముందుకొని పంపిన రాక్షసులే! ఆ ఆకృతులన్నియు ప్రళయ భీకరముగా నవ్వుచు అతని పట్టెమంచము చుట్టును మూగెను. "చేతకాని యజమానివి—మమ్మేల ప్రయోగించితివి? నిన్నే పీకుకొని తినుటకే వచ్చినాము. నేటితో నీ ఆయువు మూడినది." అన్నియు వేర్వేరు స్వరముల, అపశ్రుతుల కంఠధ్వనులతో నొక్కసారిగా కేకలు పెట్టినవి. కంసునకు గుండె లవిసిపోయెను. శిరస్సునుండి దిగచెమటలు పోయు

చున్నవి. చెమటలతో పట్టుపరపు తడిసిపోయెను. అతడు మరొకసారి పరికించి చూడగా, ఆ పిశాచాకృతుల ముఖము లన్నియు పదునొకండు వత్సరముల బాలుని పసిముఖములుగా కన్పట్టెను. శిఖాబంధముపై నెమ్మిపింఛము! ఆ పింఛమునందలి వన్నె చిన్నెలన్నియు జాజ్వల్యమానములై కంసుని అంధుని చేసెను. అతడు భయముతో కేకపెట్టి మేల్కాంచెను. ఇక ఆ రాత్రి యాతని కంటిపై కునుకు రాలేదు. తీవ్రమైన ఆందోళనతో, ప్రాణభీతితో చెమటలు దిగజారుచుండగా నాతడు పచారులు చేయుచునే యుండెను.

కంసుని గజశాలలో నిద్రించుచున్న కువలయాపీడ మను పేరుగల మదించిన యుద్ధగజము, సింహము తనపైకి లంఘించి కుంభస్థలమును చీల్చుచున్నట్లు కలగని భయముతో ఘీంకరించుచు లేచెను.

రాత్రి పొద్దుపోయిన వెనుక అక్రూరునితో బాటు మధురానగరమునకు చేరుకొన్న కృష్ణ బలరాములు అక్రూరుని భవన ప్రాంగణమున చంద్రకాంత శిలామంటపమున సుఖ నిద్ర చెందిరి.

"ఓహో! ఈ యువతీలోక సౌందర్య చక్కదనమైన చూ
తివే?"

"నాగరికత మెరుగని గొల్ల పిల్లదట! లలిత సుంద
మైన లేలేత చిగుళ్ళ వంటి ఆ పాద ద్వంద్వమును జూచి
యెవరైనను ఆ మాట నమ్మగలరా?"

"గొల్లకాంతకి అంతటి సుకుమార హాస్తము లుంటా
మాత్రము నమ్మదగినదా?"

"మోహినీ! చూడవే! ఆ నడకలలో నున్నవి రా
హంసల ఒయ్యారములా? లేక కోడెసింగపు శ్రీవులా?"

"ఆ పిరాల పలుకుల సందడిని సుందరాంగుల కై స
చాలించి చూచుచున్నదిగదే!"

"ఆ మనోహరాక్షరము లంపెడి సందేశము ననువదిం
కొనగల్గు యువతి యెవ్వరో?"

మహారాజనగర రాజమార్గమున సింహపు పిల్లవ
వనమునుండి వచ్చినములవలె, ఏనుగు గున్నలవలె నడచి పోవుచు

కృష్ణ బలరాములను జూచిన నగర యువతులును, బాలికలును [illegible] వయస్సును గమనించు [illegible]. ఒక వృద్ధ స్త్రీ కలుగ జేసికొని యిట్లనెను:

"ఏలా మొగము వలె నున్నది. ఈ వచ్చిన చిన్నవాడు కంసరాజేంద్రులకు అగర్భశత్రువట! నేటితో ఆయువు తీరిపో నున్నదని పురజనులు చెప్పుకొనుచున్నారు—పాపము!"

ఒక యువతి కస్సుమని లేచెను: "ఆయువు తీరుట నెవ్వరికే అమ్మమ్మా! లలిత మనోహరమైన ఈ శరీరమును తాకిన వాడు నాశనమై పోవును!"

"అక్కడ రాజమార్గమున జరిగిన విశేషములు నీవు వినలేదా? రాజుగారి చాకలి—ఆ పిశాచపు మొగమువాడు—ఈ చిన్నవాని కేమని పలికెనట. వాని వెంటనున్న మూటలలోని రాచదుస్తులు చూడగనే బాలకృష్ణుడు ముచ్చటపడి కొన్ని వస్త్రములిమ్మని కోరగా, వాడు ఛీత్కారము చేసెనట! ఇంకే మున్నది? ఈ చిన్నవాని చేతి దెబ్బతో వాడు నరకలోకము చేరెను!"

"ఎంత సుకుమారములైన ఆ హస్తములలో నంత బలమున్నదని యెవరికి ఏమో! నేటితో ఈ మథురా నగరమున యువతుల మాన ప్రాణములకు రక్షణ యేర్పడనున్నదేమో?"

"మరియొక అద్భుతమైన వింతను వింటివ లేదా? పూల

మాల లల్లుకొను ఆ త్రివక్ర - కుబ్జ—ఈ కృష్ణున కెదురు వచ్చె నట. వాని జగదేక మనోహరమైన మోముజూచి నైమర చెను. తన యొద్దనున్న పుష్ప మాలికలను ఈ నల్లపిల్లవానికి సమర్పణము చేసి నమస్కరించెనట! . . ."

" ఛీ! నీ మాటలు పాడుగాను! ఈ శ్యామసుందర మోహన మూర్తిని నల్లపిల్లవాడని హేళన చేయుటకు నీకు నోరెట్లు వచ్చినదే?"

"నా యిష్టము. నాకు నచ్చిన ఈ కుఱ్ఱవాని అందమును నాకు చేతనైనట్లు నేను వర్ణింతును-మధ్య నీ యిష్టమేమి?"

" సరి సరి! మీ వాదులాటలు చాలును గాని, అసలు విషయము చెప్పవే! ఆ ముప్వంకల వనిత యిచ్చిన దండల నాతడు స్వీకరించెనా?"

"స్వీకరించుట యేమి? వాని నలంకరించుకొని, ఆ చిన్న వాడు కొంటె నవ్వులతో ఆ కుబ్జను నవమోహనాంగి యని మెచ్చుకొనెనట! . . ."

అందరును విరుగబడి నవ్విరి. ఒకతె యిట్లనెను: "పాపము! ఆ వికృత రూపిణిని గేలిచేయుట యన్యాయము కదే!"

" ఈ బాలకృష్ణు డెవ్వరిని నొప్పింపడని నాకనిపించు

చున్నది. మనము చూడగలుగునది బాహ్య సౌందర్యము మాత్రమే! ఆత డామె హృదయములోని యే మహా సౌందర్యమును చూచెనో!"

"మీ మాటలేగాని నన్ను చెప్పనీయరా? . . . ఈ బాలుని మాటల కామె నొచ్చుకొని, చిన్నబుచ్చుకొని యిట్లనెను: "అందరును నీ యంతటి అందముగా నుందురా? బ్రహ్మదేవుని సృష్టి విలాసములలో నేనొక వికృత విలాసమును!" అప్పుడతడు, "నీ వందగత్తెవు కావని యన్న వాడెవడు?" అనుచు ఆమె రెండు కాలి బొటన వ్రేళ్ళపై తన కాలి బొటన వ్రేళ్ళతో త్రొక్కిపట్టి, కంఠముక్రింద చేయివైచి లాగి, మరియొక చేతితో శరీరమునందలి వంకలను స్పృశించెనట! అదేమి మాయయో! దాని శరీర వక్రితలన్నియు మాయమైనవట! వానియందేమి మహత్తు కలదోగాని, ఆ కుబ్జ అపురూప సౌందర్యమును చూచుటకు మధురా నగరము విరుగబడుచున్నదట!"

బలరామ కృష్ణులు రాజమార్గమున సాగుచుండగా, సుగంధకారుడగు సుదాముడను వాడు వారి నాహ్వానించెను. మనోహరములగు అంగరాగములను, చందనాగరు చర్చలను సమర్పించి కృష్ణునకు సాష్టాంగ నమస్కారము చేసెను. "స్వామీ! నీవు చూడగా వయస్సున చిన్నవాడవు. కాని కాలాతీతమైన దివ్యతత్త్వము నీ కన్నులలో వెలుగొందుచున్నది. నా యారాధ్యదైవము శ్రీమన్నారాయణుని నీలో గాంచుచున్నా ననిపించుచున్నది. నేను నీ దాసుడను."

[illegible] పలికెను: "[illegible]
[illegible]?"

"నీ పాద కమలములను సేవించుటే నాకు స[illegible]
ములు కెన్నిట. అది నిరంతరముగా నిలుచియుండు[illegible]
సేవకొరకు నాకి స్నేహ సాంగత్యములు కావలెను. [illegible]
దాసులును పరమపురుషుని దివ్య క్రీడా సహచరులని [illegible]
సత్పురుషుల సాన్నిధ్యములోను సర్వకాలములు [illegible]
[illegible] కలిగి నేను ప్రవర్తింపుట నేను [illegible]."

బాలకృష్ణుడు అన్నగారి వంక తిరిగి చి[illegible]
నవ్వెను. బలరాముడు చెప్పెను: "స్వామీ, [illegible]
ఇంకెన్ని సత్యమైన వరము కోరుట [illegible]
నుండెనా?"

బాలకృష్ణుడు సుదామునికి కోరిక [illegible]
ప్రసాదించి [illegible] నాయను. సుదాముడు [illegible]
[illegible] ఇద్దరు నిశ్చలులై నిలిచిపోయెను.

బలరామ కృష్ణులు తోటలో నుండి [illegible]
కోటలోనికి ప్రవేశించి ధనుర్యాగము జరుగుచున్న [illegible]
లోనికి [illegible]. అక్కడ [illegible], '[illegible]
ములతో పూజింపబడుచున్న ధనుస్సును [illegible]
కృష్ణుడు దానిని కేల నందుకొనెను. [illegible]

నియమింపబడిన గూఢచారుడు. ఏనుగుకూడ కృష్ణుని
దెబ్బకు శిరస్సు బ్రద్దలై మరణించెను.

బలరామ కృష్ణులు చెరియొక దంతమును
సూటిగా రాజప్రాసాదమున ప్రవేశించి, కంసుడు
తీరియున్న సభామంటపమున అడుగుపెట్టిరి. ఇరువది
నుండి తనలో పెంచి పోషించుకొనుచున్న ప్రాణభీతి ఒక్క
వెలువడి కంసుని ఆవరించెను. అతడు గడగడలాడుచు
నిటు చూచెను. రెండువైపుల నుండియు రెండు పర్వ
రములు దుమికినట్లు ఇద్దరు వ్యాయామ కర్కశ దే
బలరామ కృష్ణులపైకి లంఘించిరి. లేడిపిల్లల వలె చె
దాటిన రామకృష్ణులు ఒక గడియకాలము మల్లుల
ఘాతములను తప్పించుకొనుచు విన్యాసము చూపిరి. చా
ముష్టికులు అలయుచుండుట గమనించి కృష్ణుడు చే
దంతముతో చాణూరుని కంఠమున పొడిచెను. విలవిల
నోటను ముక్కున రక్తము క్రక్కి చచ్చెను. అప్పటికే ము
సంహరించిన బలరాముడు రక్తసిక్తమైన దంతమును
కానించి త్రిభంగిగా నిలబడి యుండెను.

కంసునకు తాను రాత్రి యనుభవించిన స్వప్న,
దవస్థల యందలి యమయాతన యంతయు జ్ఞప్తికి వ
సింహాసన మంతయు చెమటలతో తడిసియుండెను. నాగ
చీల్చివేయుటకు దూసికొనివచ్చు గరుత్మంతుని వలె కృ

దూసికొని వచ్చెను. కంసుని కిరీటమును పడగొట్టి, జుట్టుపట్టి, సింహాసనమునుండి మెట్లమీదుగా నీడ్చుకొని వచ్చెను. నేలపై పడవైచి గొంతుకపై కాలువేసి త్రొక్కబోవుచు కృష్ణుడాగి పోయెను. అప్పటికే కంసుని ప్రాణములు బొందిని విడచిపోయెను.

సరిగా ఆ సమయమునకు బృందావనమున యమునా తీరమున గన్గ లొనర్చుచున్న చండీహోమము పరిసమాప్త మైనది. హోమగుండమునుండి యొక దివ్యతేజము మెరపువలె వెలువడెను. కాని అప్పటికే తన పిశాచములతో బాటు కంసు డంతరించెను.

దివ్యతేజము మధురానగరమును సమీపించుచుండగా, ఆవలి దిక్కునుండి జాజ్వల్యమానమైన అగ్నిబింబము దిక్కులను మండించుచు మధురానగరమును సమీపించుచుండెను. అది జరాసంధుని గదాధరి యను మహాశక్తి. కంసునిపై జాలి దలచి వాని రక్షణకై జరాసంధుడు దానిని ప్రయోగించెను. గన్గులు ప్రయోగించిన దివ్యతేజము గదాధరీ శక్తిని చుట్టు ముట్టెను. జరాసంధుని శక్తి అంతరించి పోయెను. ఇక కర్తవ్యము లేకపోవుటచే దివ్యతేజము కూడ అంతరిక్షములోనికి లీన మయ్యెను.

33

మథురానగర రాజప్రాసాదములోని పరిచారక భవనమున
నాలుగవ యంతస్థునందున్న చందిరిశాలనుండి నాదస్వరము
కర్ణపర్వముగ తీయనగ్గా తీగెలు సాగుచు నగర వాసుల కర్ణ
యుగము నట్టుచున్నది. ఆ యుభయమును వినినచో రాజ్య
కార్యాలుమిచుండలి ప్రజల కీళ్లను సుక్షోభింపజేయుచున్నట్లు వాద్య
ధ్వానము నాదస్వరము ననుసరించుచున్నది. ఆ అభయ
ముద్రినే సర్వజీవరాసులకును పంచు భోజనమువలె పంచి పెట్టు
చున్నట్లు మురళి, ఢోల్, ఘంటారావములు [illegible]
పైనుండి [illegible] వినబడుచున్నవి. మధురా నగరమున నున్న
వారందరు [illegible] సంతో
షించిరి. [illegible], కృషి, గోరక్ష [illegible]
[illegible] తను నేయుచు సంబరపడిరి. తపస్స్వాధ్యాయ
ములు, యజ్ఞ యాగాదులు మరల యధేచ్ఛముగా సాగనున్న
వని వేద పండితులైన బ్రాహ్మణులు ఆనందించిరి. పశుపక్ష్యా
దులు కూడ కేవలము క్రీడకై తమను పట్టి చిత్రహింసలు
పెట్టు పరిస్థితి మంతరించిన దని సంతోషించుచున్నట్లున్నవి!

బాలకృష్ణుని వెనుక కొన్ని యోజనముల యంతరమున
బయలుదేరిన నందుడు, శతగోపుడు, గిరిగుప్త, రణగోపుడు

మున్ను గురువాణి ఎక్కుపెట్టి వదలిన బాణముల వలె పయనించి మధురానగరము చేరుసరికి కంసుడు చనిపోయి రెండు జాములు దాటిపోయెను. కృష్ణుడు క్షేమముగా నున్నందున వారు కాత్యాయనీ దేవికి దండములు పెట్టుకొనిరి.

నగరి పెద్దలు, వివిధ వృత్తుల ప్రముఖులు కర్తవ్యములు నిర్ణయించుకొనుటకై సభామంటపమున సమావేశమైరి. నగరి పెద్దలలో పూజ్యుడు, సజ్జనుడు, సర్వజన బంధువు నగు అక్రూర మహాశయులను అధ్యక్షస్థానము స్వీకరింపవలెనని ఎల్లరును ప్రార్థించిరి. తన ప్రియయత్నము శుభావహమై సర్వజనానంద కారియగుటకు పొంగిపోవుచున్న యశస్వియగు ఆనంద సముద్ర వీచికల వంటి చిరునగవులతో ఉన్నతాసన మలంకరించెను. అతని వెంట కృష్ణ బలరాములు ఆసీనులై యుండిరి. అప్పటికే కారాగృహమునుండి విముక్తులైన దేవకీ వసుదేవులు కృష్ణుని ప్రక్కన కూర్చుండి యుండిరి. దేవకి కృష్ణుని వీపు చేయివైచి వాత్సల్యము నిండిన లేకనులకు చూపులతో చూచుచు తనివి తీర చూచుచుండెను. కంసుని తండ్రియగు ఉగ్రసేనుడు అక్రూరుని కెడమవైపున ఉన్నతాసనము నధివసించి యుండెను. ప్రజ గ్రామముల కధిపతి యగు నందుడు తన యనుచరులతో, వారి పుత్రులగు పలువురు గోపబాలకులతో ఉచితాసనము లలంకరించి యుండెను.

అక్రూరుడిట్లు ప్రసంగించెను: "కంసరాజేంద్రుల మరణముతో నేటికి మధురానగర జీవితమున నొక యధ్యాయము ముగిసినది. ఈ ముగింపు కొందరికి సుఖాంతము, కొందరికి విషాదాంతము! సుఖాంతముగా భావించినవారి సంఖ్య హెచ్చుగా నున్నదని మా కనిపించుచున్నది. ఈ ముగింపులో నాకు ముఖ్య భాగమున్నది. నా ప్రమేయమున్న ప్రయత్నమేదియైనను లోక కల్యాణముననే పర్యవసించునను ప్రసిద్ధి నేటి యీ సమావేశమున మరియొకమారు నిరూపితమైనది. ఇరువదియేండ్ల నాడు ప్రయాణసమయమున అశరీరవాణి చెప్పిన మాటలు నేడు కార్యరూపము ధరించినవి. దేవకీ వసుదేవులకు పుత్రుడై కారాగృహమున జన్మించిన బాలుడు రహస్యముగా నంద యశోదల యొద్దకు చేరి వారి బిడ్డడుగా, గోపాలబాలుడుగా పెరిగి పెద్దవాడై, నేడు ఈ బాలకృష్ణుడుగా మనముందు నిలబడినాడు. అతడు మధుర నుండి వ్రజమునకు చేరుట యెంత అంతుపట్టని రహస్యమో, కంసుడు ప్రయోగించిన పిశాచముల నతడెట్లు సంహరింపగలిగె నన్న విషయము కూడ అంతే అంతుపట్టని రహస్యముగ నున్నది. నారాయణ తేజము తన్నంటి రక్షించుచున్నప్పు డది లౌకికుల కంతుపట్టుట సాధ్యము కాని పని! లోక క్షేమము కాకున్నను తన క్షేమమైన తెలిసికొనలేని కంసుడు అప్పుడప్పుడు మన్ను సంపాదించుటయే తప్ప, మా హిత వాక్యముల నాచరింపలేక పోయెను. ఈ లోకమున నెవ్వడే సమస్యతో బాధపడుచున్నను, పరిష్కారము తెలి

యిక సంఘపువారు తక్కువ. తన సమస్యకు పరిష్కారము తనయొద్దకు నడచి వచ్చుట శ్రీమన్నారాయణుని సృష్టి లీలా విలాసములలో నొకటి. వచ్చిన పరిష్కారము నచ్చక బాధ పడు వారే ఎక్కువమంది యుండుట కర్మబంధములోని చిత్ర ములలో నొకటి!

ఇప్పుడు యాదవగణ రాజ్య కూటమికి ప్రధానమైన సమస్య యుత్పన్నమైనది. ప్రభువైన కంసుడు మరణించెను, ప్రభువు రక్షణ లేని రాజ్యమున అరాచకము తాండ వించును. కనుక మన మొక వ్యక్తిని ప్రభువుగా అంగీకరింప వలసి యున్నది. ఈ సందర్భమున గణరాజ్యములలోని వివిధ గణముల నాయకులు తమ యభిప్రాయములను తెలియజేయ గలరని ఆశించుచున్నాను.”

యాదవగణ రాజ్యములలోని భోజ, అంధక వంశముల నాయకులు తమ వర్గమునకు సింహాసనము కావలెనని కోరిం చిరి. కాని స్వతంత్ర ప్రవృత్తి యున్నవారి యీ యభిప్రాయము అధికుల యంగీకారము పొందలేదు. ఇక తప్పని సరియై వారు తలయొగ్గిరి. అందరి సామూహిక నిర్ణయమును తెలియజేయు టకై మహాజనాధ్యక్షుడగు నొక ప్రముఖు డిట్లు విన్నవించెను:

“రాజ్యం వీర భోజ్యమని పెద్దల వాక్కు. కంసుని పరి పాలనకు చరమగీతము పాడిన బాలకృష్ణునిదే యీ సింహాస

నము. అది [illegible] చేయుందరు గనుక, [illegible] మని [illegible]."

[illegible]: కాని, అతడు బాలుడు గదా! ధర్మ శాస్త్రము ప్రకారము వానికి రాజ్యార్హత లేదు.

[illegible]: [illegible] కృష్ణుని తండ్రి వసుదేవుడే సింహాసనము నధిష్ఠింప వచ్చును. అసలు మొదట రాజ్యాధికారము వసుదేవునిదే కదా!

వసుదేవుడు: నాకు వసుదేవు [illegible] రాజ్య [illegible] గము చేసెను. [illegible] పరిత్యజించిన దానిని స్వీకరించుట సజ్జనులకు [illegible] కాదు.

[illegible]: [illegible] కంసుని [illegible] రాజ్య [illegible] వానికే [illegible].

ఇంతలో [illegible] అందరి చూపులును శ్రీకృష్ణుని పై నిలబడెను. శ్రీకృష్ణుడు [illegible] లేచి నిల బడి మధురమైన కంఠముతో నిట్లు ప్రసంగించెను:

"మహారాజుగారికిని పెద్దలందరకును నమస్కరించు చున్నాను. నేను రాజ్యకాంక్షతో కంసుని వధించలేదు. మధురానగరమునకు నా యంతట నేను రాలేదు. కంసుని

యమునాతీరమునుండి అక్రూరులు నన్ను తీసికొని వచ్చిరి. దారిలో అక్రూరుడే నా జన్మవృత్తాంతమును వివరించెను. నా తల్లిదండ్రులను దేవకీవసుదేవులను చెర విడిపించుట నా ధర్మముగా భావించితిని. నన్ను కన్న పాపమునకు వారు అతిహీనమైన కారాగారవాసము ననుభవించిరి. ఇంతకన్న సమర్థుడైన కొడుకైనచో మరింత త్వరగా వారికి విమోచనము లభించెడిదేమో! తల్లిదండ్రుల కష్టముల నింతకాలము తీర్పలేని పుత్రుడుగా నేను సిగ్గు పడుచున్నాను. తల్లిదండ్రుల యెడల తన వారలు ప్రవర్తించవలసిన విధానమునకు అసహ్యముగా నుండ వలసిన కంసాసురుండు అతి నీచముగా తన తండ్రి ఉగ్రసేనులను చెరబెట్టినాడు. ధర్మము నెడల ద్రోహియైన అపరాధికి తగిన శిక్ష లభించినది. ఇక ప్రభువు చనిపోయినప్పుడు, అతని వంశమున నెవ్వరును లేనప్పుడు తప్ప మరియొకరు సింహాసన మధిష్ఠించుట పద్ధతి కాదు. కంసుని తండ్రిగారగు ఉగ్రసేనులే సింహాసన మధిష్ఠింపగలరు. ఇది నా నిశ్చయము. నేనెప్పుడును సింహాసనమునకు, నా తల్లిదండ్రులకు సేవకుడను!"

జయజయధ్వానములు సభాంగణమున నెక్కుమారుగా మ్రోగెను. కృష్ణుని నిర్లిప్తతకు, ధర్మనిరతికి సభయంతయు నానందమున స్తుతించెను.

నందగోపుని కుమారుడైన గోపాలుడు కృష్ణుని ముందు సుదాముని తెచ్చి నిలబెట్టెను. "కంసుని సైన్యములతో

కలుషితమై యున్న యీ సభామందిరము మొదట పునీతము కావలసియున్నది. బాలకృష్ణుడు మాకు నేర్పిన ఓంకార నాదము చేయవలెనని ముచ్చట పడుచున్నాము." రణగోపుడి సాహసమునకు నివ్వెరపోయెను. అక్రూరుడు ముచ్చటపడి అనుమతించెను.

సలువురు గోపబాలకులును పద్మాసనమున కూర్చుండి ఓంకార మారంభించిరి. నందాదులు కూడ అప్రయత్నముగనే శ్రుతి కలిపిరి. తరువాత బ్రాహ్మణోత్తములు కంఠములు కలిపిరి. బాలకృష్ణుడు వేణువుపై షడ్జస్వరమును ఒకే నాదముగా సాగించెను. కొన్ని క్షణములలో సభ యంతయు మైమరచిపోయెను. అందరి కన్నుల యెదుట నొకే దృశ్యము. బాలకృష్ణుని పాదముల నుండి యొక కాంతి రేఖ పుట్టి ప్రసరించెను. మరల చూడగా నది కాంతి కాదు. వెలుగుల వెన్నెల యొకటి సెలయేటివలె నతని పాదముల నుండి పుట్టి జలజల ప్రవహించి వచ్చుచున్నది. క్షీరసముద్రపు పాయవలె, మిన్నేటి గంగవలె, అమృతంపు సోనవలె అది జలజల ప్రవహించి సభాంగణమును, సింహాసనమును ముంచి పవిత్రము చేసెను. అందరి ప్రజ్ఞలును ఆ పాదపద్మముల మకరంద ధారలలో మునిగి పరవశ్యమై పోయెను.

సమర్పణము



కులపతి ఏక్కిరాల కృష్ణమాచార్య

మాస్టర్ C.V.V. గారి శిష్యులలో అగ్రగణ్యుడై యోగ
మున ప్రపంచమునకు యోగ సంప్రదాయపు మంత్ర
కాల సూత్రముల ఉపదేశించి, [illegible] కృషిమాన
జాతి సర్వజనులకు కృష్ణ ద్వారక సుదర్శనము
అవతారాంతముల దృష్టి మార్గముగా తెలుపు సరళ
యముగా సమర్పించి, సద్గ్రంథ, సంహితస్థిత
పవిత్ర గ్రంథములను వ్రాసి, మానవ జాతికి
ప్రసాదించి, అంతర్యామిత్వము నొందిన
“మాస్టర్ ఇ. కె.” పరమ మహాత్మున-
విశ్వ ప్రణామకు, ‘గురు’ గా అంకించిన
ఈ గ్రంథము తమ భక్తితో సమర్పితము.

వరల్డ్ టీచర్ ట్రస్ట్ సోదర బృందము.